నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
మంగళవారం
23 ఏప్రిల్ 2024
పేజీలు 12
ప్రకాశం
బాపట్ల

# సాంబన్నకు ఎదురేలేదు



- జాతరను తలపించిన పర్చూరు
- అట్టహాసంగా ఏలూరి నామినేషన్
- జనసంద్రంతో సాగిన భారీ ర్యాలీ
- జనవాహినితో కిక్కిరిసిన బొమ్మల సెంటర్
- మార్టూరు నుంచి పర్చూరు వరకు భారీ ర్యాలీ
- పర్చూరులో జనసైనికుల గజమాల
- ఎంపీ అభ్యర్థి కృష్ణప్రసాద్‌తో కలిసి ర్యాలీలో ఎమ్మెల్యే ఏలూరి
- ప్రత్యర్థులను హడలెత్తించేలా ఏలూరి నామినేషన్
- ద్విచక్రవాహనంపై ఆర్వో కార్యాలయానికి ఏలూరి

పర్చూరు, మేజర్‌న్యూస్: జగన్ అక్రమ సంపాదన కోసం రాష్ట్రాన్ని సర్వనాశనం చేశాడని, అరాచకప్పాలను సాగనంపేందుకు, ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధికి రాబోయే 20 రోజులు చాలా కీలకమని పర్చూరు నియోజకవర్గంలో చరిత్రలో నిలిచిపోయే మెజార్టీ తీసుకు రావాలని బాపట్ల పార్లమెంటు టిడిపి అధ్యక్షులు, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. వేలాదిమంది అభిమానుల సమక్షంలో సోమవారం ఎమ్మెల్యే సాంబశివరావు అట్టహాసంగా నామినేషన్ దాఖలు చేశారు. పర్చూరు మార్కెట్ మిగతా 7లో



## గొట్టిపాటి నామినేషన్..

# దద్దరిల్లిన దర్శి

- జన సంద్రంతో వీధులన్నీ పసుపుమయం - నామినేషన్‌కు తరలివచ్చిన మహిళాలోకం
- దర్శి చరిత్రలో ఇదే తొలిసారి అంటున్న విశ్లేషకులు - అధికార పార్టీ నేతల ఒత్తిళ్లకు తలొగ్గని ప్రజలు
- మద్యం ఇవ్వకుండా చేసిన వైకాపా నాయకులు

దర్శి, మేజర్‌న్యూస్: స్వర్గీయ ఎన్.టి.ఆర్ అన్నట్లు 'నేల ఈనిందా నింగి పొంగిందా' అనే రీతిలో దర్శి ఎన్.డి.ఎ కూటమి ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి నామినేషన్‌కు ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చారు. తరలివచ్చిన మహిళా లోకంతో దర్శి జనసంద్రంగా మారింది. వీధులన్నీ పసుపుమయం అయ్యాయి. దర్శి నియోజకవర్గం ఏర్పడిన తర్వాత ఏ రాజకీయ పార్టీ సమావేశం, దేశ, రాష్ట్ర నాయకుల సమావేశాల కంటే గొట్టిపాటి లక్ష్మి నామినేషన్‌కు ప్రజలు స్వచ్ఛందంగా తరలి వచ్చారని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. అశేష జన వాహిని నడుమ అశేష ప్రజాదరణతో కలసి పండుగ మిగతా 7లో



# టిడిపి గెలుపునకు ఎస్సీలు అండగా నిలవాలి

ఎస్సీ కార్పొరేషన్‌ను తిరిగి పునరుద్ధరిస్తా - ఎస్సీల ఆత్మీయ సమ్మేళనంలో దామచర్ల జనార్ధన్


12 లో...

## శ్రీహరిహర క్షేత్రంలో అట్టహాసంగా వార్షికోత్సవ వేడుకలు


12 లో...

ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించిన మాజీ మంత్రి శిద్దా రాఘవరావు దంపతులు, శిద్దా పాండురంగారావు దంపతులు, శిద్దా పెద్దబాబు దంపతులు, శిద్దా బాలాజీ దంపతులు

## వైసిపి దుర్మార్గాలన్నీ ప్రజలకు తెలుసు

**జగన్‌కు ప్రజలు ఓటుతో వేటు వేయటం ఖాయం**

**చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి: ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్**


7 లో...



## వైసీపీని వీడి టీడీపీలో చేరుతున్న బాపట్ల ప్రజలు



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం ఒకటో వార్డు నుండి కంకణాల బాలమ్మ సుమారు 15మందితో వైసీపి నుండి టీడీపిలోకి చేరారు. గత ప్రభుత్వంలో ఎలాంటి అభివృద్ధి లేదని తెలుగు దేశంతోనే రాష్ట్రాభివృద్ధి వృద్ధి సాధ్యమన్నారు, ప్రజాసేవ కుడు వేగేశన నరేంద్ర వర్మ ని గెలిపించుకుంటేనే బాపట్ల నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని ఆమె ఆశాభా వం వ్యక్తం చేశారు, బాపట్ల నియోజకవర్గ టీడీపి,బీజేపీ, జనసేన కూటమి పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ తెలుగుదేశం పార్టీ కండువాను వేసి పార్టీలోకి ఆహ్వానించారు అందరూ కలసి తనను గెలిపించాల్సిందిగా వేగేశన నరేంద్ర వర్మ కోరారు.

## వైసీపీ నాయకుడు బిసాబత్తుని గోపి 50 మందితో టీడీపీలో చేరిక



బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: బాపట్ల నియోజకవర్గ టీడీపి, జనసేన, బీజేపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ విజయాన్ని కాంక్షిస్తూ భారీగా తెలుగుదేశం పార్టీలో చేరుతున్నవారి సంఖ్య రోజు రోజుకీ పెరిగి పోతోంది. నల్లమోతు వారి పాలెం నుండి బిసాబత్తుని గోపి ఆధ్వర్యంలో 50మంది వైసీపి నుండి టీడీపిలోకి చేరారు, నరేంద్ర వర్మ నేతృత్వంలోనే బాపట్ల నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని బలంగా నమ్ముతున్నామన్నారు, వేగేశన నరేంద్ర వర్మ వారందరికీ టీడీపి కండువాను వేసి పార్టీలోకి ఆహ్వానించారు. గెలుపే లక్ష్యంగా పని చేయాలని ఆయన కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు.

## పది పరీక్షల్లో లిటిల్ ఫ్లవర్ విద్యార్థుల ప్రభంజనం



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: సాధారణ విద్యార్థులచే అసాధారణ ఫలితాలు సాధించి పది పరీక్షల్లో ప్రభంజనం సృష్టించిన పాఠశాల లిటిల్ ఫ్లవర్ పాఠశాల అని పాఠశాల డైరెక్టర్ మిర్యాల సుబ్బారావు తెలిపారు. బాపట్ల పట్టణం ఇస్లాంపేట లోని లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో పది పరీక్షల ఫలితాల సందర్భంగా సోమవారం ప్రతిభ చాటిన విద్యార్థులకు అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2023 24 విద్యా సంవత్సరానికి తమ పాఠశాల నుండి పదవ తరగతి పరీక్షలకు మొత్తం 70 మంది విద్యార్థులు హాజరయ్యారన్నారు ఈ పదవ తరగతి ఫలితాల్లో పాఠశాలకు చెందిన ఈ లోహిత్ అత్యధికంగా 580 మార్కులు ,షేక్ ఇమ్రాన్ 572 మార్కులు సాధించారన్నారు 550 పైగా మార్పులు సాధించిన వారు పది మంది విద్యార్థులు అన్నారు 500 పైగా మార్పులు సాధించిన వారు 26 మంది విద్యార్థులు ఉన్నారాన్నారు. ప్రతి ముగ్గురిలో ఒకరికి 500 పైగా మారులు సాధించారన్నారు . అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులందరికీ ,తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు ఆయన ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు అబ్దుల్ కరీం, అంబటి గిరిధర్,సుబ్బారావు ,కొన సాయిరాం ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# అట్టహాసంగా ఆనందబాబు నామినేషన్



వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: వేమూరు నియోజ కవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా నక్కా ఆనంద బా బు నామినేషన్ కార్యక్రమం అట్టహాసంగా జరిగిం ది. పార్టీ శ్రేణులతో భారీగా ర్యాలీ నిర్వహించి సోమ వారం రిటర్నింగ్ అధికారి ముందు నామినేషన్ దాఖలు చేశారు.ఉదయం గం10:30లకు వేమూరు ఎన్టీఆర్ పురవేదిక వద్ద నుంచి భారీ ర్యాలీగా బయలుదేరి అం బేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పిం చారు. అక్కడినుండి దళిత కాలనీల మీదగా మెయిన్ రోడ్డుకు చేరుకుని స్వర్గీయ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేశారు.కార్యకర్తలతో కలిసి ర్యాలీగా బయలుదేరి గం11:30 లకు నామినేషన్ పత్రా లు సమర్పించారు.ఆయనతోపాటు మాజీ మంత్రి ఆల పాటి రాజేంద్రప్రసాద్, బిషప్ కత్తెర సురేష్ కుమార్, జనసేన సమన్వయకర్త ఉసా రాజేష్,గ్రేస్ ఫౌండేషన్ అధినేత ఖైతేపల్లి షాలెంరాజు, అమృతలూరు మాజీ ఎంపీపీ గొట్టిపాటి పూర్ణకుమారి లున్నారు. నామినేషన్ కార్యక్రమానికి నియోజకవర్గంలోని ఐదు మండలాల నుంచి భారీ సంఖ్యలో టిడిపి,జనసేన నాయకులు కార్యకర్తలు తరలివచ్చారు. కొల్లూరు,భట్టిప్రోలు మండలాల నుండి మోటార్ సైకిళ్ల ద్వారా, ఆటోల ద్వారా ర్యాలీగా తరలివచ్చారు.వేమూరు మెయిన్ రోడ్ లోని ఎన్టీఆర్ పురవేదిక రోడ్ లోను టిడిపి శ్రేణులు కథనోత్సాహంతో ర్యాలీ నిర్వహించారు.వేమూరులోని రోడ్లన్నీ టిడిపి శ్రేణులతో నిండిపోయాయి.మెయిన్ రోడ్డు నుంచి పాదయాత్రగా వెళ్లి నామినేషన్ పత్రాలు సమర్పించారు.నామినేషన్ కార్యక్రమం అనంతరం విలేకరులతో మాట్లాడుతూ వేమూరు నియోజక వర్గంలో నుంచి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షు లు నారా చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో నాలుగో పర్యాయం నామినేషన్ దాఖలు చేయడం జరిగింద న్నారు. తెలుగుదేశం పార్టీ,జనసేన,ఎన్డీఏ ఉమ్మడి అభ్యర్థిగా ఎన్నికల బరిలో దిగుతున్నట్లు తెలియ



జేశారు.గత ఐదేళ్ల జగన్మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్రం అన్ని విధాలుగా నష్టపోయిందన్నారు.నూతనంగా ఏర్ప డిన రాష్ట్రం చంద్రబాబు ద్వారానే అభివృద్ధి జరుగుతు ందని ప్రజలు గ్రహించారని గుర్తు చేశారు. జగన్మోహ న్ రెడ్డి పాలనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రాజధాని లేని రాష్ట్రంగా తయారు చేశారని చంద్రబాబు నాయుడు పాలనలో జరిగిన అమరావతి అభివృద్ధిని నిట్ట నిలువు నా కూల్చారని విమర్శించారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వరప్రదాయని అయిన పోలవరం ప్రాజెక్టు నట్టేట ముం చారని విమర్శించారు. ఇటువంటి ప్రభుత్వానికి ప్రజ లు తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని ఆనందబాబు పేర్కొన్నారు.నామినేషన్ కార్యక్రమానికి ఐదు మండలాల నుంచి కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివచ్చారు.

# అగ్ని ప్రమాద బాధితులకు ఆర్థిక సాయం



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కష్టాల్లో ఉన్న వారిని ఆదుకునేం దుకు ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ఎల్లప్పుడు ముందుంటుందని ఆర్గనైజేషన్ అధ్యక్షులు బండ్రెడ్డి గోపి అన్నారు. కర్లపాలెం మండలం పేరలి పంచాయితీ మల్లెలవారిపాలెం గ్రామంలో గ్యాస్ లీక్ అయి పూర్తిగా గృహం దగ్ధం అయ్యి కట్టుబట్టలతో ఉన్న బాధితులకు ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ద్వారా సోమవారం రూ.5000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అగ్నిప్రమాదం సంభవించి కష్టాలలో ఉన్న బాధితులకు వివిధ సంఘాల వారు ఆర్థిక సహాయం చేయడంతో పాటు,వారి అవసరాలకు తగ్గట్టుగా సహాయ సహకారాలు అందించాలని కోరారు.తమ ఆర్గనైజేషన్ సభ్యుల సహకారంతో అగ్ని ప్రమాద బాధితులకు రూ.5వెలు ఆర్థిక సహాయం అందజేసామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు వేజెండ్ల శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడు మద్దిబోయిన గోపి,కార్యదర్శి బత్తుల సురేష్, ట్రెజరర్ జోగి సువర్ణ రాజు,సభ్యులు కందుల శ్రీకాంత్, షేక్ సుభాని, నరాల శెట్టి సుబ్బారావు పాల్గొన్నారు.

# బాపట్ల సత్తా చాటిన రామన్ సుబ్బారావు



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: ఇంగ్లాండ్ క్రికెట్ ఆటగాడిగా బాపట్ల సత్తా చాటారు రామన్ సుబ్బారావు. అంతర్జాతీయ స్థాయి క్రికెటర్ గా,వివిధ దేశాలలో బాపట్ల కీర్తి పతాకాన్ని ఆయన ఎగురవేశారు. జమ్ములపాలెం కు చెందిన సుబ్బారావు ఇంగ్లాండ్ దేశం తరపున మొత్తం 14 టెస్ట్ మ్యాచ్ లు ఆడారు. తొలి టెస్ట్ లోనే సెంచరీ చేశారు. ఇంగ్లాండ్ క్రికెట్ కౌంటి కౌన్సిల్ అధ్యక్షులుగా వ్యవహరించారు. మొత్తం 40 టెస్ట్ మ్యాచ్ లకు, 120 వన్డే మ్యాచ్ లకు ఎంపైర్ గా పనిచేశారు.బాపట్ల పేరు దేశ విదేశాలలో మారుమోగించారు. అటువంటి గొప్ప క్రికెటర్ ఈనెల 17వ తేదీన తన 92 వ ఏట ఇంగ్లాండ్ లోమరణించడం విచారకరం. సోమవారం ఫోరం ఫర్ బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో టౌన్ హాల్లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఫోరం కార్యదర్శి డాక్టర్ పి సి సాయిబాబు,బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ ఉపాధ్యక్షులు దొప్పలపూడి రామ్మోహన్, హేతువాదసంఘ నాయకులు కరణం రవీంద్ర, న్యూస్ పేపర్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# జనసేనలో చేరిన వైసీపీ సానుభూతిపరులు



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన చెరుకుపల్లి టౌన్ కన్వీనర్ యెల్లెల రవికిరణ్ సోమ వారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి పదవుకు రాజీనామా చేసి జనసేన పార్టీ నాయకులు నాదెండ్ల మనోహర్ సమక్షంలో జనసేన పార్టీలో చేరారు. రవి కిరణ్ ఆధ్వర్యంలో సుమారు 30 మంది వైసీపీ సానుభూతిపరులు కు నాదెండ్ల మనోహర్ తెనాలి జనసేన పార్టీ కార్యాలయంలో పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రవికిరణ్ మాట్లాడుతూ జనసేన పార్టీ కోసం నా వంతు కృషి చేస్తాను. అలాగే జరిగే ఎన్నికలలో తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థి అనగాని సత్యప్రసాద్ గెలుపు కోసం జనసైనికులు అందరం కలిసి కృషి చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రేపల్లె జనసేన పార్టీ సమన్వయకర్త మత్తి భాస్కరరావు, జనసేన మండల పార్టీ అధ్యక్షులు దూళ్ల సురేష్, ఉపాధ్యక్షులు పృథ్వి, జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జై భారత్ పార్టీ అభ్యర్థి నామినేషన్ దాఖలు



వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: జై భారత్ పార్టీ అభ్యర్థి దూరు భాగ్యరాజ్ సోమవారం ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు.గం12 లకు ఎన్నికల రిటర్నింగ్ అధికారి వద్ద నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు.నామినేషన్ దాఖలు అనంతరం రిటర్నింగ్ అధికారి అభ్యర్థిచే ప్రమాణ పత్రం చదివించారు.పార్టీ శ్రేణులతో ర్యాలీగా రిటర్నింగ్ కార్యాలయానికి చేరుకుని భాగ్యరాజ్ నామినేషన్ పత్రాలు సమర్పించారు.

## బాపట్ల రెడ్డి సామాజిక వర్గం చూపు టీడీపీ వైపు



బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: బాపట్ల మండలం,బేతపూడి గ్రామం నుండి రెడ్డి సామాజిక వర్గం నుండి 13 మంది యువ కులు మాజీ మండల అధ్యక్షులు కావూరి శ్రీనివాస్ రెడ్డి, భేతపూడి గ్రామ పార్టీ ఆధ్వ ర్యంలో వైసీపి నుండి టీడీపి లోకి చేరా రు. బాపట్ల నియోజకవర్గ టీడీ పి, జనసే న, బీజేపీ పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ రాజు 12మందికి టీడీపి పార్టీ కండువా ను వేసి పార్టీలోకి ఆహ్వానించారు. జన సేన పార్టీ సమన్వయకర్త నామన వెంకట శివన్నారా యణ చేతులమీదుగా ఒకరికి జనసేన పార్టీ కండువాను వేసి పార్టీలోకి ఆహ్వాని ంచారు.ఈ కార్యక్రమము లో గ్రామపార్టీ అధ్యక్షులు నాయుడు శ్రీని వాస్ రెడ్డి,గ్రా మ పార్టీ సెక్రటరీ రావి రాజ గో ఓపాల్ రెడ్డి,కోట గన్ సాయిబ్ రెడ్డి, కోట పుల్లారె డ్డి నాయుడు రమేష్ రెడ్డి, కోట గాంధీ రెడ్డి, భోగిరెడ్డి తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

## చెన్నకేశవరెడ్డి స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ దాఖలు



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్:బాపట్ల మం డలం మరుప్రోలువారిపాలెం గ్రామ పం చాయతీలో 40 ఏళ్ల పాటు ఏకగ్రీవంగా ప్రెసిడెంట్ బాధ్యతలు నిర్వహించి అనం తరం మార్కెట్ యాడ్ ట్రెజరీ గా మూడు సంవత్సరాలు, బాపట్ల ఏపీఎస్ఆర్టీసీ కమిటీ మెంబర్ గా బాధ్యతలు నిర్వహిం చిన మరుప్రోలు అంకిరెడ్డి మనవడు వ్యవసాయంపై మొక్కువుతో గడచిన 20 సంవత్సరాలు వ్యవసాయంపై అనేక విజయాలు సాధించి ఆర్థికంగా స్థిరపడి గ్రామ వ్యవహారాలను చక్కబెడుతూ తిరు గులేని రాజకీయ నాయకుడిగా ఎదిగిన మరుప్రోలు చెన్నకేశవరెడ్డి. బాపట్ల నియో జకవర్గ స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి చామకూరి శ్రీధర్ కు అందించారు.

# విద్యా, వైద్యరంగాల్లో డాక్టర్ వంశీకృష్ణ చేస్తున్న సేవలు అభినందనీయం



కొత్తపట్నం, మేజర్‌న్యూస్ : విద్యా వైద్య రంగాలలో శ్రీరాం సూపర్ స్పెషాలిటీ వైద్యులు డాక్టర్ వంశీకృష్ణ చేస్తున్న సేవలు అభినందనీయమని వాటిని గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని దుగ్గరాజపట్నం మెరైన్ ఇన్స్పెక్టర్ రేవు కిషోర్ అన్నారు. పల్లెపాలెం గ్రామం లో శ్రీరామ్ బాలసంస్కార కేంద్రాల ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి . దక్షిణ పల్లెపాలెంలోని ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన ఈ వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా దుగ్గరాజపట్నం మెరైన్ సీఐ రేవు కిషోర్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య వైద్య రంగాలలో డా. వంశీ కృష్ణ చేస్తున్న విశేష సేవలను కొనియాడి గ్రామస్తులందరూ వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామంలోని విద్యార్థులందరినీ ఉన్నతంగా తీర్చిదిద్దాలనే ఉద్దేశ్యంతో ఉన్నత విలువలతో నడపబడుతున్న ఈ శ్రీరామ్ బాల సంస్కార కేంద్రాలు ఆదర్శనీయం అని అన్నారు. ఒంగోలు శ్రీరామ్ హాస్పిటల్ జనరల్ ఫిజిషన్ డా. సానల ధీరజ్ బాబు, నేత్ర వైద్యరాలు డా:మహిత కొత్తపట్నంపల్లెపాలెం గ్రామంలో విద్యాభివృద్ధి కోసం 'అందరూ చదవాలి - అందరూ ఎదగాలి అనే ఉద్దేశ్యంతో డా. చాపల వంశీకృష్ణ సహకారంతో ఒంగోలు శ్రీరామ్ సూపర్ స్పెషలిటీ హాస్పిటల్, కొత్తపట్నం శ్రీవాణి విద్యానికేతన్ ఆధ్వర్యంలో నడుస్తున్నటువంటి ఈ బాలసంస్కార కేంద్రాల పనితీరు చాలా అద్భుతంగా ఉందని కొనియాడారు. గ్రామంలో అందరూ చదువుకుని గ్రామాభివృద్ధికి తోడ్పడాలనే ఉద్దేశ్యంతో ఈ శ్రీరామ్ బాలసంస్కార కేంద్రాలను గత 2 సంవత్సరాల నుంచి నడుపుతున్నామనీ, నర్సరీ నుండి 8వ తరగతి వరకు విద్యార్థులు అందరకు ఉచితంగా మంచి ఉన్నతమైన విలు వలతో కూడిన చదువు చెప్పించడం జరుగు తుందనీ డా. చాపల వంశీకృష్ణ ఈ సందర్భంగా తెలియచేశారు. గ్రామంలో ఉన్నటువంటి మూడు ప్రభుత్వ పాఠశాలలకు అనుబంధంగా ఏర్పాటు చేసినటువంటి ఈమూడు బాల సంస్కార కేంద్రాలో సుమారు గా 100 మంది చిన్నారులకు మంచి విద్యా బోధన చేస్తున్న టీచర్లను చాపల కోటేశ్వరరావు అభినందించారు. డా. శాంత కుమారి మాట్లాడుతూ తమ సొంత నిధులతో గ్రామంలో విద్యాభివృద్ధి కోసం చేస్తున్న ఈ కార్యక్రమాలన్నింటినీ గ్రామస్తులు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హాజరు, మెరిట్ , క్రమశిక్షణ, ఆటలు, సాంస్కృతిక కార్యక్రమాలలో లో ప్రతిభ కనబరిచిన చిన్నారులకు అతిథులచే బహుమతులు ప్రదానం చెయ్యడం జరిగింది. అనంతరం పిల్లలు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో బాల సంస్కార కేంద్రాల సూపెర్వైజర్ చాపల వినుకొండయ్య, మహేంద్ర కుమార్ వర్మ, టీచర్స్ సంధ్యశ్రీ, ఝాన్సీ, ఎస్తేర్ రాణి, గ్రామ కాపులు తమ్ము వెంకటేశ్వర్లు, సైకం పోతురాజు గార్లు, గ్రామ పెద్దలు పిన్ని వెంకటేశ్వర్లు ,చిరంజీవి, బంగారయ్య, హాస్పిటల్ మేనేజర్ సుధాకర్, సూపర్వైజర్ శ్రీనివాసులు, పున్నయ్య, తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పది ఫలితాలలో 91.21 శాతంతో ప్రకాశం జిల్లా ఏడవ స్థానం

### - నూరు శాతం ఉత్తీర్ణత సాధించిన 157 పాఠశాలలు

### - జిల్లా విద్యాశాఖాధికారణి డి.సుభద్ర



ఒంగోలు, మేజర్‌న్యూస్: పదవ తరగతి పరీక్షా ఫలితాలలో 91.21 శాతం ఉత్తీర్ణతతో రాష్ట్రంలో ప్రకాశం జిల్లా ఏడవ స్థానంలో సాధించిందని జిల్లా విద్యాశాఖ అధికారి డి. సుభద్ర తెలిపారు. పరీక్ష ఫలితాల వివరాలను జిల్లా విద్యాశాఖ అధికారి తరపున పరీక్షల విభాగపు సహాయ కమిషనర్ కే శివకుమార్ వివరించారు. జిల్లాలో 14,684 మంది బాలురు, 14,511 మంది బాలికలు కలిపి 29,195 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. వీరిలో 13,208 మంది బాలురు 89.95 శాతం, 13,422 మంది బాలికలు 92.5 శాతం కలిపి 26,630 మంది విద్యార్థులు 91.21 శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు. ఉత్తీర్ణత శాతంలో బాలికలు తమ హవాను కొనసాగించారు. ప్రతి సంవత్సరం పరీక్ష ఫలితాల్లో బాలికలదే పై చేయిగా నిలబడుతూ ఉంది. జడ్పీ పాఠశాలలో 21,317 మంది ప్రథమ స్థానంలోనూ, 3,617 మంది ద్వితీయ స్థానంలో, 1, 696 మంది తృతీయ స్థానంలో పాసై 87 శాతం ఉత్తీర్ణత సాధించారు. మే 24 నుండి జూన్ మూడో తేదీ వరకు అడ్వాన్స్డ్ సప్లమెంటరీ పరీక్షలు జరుగుతాయ న్నారు. ఈనెల 23 నుండి ఏప్రిల్ 30 వరకు పరీక్ష ఫీజు చెల్లించాలని, 50 అదనపు రుసుముతో మే 1 నుండి 23వ తేదీ వరకు చెల్లించవచ్చు అన్నారు. అదేవిధంగా రీ కౌంటింగ్, రీ వెరిఫికేషన్ కొరకు ఏప్రిల్ 30వ తేదీ లోపు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. రీకౌంటింగ్ కు 500 రూపాయలు, రీ వెరిఫికేషన్ కు వెయ్యి రూపాయలు చొప్పున ఆన్లైన్లో చెల్లించాలన్నారు. చెల్లించిన దరఖాస్తులను జిల్లా విద్యాశాఖ కార్యాలయానికి అందజేయాలన్నారు.

## టిడిపిలోకి 49 డివిజన్ వైసిపి నేతలు

### - దామచర్ల, షేక్ రియాజ్ సమక్షంలో పార్టీలోకి చేరిక



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలు నగరంలోని 49వ, 49వ డివిజన్‌కు చెందిన వైసీపీ నాయకులు ఆరిగల శ్రీను, అరిగల ఉదయ్, నాగిశెట్టి మధు,ఏ. బాలకృష్ణ, వాసులు తెలుగు దేశంలోకి చేరారు. వారితో పాటు వారి అనుచరులు, బంధుమిత్రులు సుమారు 30 మంది కూటమి అభ్యర్థి దామచర్ల జనార్ధన్, జనసేన జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్ సమక్షంలో పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వారికి పార్టీ కండువా కప్పి సాదర స్వాగతం పలికారు. టిడిపి డివిజన్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలి :జిల్లా కలెక్టర్

టంగుటూరు, మేజర్‌న్యూస్: సార్వత్రిక ఎన్నికలలో ఓటర్లు ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకొనేలా పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఏ.ఎస్ దినేష్ కుమార్ తెలిపారు. కొండపి నియోజకవర్గ పరిధిలోని టంగుటూరు మండలం పొందూరు గ్రామంలో,మర్రిపూడి మండలం రామయపాలెం గ్రామాల్లో ఏర్పాటుచేసిన ఎన్నికల ప్రవర్తన నియమావళి అవగాహన సదస్సులో కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఏ ఎస్. దినేష్ కుమార్, జిల్లా ఎస్పి గరుడ్ సుమిత్ సునీల్‌తో కలసి పాల్గొన్నారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైనదని ఓటు హక్కు కలిగిన ప్రతి ఓటరు స్వేచ్ఛగా, ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటు వేయాలన్నారు. పోలింగ్ రోజున పోలింగ్ కేంద్రాల్లో ఓటు వేసేందుకు వచ్చే ఓటర్లు అసౌకర్యం కలుగకుండా అవసరమైన అన్నీ ఏర్పాట్లను పటిష్టంగా చేపడుతున్నట్లు తెలిపారు. ఓటు హక్కు ప్రాధాన్యతను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని ఆయన సూచించారు. ఓటు హక్కుపై అవగాహన పొందాలన్నారు. పోలింగ్ రోజున ఎన్నికల కమిషన్ జారీచేసిన మార్గదర్శకాలను కచ్చితంగా పాటిస్తూ ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. 85 సంవత్సరాలు దాటి పోలింగ్ కేంద్రానికి రాలేని వారికి హెూం ఓటింగ్ ఏర్పాట్లను చేపడుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పి గరుడ్ సుమిత్ సునీల్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్క ఓటరు ధైర్యంగా, నిర్భయంగా తమ ఓటు హక్కును పోలింగ్ రోజున వినియోగించుకోవాలన్నారు. ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికల ప్రక్రియ పూర్తి చేసేందుకు అవసరమైన భద్రతా ఏర్పాట్లను పటిష్టంగా చేపడుతున్నట్లు తెలిపారు. తొలుత పోలీసు అధికారులు ఎన్నికల ప్రవర్తన నియమావళిలో భాగంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఓటు హక్కు ప్రాధాన్యత పై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరిగినా ఎదుర్కొనేలా స్క్వాట్ టీము ఈ సందర్భంగా డిఫెన్స్ డ్రిల్ నిర్వహించింది. కొండపి అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కుమార్, ఒంగోలు డి.ఎస్.పి కిషోర్ బాబు, కనిగిరి డిఎస్పి పాల్గొన్నారు.

## నాలుగో రోజు 42 మంది నామినేషన్లు

### అట్టహాసంగా ఒంగోలు బాలినేని శ్రీనివాసరెడ్డి నామినేషన్ దాఖలు

### భారీ ర్యాలీ, రోడ్ షోలో బాలినేని, చెవిరెడ్డి అభివాదం



ఒంగోలు, మేజర్‌న్యూస్ : నాలుగో రోజు సోమవారం ప్రకాశం జిల్లాలో 42 మంది నామినేషన్లు వేశారు. ఒంగోలు పార్లమెంట్, అసెంబ్లీ స్థానాలకు కలిపి 42 మంది 51 నామినేషన్లు దాఖలు చేశారు. జిల్లావ్యాప్తంగా నామినేషన్లు ఊపందుకున్నాయి. ఒంగోలు అసెంబ్లీ అభ్యర్థి బాలినేని శ్రీనివాసరెడ్డి అట్టహాసంగా నామినేషన్ దాఖలు చేశారు. ఒంగోలులోని కర్నూల్ రోడ్డు ఫ్లైవర్ వద్ద నుండి కలెక్టరేట్ సమీపం వరకు భారీ ర్యాలీ చేపట్టారు. ఎంపి అభ్యర్థి చెవిరెడ్డితో కలిసి బాలినేని రోడ్డు షో నిర్వహించారు. బాలినేని సతీమణి శచీదేవి, కుమారుడు ప్రణీత్‌రెడ్డి దంపతులు ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం రిటర్నింగ్ అధికారి సుబ్బారెడ్డికి నామినేషన్ పత్రాలు సమర్పించారు. బాలినేని ర్యాలీలో ఒంగోలు నగరం జనసంద్రంగా మారింది. ఒంగోలు నియోజకవర్గ పరిధిలోని పార్టీ క్యాడర్ మొత్తం ఈ ర్యాలీలో పాల్గొన్నారు. దీంతో ఒంగోలు నగరం వైసిపి శ్రేణులతో కిక్కిరిసింది. జై వాసన్న అంటూ నినాదాలు మారుమ్రోగాయి. వైసిపి గెలుపును ఎవ్వరూ ఆపలేనని బాలినేని స్పష్టం చేశారు.

## మాగుంట కుటుంబంలో విషాదం

### - మాగుంట విజయ్‌రెడ్డి మృతి

### - నేడు స్వగ్రామం నెల్లూరులో అంత్యక్రియలు



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు మాజీ పార్లమెంటు సభ్యులు కీ.శే. మాగుంట సుబ్బరామరెడ్డి, శ్రీమతి మాగుంట పార్వతమ్మ కుమారుడు మాగుంట విజయ్ బాబు సోమవారం తెల్లవారు జామున కన్నుమూశారు. మరణించారు. వారి మరణ వార్త మాకు ఎంతో దిగ్భ్రాంతి కలిగించినది. శ్రీ విజయ్ బాబు మరణంతో మాగుంట కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొన్నది. విజయ్‌రెడ్డి మాగుంట వ్యాపార, ప్రజా సేవా కార్యకలాపాలలో ప్రముఖ పాత్ర వహించారు. మంచితనానికి, మానవత్వానికి ఆయన నిలువెత్తు నిదర్శనం. ఆయన లేని లోటు మాగుంట కుటుంబానికి తీరని లోటు. నేడు మంగళవారం మధ్యాన్నం 2.45 గంటలకు నెల్లూరు సరస్వతీ నగర్‌లోని కీ.శే. మాగుంట సుబ్బరామరెడ్డి స్వగృహం వద్ద అంతిమ సంస్కారములు నిర్వహించబడును. తదుపరి, సాయంత్రం 4.45 గంటలకు నుండి అంతిమయాత్ర బయలుదేరునని మాగుంట కార్యాలయం నుండి పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు

## మద్యం విక్రయాల్లో అవకతవకలు జరిగితే కఠిన చర్యలు

### చీమకుర్తిలో ప్రభుత్వ దుకాణాన్ని తనిఖీ చేసిన జేసీ గోపాలకృష్ణ



ఒంగోలు, మేజర్‌న్యూస్: మద్యం విక్రయాలలో అవకతవకలు జరిగితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణ హెచ్చరించారు. సోమవారం ఆయన చీమకుర్తిలోని ప్రభుత్వ మద్యం దుకాణాన్ని (షాపు నెంబరు : 8220) ఆకస్మికంగా తనిఖీ చేశారు. షాపులోని మద్యం నిల్వలను, స్టాక్ రిజిస్టర్‌ను ఆయన పరిశీలించారు. వాస్తవ నిల్వలకు, రిజిస్టర్‌లోని వివరాలకు పొంతన లేకపోవడంతో సిబ్బందిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మద్యం విక్రయాలలో ఎలాంటి అవకతవకలు జరగకుండా చూడాలని సెబ్, ఎక్సైజ్ సూపరింటెండెంట్‌లను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు.

## ఒంగోలు ఎంపి కాంగ్రెస్ అభ్యర్థిగా ఈదా సుధాకర్‌రెడ్డి

### పిసిసి అధ్యక్షురాలు షర్మిలరెడ్డి చేతల మీదగా అందుకున్న బి ఫామ్ పత్రం



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థిగా ఈదా సుధాకర్‌రెడ్డిని నియమించారు. యర్రగొండ పాలెంలోకు వచ్చిన పిసిసి అధ్యక్షురాలు వైస్ షర్మిల రెడ్డి చేతుల మీదగా బి ఫామ్‌ను అందుకున్నారు. ఈ సందర్భంగా ఈదా మాట్లాడుతూ పార్లమెంట్ అభ్యర్థిగా రావడానికి కృషి చేసిన ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గేకి, రాహుల్ గాంధీకి, పిసిసి అధ్యక్షురాలు అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డికి, ఏసిసి ప్రధాన కార్యదర్శి రాష్ట్ర వ్యవహారాల బాధ్యులు మాణిక్యం ఠాగూర్‌కి, ఏఐసిసి కార్యదర్శి సిడి మేయప్పన్‌కి, రాజ్యసభ సభ్యులు కెవిపి రామచంద్ర రావుకి, సిడబ్ల్యుసి సభ్యులు రఘువీరా రెడ్డికి కొప్పుల రాజుకి, ఏఐసిసి కార్యదర్శి డాక్టర్ సిరివెళ్ల ప్రసాద్‌కి, కాంగ్రెస్‌పార్టీ నాయకులకు కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## పది ఫలితాల్లో పేస్ ఎన్‌ఆర్ ఒలంపియాడ్ విద్యార్థులు ప్రభంజనం



ఒంగోలు, మేజర్‌న్యూస్: 2023-24 సంవత్సర పది ఫలితాల్లో నగరంలోని పేస్ ఎన్.ఆర్ ఒలంపియాడ్ విద్యార్థులు ప్రభవంజనం సృష్టించారు. జిల్లా ప్రథమ స్థానంలో విద్యార్థిని శ్రీజ 595 మార్కులు సాధించగా, 590కి పైగా మార్కులు సాధించిన మా విద్యార్థులు ముగ్గురు. 580 పైగా మార్కులు సాధించిన మా విద్యార్థులు 13 మంది. 570కి పైగా 17 మంది, 560కు పైగా 25 మంది. 550 కి పైగా 39 మంది. 500 కు పైగా 55 మంది. ఈ విజయానికి కారకులైన మా ఉపాధ్యాయుని ఉపాధ్యాయ బృందానికి అలాగే మాకు వెన్నంటి నిలిచిన తల్లిదండ్రులకు హృదయపూర్వక శుభాభినందనలు తెలియజేశారు.

## టిడిపి నుంచి వైసీపీ లో చేరిక



రేపల్లె, మేజర్‌న్యూస్: రేపల్లె రూరల్ మండలం మొళ్ళ గుంట గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సాను భూతిపరులు 50 కుటుంబాలకు చెందిన టిడిపి నాయకులు సోమవారం వైయస్సార్ పార్టీలో చేరారు వీరికి రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు పార్టీ కండువాలు కప్పి పార్టీలో ఆహ్వానించారు పార్టీలో చేరిన వారిలో నాయకులు కొక్కిలిగడ్డ విష్ణు, మోపిదేవి చందు, కొక్కిలిగడ్డ జనార్ధన, మోపిదేవి శివ నాగరాజు, కర్రి సాంబశివరావు, కర్రి ప్రసాదు, కర్రి రాంబాబు, సేరు శ్రీనివాసరావు, పీత లక్ష్మణరావు, వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి చేపడుతున్న సంక్షేమ పథకాలు ఆకర్షితులై రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు పై ఉన్న నమ్మ కంతో పీత వెంకటేశ్వరరావు, కొక్కిలిగడ్డ నాంచార య్య, రాష్ట్ర వన్యకుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ చెన్ను లక్ష్మణరావు (ఎల్.జి) గ్రామానికి సంబంధించిన పెద్దల నాయకత్వంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు.

## దళితులను వైయస్సార్సీపీకి దూరం చేసే కుట్ర



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: రాష్ట్రం లోని దళిత సామాజిక వర్గాన్ని వైయ స్సార్ కాంగ్రెస్ పార్టీకి దూరం చేసే కుట్ర జరుగుతున్నదని వేమూరి నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్య క్షులు దావూరి నాగమల్లేశ్వరరావు అన్నారు.సోమవారం భట్టిప్రోలు ఆయన విలేకరులతో మాట్లాడుతూ దీనికి కర్త, కర్మ,క్రియ ప్రతిపక్ష నేత చంద్ర బాబే నని ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని లక్ష్యంగా చేసుకుని పత్రికల్లో ఇష్టానుసారంగా కథనాలు వ్రాయడం దుర్మార్గపు చర్య అని నాగమల్లేశ్వరరావు అన్నారు.చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడు దళితులపై ఎన్నో దాడులు, దౌర్జన్యాలు జరిగిన ఎలాంటి న్యా యం జరగలేదని ఆయన మండిపడ్డారు.వైయస్సార్ ప్రభుత్వం లో ఎక్కడైనా దళితు లపై దాడి జరిగితే 24 గం టల్లో నిం దితులను అరెస్ట్ చేసి జైలుకు పంపారన్నా రు.దళితుల ంటే మొద టి నుంచి చంద్రబాబు చిన్న చూపు చూశారు కనుక 20 24 ఎలక్షన్లో దళితులంతా ఏకమై వైఎస్ జగన్మోహన్ రెడ్డి కి అండగా నిలబడి ఓటు ద్వారా వైయస్ జగన్మోహన్ రెడ్డి ని అఖండ మెజార్టీతో గెలిపించి వేమూ రు నియోజ కవర్గం లో అభ్యర్థి వరికూటి అశోక్ బాబుని కూడా అఖం డ మెజారిటీతో గెలిపించు కోవాలని నాగమ ల్లేశ్వరరావు కోరారు.

## అగ్ని ప్రమాద బాధితులకు ఆర్థిక సాయం



బాపట్ల రూరల్,మేజర్‌న్యూస్: కష్టాల్లో ఉన్న వారిని ఆదుకునేందుకు ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ఎల్లప్పుడు ముందుంటుందని ఆర్గనైజేషన్ అధ్యక్షులు బండ్రెడ్డి గోపి అన్నారు. కర్లపాలెం మండలం పేరలి పంచాయితీ మల్లెలవారిపాలెం గ్రామంలో గ్యాస్ లీక్ అయి పూర్తిగా గృహం దగ్ధం అయ్యి కట్టుబట్టలతో ఉన్న బాధితులకు ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ద్వారా సోమవారం రూ.5000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అగ్నిప్రమాదం సంభవించి కష్టాలలో ఉన్న బాధితులకు వివిధ సంఘాల వారు ఆర్థిక సహాయం చేయడంతో పాటు,వారి అవసరాలకు తగ్గట్టుగా సహాయ సహకారాలు అందించాలని కోరారు.తమ ఆర్గనైజేషన్ సభ్యుల సహకారంతో అగ్ని ప్రమాద బాధితులకు రూ.5వెలు ఆర్థిక సహాయం అందజేసామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు వేజెండ్ల శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడు మద్దిబోయిన గోపి,కార్యదర్శి బత్తుల సురేష్, ట్రెజరర్ జోగి సువర్ణ రాజు,సభ్యులు షేక్ సుభాని, నరాల శెట్టి సుబ్బారావు పాల్గొన్నారు.

# జగనన్న అందిస్తున్న సంక్షేమం అభివృద్ధిని చూసి ఓటు వేయండి



రేపల్లె, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో సంక్షేమం అందించాలని ప్రతి పేదవారు ఆర్థికంగా స్థిరపడాలనే దృఢ సంకల్పంతో నిరంతరం శ్రమిస్తున్న ముఖ్యమంత్రి జగన్మో టహన్ రెడ్డికి అండగా నిలబడాలని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు కోరారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో రెండవ పర్యాయం ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి ఎన్నికవ్వడం ఖాయం అని దాని కనుగుణంగా పేద ప్రజలకు మరింత సేవ చేయడానికి సంక్షేమ అందించడానికి ప్రణాళికలను సిద్ధం చేశారని తెలిపారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ రాజకీయ ప్రయాణం సరైన గాడిలో పెట్టడం లేదని రాజకీయంగా స్థిరపడాలన్న మీరు ఒంటరిగా ప్రజలలోకి వెళ్లాలని ఆ విధంగా ప్రజలలో మీ బలాలు తెలుసుకోండి అన్నారు. అలా ప్రజలు గుర్తిస్తారని చంద్రబాబు పంచన ఉన్నంతకాలం రాజకీయంగా ఎదగలేరని జగన్మోహన్ రెడ్డి చెప్పిన విధంగా సైకిల్ బయట ఉండాలి గ్లాస్ సింక్లో ఉండాలి ఫ్యాన్ ఇంట్లో ఉండాలని అన్నది నగ్న సత్యాన్ని తెలుసుకోవాలన్నారు. వంగవీటి రంగా హత్యలో పాత్రధారులు సూత్రధారులు చంద్రబాబు కాదా అని ప్రశ్నించారు. ఇది జగమెరిగిన సత్యం అని అలాంటి వ్యక్తితో కలిసి రాజకీయ ప్రస్థానం కొనసాగి స్తానంటే రంగ అభిమానులకు కాపు సామాజిక వర్గానికి ఏమి సందేశం ఇవ్వబోతున్నారని ప్రశ్నించారు. దీనికి పవన్ కళ్యాణ్ సమాధానం చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. జనసేన టిడిపి ప్యాకేజీ స్టార్ లు పట్టణంలో అభివృద్ధి జరగలేదని ఆరోపణలు చేస్తున్నారని పట్టణంలో జరిగిన అభివృద్ధి పెద్ద మసీదు నుంచి అంకమ్మ చెట్టు వరకు విస్తరించిన రహదారి అభివృద్ధి కాదా? ఆరవపల్లి రహదారి విస్తరణ అభివృద్ధి కాదా? రాణి సత్రం నూతన భవన నిర్మాణాలు అభివృద్ధి కాదా? రెండు కోట్ల రూపాయలతో మార్కెట్ నిర్మాణం అభివృద్ధి కాదా? రేపల్లె డివిజన్ ఏర్పాటు చేయించడం అభివృద్ధి కాదా? ఇండోర్ స్టేడియం ఏర్పాటు చేయించడం అభివృద్ధి కాదా? పాలిటెక్నిక్ కళాశాల నిర్మాణం చేయడం అభివృద్ధి కాదా? తీర ప్రాంత చిరకాల వాంఛ దశాబ్దాల కాలం నుంచి నిర్మాణానికి నోచుకోని రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవనాన్ని రెండు కోట్లతో నిర్మాణం ఇది అభివృద్ధి కాదా? కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం నిర్మాణం అభివృద్ధి కాదా? మార్కెట్ వద్ద గల వినాయక గుడి నిర్మాణం అభివృద్ధి కాదా అని ప్రశ్నించారు. ఇలాంటి అభివృద్ధిని కళ్ళులేని కబోతులు వలె కాకుండా హృదయంతో చూడాలని మోపిదేవి హితవు పలికారు. దేవుళ్ల గురించి మాట్లాడే అర్హత మీకు లేదని తెల్లారితే మీ హావభావాలు వేరుగా ఉంటాయని ఈ విషయాన్ని మీరు గమనిస్తే చాలు నియోజకవర్గం అభివృద్ధి చెందిందో లేదో మీకే అర్థమవుతుందని మోపిదేవి సూచించారు.

## ఎయిర్ బెలూన్ ఆవిష్కరించిన జిల్లా ఎన్నికల అధికారి



బాపట్ల, మేజర్‌న్యూస్: ప్రజాస్వామ్యంలో జాతి, కుల, మతాలకు అతీతంగా ఎన్నికల ప్రాభవాన్ని నిలబెట్టేలా నిష్పక్షపాతంగా ఓటు వేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.రంజిత్ బాషా అన్నారు. స్వీప్ (ఓటు హక్కు అవగాహన కార్యక్రమం) కార్యక్రమం సోమవారం బాపట్ల మునిసిపల్ కార్యాలయంలో జరిగింది. ఓటర్లను చైతన్య పరిచేందుకు ఈవీఎం యంత్రం నమూనాతో ప్రత్యేకంగా రూపొందించిన ఓటర్ అవేర్నెస్ ఎలక్షన్ ఎయిర్ బెలూన్ ను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రంజిత్ బాషా ఆవిష్కరించారు. ఓటు హక్కు విలువను చాటి చెప్పేలా గాలిలోకి ఎగిరే బెలూన్ ను ఆయన ఎగురవేశారు. అనంతరం సంతకాల సేకరణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ తొలి సంతకం చేసి ప్రారంభిం చారు. దేశ పౌరులమైన మనందరికీ రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును నిర్భయంగా సద్వినియోగం చేసుకుంటానని ఓటర్లతో ఆయన ప్రతిజ్ఞ చేయించారు.ఓటు మన భవిష్య త్తును మార్చేస్తుందనే విషయాన్ని ప్రతి ఒక్కరూ తెలుసు కోవాలని జిల్లా ఎన్నికల అధికారి రంజిత్ బాషా అన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటుకు చాలా విలువ ఉందన్నారు. సామాజిక అభివృద్ధి వైపు నడవాలంటే ప్రతి ఒక్కరు మీ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ప్రతి ఒక్కరు ఓటు వేయడానికి స్వేచ్ఛాయుత వాతావరణం కల్పిస్తున్నామని చెప్పారు.రాజ్యాంగంపై విశ్వాసంతో దేశ సంప్రదాయాలను గౌరవించాలన్నారు. ఓటు హక్కు వినియోగించు కోవడంలో ఎలాంటి ప్రలోభాలకు గురికావద్దని సూచించారు. ప్రతి ఒక్కరు పోలింగ్ కేంద్రానికి వెళ్లి తమ ఓటు వేసేలా చైతన్యం రావాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, స్వీప్ జిల్లా నోడల్ అధికారి వై పిచ్చిరెడ్డి, ఐటి నోడల్ ఆఫీసర్ విష్ణు, మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్, మండల తహసిల్దార్ శ్రావణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ ఎస్ సీ పరీక్షలలో విశ్వశాంతి విజయకేతనం

    

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు లోనున్న విశ్వశాంతి ఇంగ్లీష్ మీడియం హైస్కూలు విద్యార్థులు ఎస్ ఎస్ సి పరీక్షలలో విజయ కేతనం ఎగరవేసినట్లు పాఠశాల కరస్పాండెంట్ ఎంపీ వెంకటరావు సోమవారం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ2023-24 విద్యా సంవత్సరంలో పరీక్షలు వ్రాసిన విద్యార్థులు నూరు ఉత్తీర్ణత సాధించారన్నారు.డి మేఘన 600 మార్కులకు గాను 585 సాధించి తమ పాఠశాలలో ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు.ఎం హారిక 582,పి హర్షిత,కే భావన,ఎ అక్షర లు ముగ్గురు 581 మార్కులు సాధించాలని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా పాఠశాల పదవ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అభినందించారు.

# నగరం వైసీపీ జడ్పీటీసీ టీడీపీలో చేరిక

 

రేపల్లె, మేజర్‌న్యూస్: నగరం మండల వైఎస్సార్ పార్టీ జిల్లా పరిషత్ సభ్యురాలు మాన్యం నాగమణి సోమవారం తెలుగుదేశం పార్టీలో చేరారు.ఆమెకు టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రేపల్లె శాసనసభ్యులు అనగాని సత్యప్రసాద్ పార్టీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నిజాంపట్నం మండల జడ్పీటీసీ నర్రా సుబ్బయ్య, నగరం మండలం అధ్యక్షులు చింతల సుబ్బా రావు, మాజీ ఎం. పి.పి. విచారపు వీరయ్య, పిన్నిబోయిన చింతారావు, విచారపు కుటుంబరావు, చల్లమయ్య, ఆళ్ల పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## బాపట్ల ఓటరు నాడి

బాపట్ల, మేజర్‌న్యూస్: ఊరు వాడ అందరి నోటా ఒకే మాట నేడు నరేంద్ర వర్మ నామినేషన్ దాఖలు ఈ అద్భుత ఘట్టానికి మనమందరం వెళ్లి బలం చూపించాలని 20 ఏళ్ళ తరువాత మళ్లీ బాపట్లలో టీడీపీ జెండా ఎగరేసే నాయకుడు వచ్చాడని టీడీపీకి పూర్వ వైభవం తీసుకువస్తామని ముసలి ముతకా అవ్వ తాత గ్రామ పెద్దలు పంచాయితీ పెద్దలు,పిల్లలు, యువతి యువకులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నాము నరేంద్ర వర్మ వెంబడి నాలుగు అడుగులు కాదు 40 అడుగులైనా వేస్తాము అడుగులే కాదు ఓట్లు కూడా వేస్తాము గెలిపించుకుంటాము అని కాలర్ ఎగరేసి మరీ చెప్తున్నారు.

## ఇద్దరూ ఎంపీ అభ్యర్థులు నామినేషన్ దాఖలు



బాపట్ల, మేజర్‌న్యూస్: సార్వత్రిక ఎన్నికల ప్రక్రియలో భాగంగా బాపట్ల పార్లమెంట్ నియోజకవర్గానికి నాలుగో రోజైన సోమవారం రెండు నామినేషన్లు దాఖలు అయ్యాయి. ఆయా రాజకీయ పార్టీల పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాలను బాపట్ల పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.రంజిత్ బాషా కు సమర్పించారు. బాపట్ల పార్లమెంట్ నియోజకవర్గం నవతరం పార్టీ అభ్యర్థిగా నల్లమల్ల తిరుపతిరావు (తండ్రి రంగయ్య) నామినేషన్ దాఖలు చేశారు. జై భీమ్ రావు భారత్ పార్టీ నుంచి పర్రె కోటయ్య (తండ్రి ప్రభుదాస్) నామినేషన్ వేశారు.

## మండలంలో 92.95 శాతం ఉత్తీర్ణత

- ఎంఈఓ పి. లాజర్.



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విద్యాశాఖ ప్రకటించిన పదవ తరగతి(2023-24) పరీక్ష ఫలితాల్లో భట్టిప్రోలు మండలంలో92.95 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు మండల విద్యాశాఖ అధికారి పులి లాజర్ సో మ వారం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ఐదు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు,రెండు ప్రభుత్వ ఎయిడెడ్ పాఠశాలలు,నాలుగు ప్రైవేట్ పాఠశాల నుండి 578 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారన్నారు.వారిలో 524 మంది ఉత్తీర్ణత సాధించారన్నారు. ప్రభుత్వ పాఠశాలల నుండి ఉత్తీర్ణత సాధించిన వారిలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెసర్లంక విద్యార్థి కే రాహుల్ 574 మార్కులతో మండలంలో మొదటి స్థానాన్ని,జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల పెసర్లంక విద్యార్థినీ జి కీర్తన 569 మార్కులు సాధించి ద్వితీయ స్థానాన్ని,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెసర్లంక విద్యార్థి టి స్టీఫెన్ పాల్ 567 మార్కులు సాధించి తృతీయ స్థానాన్ని కైవసం చేసుకున్నారన్నారు. మెరుగైన ఫలితాలు సాధనకై కృషి చేసిన ఉపాధ్యాయులను ప్రణాళిక బద్ధంగా ఉపాధ్యాయులను నడిపించిన ప్రధానో పాధ్యాయులకు మండల విద్యాశాఖ అధికారులు పి లాజరు(ఎంఈఓ 1), ఎన్ దేవరాజ్ (ఎంఈఓ 2)లు అభినందనలు తెలిపారు. విద్యార్థులను అభినందించారు. స్థానిక సిద్ధార్థ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులు నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించినట్లు కరస్పాండెంట్ వేల్పూరి నాగేశ్వరరావు తెలిపారు.

## 10 వ తరగతిలో టాపర్స్ తులసి అక్షయ,సాయి తేజశ్రీ





కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలంలో 10 వ తరగతి ఉత్తీర్ణత లో టాపర్సగా ప్రవేటు పాఠశాలల విద్యార్థులు నిలిచారు.కర్లపాలెం పబ్లిక్ స్కూల్ విద్యార్థిని డోగుపర్తి తులసి అక్షయ,భార్గవి హైస్కూల్ విద్యార్థిని పేరాల సాయి తేజశ్రీ 585 మార్కులు సాధించి మండల టాపర్సగా నిలిచారు.కర్లపాలెం హై వెండ్ హైస్కూల్ విద్యార్థి షేక్ జాస్మిన్ 566 మార్కులు సాధించారు.మొత్తం 23 మంది విద్యార్థులకు గాను 7 గురు జాస్మిన్-566,రమ్య శృతి -556 ,మౌనిక-538,సాబీరున్నిసా-526, పార్థవ సాయి -510, హర్షిత 508 ,వెంకటేశ్వర్లు-503 విద్యార్థులు 500 లకు పైగా మార్కులు సాధించారు.కర్లపాలెం హై వెండ్ హైస్కూల్, శ్రీ భార్గవి హైస్కూల్, కర్లపాలెం పబ్లిక్ స్కూల్స్ నూరు శాతం ఉత్తీర్ణత సాధించారు.విద్యార్థులను ఆయా పాఠశాలల యాజమాన్యం అభినందించారు.

## స్పందన విద్యాసంస్థల విద్యార్థుల ప్రతిభ





రాచర్ల, మేజర్‌న్యూస్: పదవ తరగతి పరీక్ష ఫలితాలలో రాచర్ల మండల కేంద్రంలోని స్పందన విద్యాసంస్థల విద్యార్థి జి.యల్.నరసింహ 588 మార్కులతో మండల ప్రథమ స్థానంలో నిలవగా, 582 మార్కులతో సయ్యద్ ఆఫ్రీన్, యన్.శ్రావణి మండల ద్వితీయ స్థానం, 580 మార్కులతో డి.వి.రాం దీపక్ మండల తృతీయ స్థానం, 577 మార్కులతో జి.నజీర్ మండల నాల్గవ స్థానం సాధించడంతో పాటు వరుసగా 569, 568, 559, 556, 554 మార్కులు సాధించారు.పాఠశాలలో మొత్తం 40 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా, 10 మందికి 550 మార్కుల పైన రాగా, 20 మందికి 500 మార్కుల పైగా మార్కులు వచ్చినట్టు ఆ పాఠశాల యాజమాన్యం తెలిపారు.రాచర్ల మండల స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులను, పాఠశాల ఉపాధ్యా యినీ ఉపాధ్యాయ బృందాన్ని ఆ పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ పేర్ల సుధీర్ కుమార్ రెడ్డి అభినందించారు. తల్లిద ండ్రులు తమ పాఠశాల మీద పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకున్న ందుకు సంతోషంగా ఉందని తెలిపారు.

# నియోజకవర్గంలో ప్యాకేజీ నాయకులను నమ్మకండి





రేపల్లె, మేజర్‌న్యూస్: ఓడిపోయే వాళ్ళు కండవాళ్లు మార్చుకొని టిడిపి,జనసేన లో చేరుతున్నారని అలాంటి ప్యాకేజీ నాయకులు మాటలను నమ్మవద్దని రాజ్య సభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు కోరారు. సోమవారం వైయస్సార్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఈవూరు గణేష్ నామినేషన్ దాఖలు సందర్భంగా పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించి తాలూకా సెంటర్లో గల రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి అనంతరం ఆయన మాట్లాడుతూ ప్యాకేజీ తీసుకుని వారి ప్యాకేజీకి న్యాయం చేయడం కోసం నాయకులు పడుతున్న తప్పన చూస్తుంటే ఆశ్చర్యం కలుగుతుందని నేను కానీ నా కుటుంబం గానీ న్యాయం కోసం ప్రజల కోసం అండగా నిలుస్తామని రానున్న ఎన్నికలలో డాక్టర్ గణేష్ ను గెలిపించి జగన్మోహన్ రెడ్డికి బహుమతిగా అందజేస్తానని ఆయన తెలిపారు. నాలుగున్నర సంవత్సరాలు పార్టీ కోసం పనిచేస్తే సీటు కేటాయించకపోవడంతో మోపిదేవి గణేష్ కు సహకరించడు, బయటకు రారు అని ప్రతిపక్షాలు ఆరోపణలను లేవనెత్తారని దీంతో 50 వేల మెజార్టీతో గెలవబోతున్నామని కలలు కంటున్నారని మీలాగా ప్యాకేజీకి అమ్ముడు పోయే వ్యక్తిని కాదని మా కుటుంబం మొత్తం ఇచ్చిన మాట కోసం వెన్నుదన్నుగా నిలబడతామని తెలిపారు. తన 40 సంవత్సరాల రాజకీయాల జీవితం లో ఎక్కడ తలదించుకోకుండా ఎవరితో ఏలెత్తి చూపించుకోకుండా దమ్ము ధైర్యంగా నిలబడ్డామని పదవులు శాశ్వతం కాదు మంచి వ్యక్తిగత గుణగణాలు శాశ్వతం అని తెలిపారు. రాజకీయంలో ఉన్నంతకాలం గౌరవంగా పౌరుషంగా మగాడిలా మంచి కోసం ప్రజల కోసం పనిచేస్తానని ఆయన తెలిపారు. రేపల్లె పట్టణంలో గతంలో మునిసిపల్ కోర్టును సబ్ కోర్టుగా తీర్చిదిద్దామని ఇది అభివృద్ధి కాదా అని ప్రశ్నించారు. రేపల్లె పట్టణాన్ని ఆనుకొని 16 17 18 వార్డుల పరిధిలో 63 ఎకరాలను కొనుగోలు చేసి మూడు వేల మంది లబ్ధిదారులకు స్థలాలు అందజేశామని జగనన్న కాలనీ లో శరవేగంగా పనులు జరుగుతున్నాయని ఇది అభివృద్ధి కాదా అని ప్రశ్నించారు. నిజాంపట్నం లో 370 కోట్ల రూపాయలతో ఫిషింగ్ హార్బర్ ను ఏర్పాటు చేస్తున్నామని చాలా వరకు పనులు పూర్తయ్యాయి అన్నారు. దిండి వద్ద 270 ఎకరాలలో 30 కోట్ల రూపాయలతో ఆక్వా పార్కు ఏర్పాటు చేస్తున్నాం ఇది అభివృద్ధికి కాదా అని అని ప్రశ్నించారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సాక్షిగా ప్రజల కోసం ముందుకు సాగుతూ సేవ చేస్తానని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో వైయస్సార్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఈవూర్ గణేష్ బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ దేవినేని మల్లికార్జున రావు, నియోజకవర్గ ఎన్నికల పరిస్థితిలకు గాదె మధుసూదన్ రెడ్డి ,కాపు కార్పొరేషన్ చైర్మన్ అడపా శేషు, యువ నాయకులు మోపిదేవి రాజీవ్, వైయస్సార్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలోని పదవ తరగతి పరీక్ష ఫలితాలు



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: సోమవారం రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన పదవ తరగతి పరీక్ష ఫలితాల లో మండలంలోని మొత్తం 496 మంది విద్యార్థిని విద్యార్థులు పరీక్ష వ్రాయగా 438 మంది ఉత్తీర్ణత సాధించినట్లు మండల విద్యాశాఖ అధికారి హరిబాబు సోమవారం తెలిపారు. నిజాంపట్నం జడ్పీహెచ్ఎస్ 93 మంది విద్యార్థులకు 69 మంది ఉత్తీర్ణత సాధించారు . అలాగే ప్రజ్ఞం జడ్పీహెచ్ఎస్ 34 మందికి 34 ఉత్తీర్ణత, సింకపాలెం 25 మందివిద్యార్థులు వ్రాయగా 22 మంది ఉత్తీర్ణత, ముత్తుపల్లి జడ్పీహెచ్ఎస్ లో 68 మందికి 59 మంది ఉత్తీర్ణత, అడవులదీవి జడ్పీహెచ్ స్కూల్లో 69 మంది విద్యార్థులకు 57 మంది విద్యార్థులు ఉత్తీర్ణత, పెద్దూరు 20 మంది విద్యార్థులకు 19 మంది విద్యార్థులు ఉత్తీర్ణత, నిజాంపట్నంలోడాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల రెసిడెన్స్ పాఠశాల లో 66 మంది విద్యార్థులకు 61 మంది విద్యార్థులు ఉత్తీర్ణత, బీసీ వెల్ఫేర్ గర్ల్స్ రెసిడెన్స్ గురుకులం కొత్తూరులో 35 మంది విద్యార్థినిలకు 33 మంది ఉత్తీర్ణత, నిజాంపట్నం బీసీ వెల్ఫేర్ గురుకులం బాయ్స్ 67 మంది విద్యార్థులకు 65 మంది ఉత్తీర్ణత, ఎస్ పి ఆర్ ఆర్ హెచ్ ఎస్ కూచినపూడి నందు 19 మంది విద్యార్థులకు 19 మంది ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ తెలిపారు. మొత్తం 88, 306 శాతం పర్సంటేజ్ వచ్చినట్లు ఆయన చెప్పారు. అయితే అడవుల దీవి జడ్.పి.హెచ్.ఎస్ స్కూల్ లో చదివిన విద్యార్థి వీరంకి తేజశ్రీ 600 మార్కులకు గాను 573 మార్కులు సాధించి మండలంలోని మొదటి స్థానాన్ని సంపాదించాడు ఈ విద్యార్థికి పలువురు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మండల ప్రజలు, రాజకీయ నాయకులు, అభినందనలు తెలిపారు.

## వైసీపీలోకి భారీ చేరికలు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండలంలోని జయరాంపురం మాజీ సర్పంచ్ బత్తులచంద్రశేఖర్ వారి సోదరుడు శివ ప్రసాద్ ఆధ్వర్యంలో గిద్దలూరు వైయస్సార్ కాంగ్రెస్ గిద్దలూరు నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు నాగార్జున రెడ్డి సమక్షంలో టీడీపీని వీడి వైసీపీలో చేరిన గిద్దలూరు మండలం జయరాంపురం గ్రామానికి చెందిన 60 కుటుంబాలు చేరారు. ఈ సందర్భంగా నాగార్జున రెడ్డి వైసీపీ కండువాలు కప్పి వారిని పార్టీలోకి సాదరంగా ఆహ్వానించి, జగనన్న హయాంలోనే రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి జరిగిందని, మళ్ళీ సంక్షేమం కొనసాగాలంటే గిద్దలూరులో మీ కుందూరు నాగార్జున రెడ్డి గెలిపించాలన్నారు. పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ మా గ్రామ పంచాయతీకి కొన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేయాలని ఎమ్మెల్యే అభ్యర్థి దృష్టికి తీసుకొచ్చాను అందుకు కుందూరు నాగార్జున రెడ్డి మాట్లాడుతూ ఎలక్షన్ల అనంతరం చేస్తానని హామీ ఇచ్చెను మన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అభివృద్ధి కార్యక్రమాలకు లోనై మేము వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కథలు రాజా అరుణ్ కుమార్ యాదవ్ మరియు దేమ శ్రీరాములు, గోమసాని రంగస్వామి, బత్తుల అశోక్ కుమార్, యమ మణికుమార్, ఎండోరి ఆనంద్, దొంతర చిన్న కాశయ్య, మోడీ సురేష్, మోడీ రైనా, గోవర్ధన్ నాయక్ మొదలైన వారు హాజరైనారు. గిద్దలూరు అసెంబ్లీ, ఒంగోలు పార్లమెంట్ స్థానాలకు అత్యధిక మెజార్టీ వచ్చేందుకు తామంతా కృషి చేస్తామన్నారు.

## నామినేషన్ కు వేమూరు వెళ్లిన టీడీపీ శ్రేణులు



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: వేమూరు అసెంబ్లీ నియోజ కవర్గానికి తెలుగుదేశం పార్టీ ఉమ్మడి అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేస్తున్న మాజీ మంత్రి నక్కా ఆనందబాబు కు మద్దతుగా మండల పరిధిలోని తెలుగుదేశం, జనసేన నాయకులు కార్యకర్తలు సోమవారం,ద్విచక్ర వాహనాలపై మరియు ఆటోలపై తరలి వెళ్లారు.వేమూరులో ఎన్నికల రిటర్నింగ్ అధికారికి ఆనందబాబు నామినేషన్ పత్రాలను దాఖలు చేస్తున్న సందర్భంగా మండల కేంద్రమైన భట్టిప్రోలు నుంచి రాష్ట్ర పార్టీ కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా,వేమూరు నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు బట్టు మల్లికార్జునరావు ల ఆధ్వర్యంలో అధిక సంఖ్యలో తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు తరలి వెళ్లారు.స్థానిక పార్టీ కార్యాలయం నుండి ఊరేగింపుగా రథం సెంటర్ మీదుగా రైల్వే గేటు,మండల రెవెన్యూ కార్యాలయాలు,మెయిన్ బస్టాండ్,చావలి సెంటర్,అద్దేపల్లి మసీదు సెంటర్ నుండి కోడిపర్రు, చావలి,బలిజేపల్లి గ్రామాల మీదుగా వేమూరు చేరుకున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ పార్టీ మండల కన్వీనర్ యర్రంశెట్టి కరుణశ్రీనివాసరావు,మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షులు యడ్ల జయశీలరావు,కనపర్తి సుందరరావులు, డొక్కు శ్రీనివాసరావులు,జంగం శ్యాంసన్,క టకం కుమారస్వామి,ఇర్ఫాన్ బేగ్, ఇంతియాజ్,ఆదిన బసవ పున్నయ్య,కంభం సుధీర్, పోకూరి సురేంద్ర,కనపర్తి రమేష్, వేల్పు ఓరి నాగేశ్వరరావు,వేల్పూరి వెంకట్రావు,ఎర్రంశెట్టి శంకర్ అధిక సంఖ్యలో నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య టెక్నో ప్రభంజనం







బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పదో తరగతి ఫలితాల్లో బాపట్ల భీమా వారి పాలెం శ్రీ చైతన్య టెక్నో స్కూల్ విద్యార్థి రేహన్ 595 టౌన్ ఫస్ట్, వింధ్యశ్రీ 591, మన్విక 587, తేజస్విన్ 586, వెంకట పవన్ 585 మార్కులు సాధించారు.

## మండల టాపర్‌గా బందెల స్టాండ్లీ సెబాస్టియన్‌ఏ 584







కొమరోలు, మేజర్‌న్యూస్: పదో తరగతి ఫలితాల్లో కొమరోలు మండలం రెడ్డి చర్ల గ్రామానికి చెందిన జిల్లా జడ్జి కుమారుడు బందెల స్టాండ్లీ సెబాస్టియన్ 584 మార్కులతో మండల టాపర్ గా నిలిచాడు. సెబాస్టియర్ ఐదో తరగతి వరకు కొమరోలులోని ప్రైవేట్ స్కూల్లో విద్యాభ్యాసం చేసి ప్రస్తుతం అన్నమయ్య జిల్లా మదనపల్లిలో పదవ తరగతి చదివి కొమరోలు మండల నివాసిగా కొమరోలు మండలానికి 584 మార్కులు తెచ్చిపెట్టి మండల ఘనతను చాటి చెప్పారు. ఈ సందర్భంగా మండల వాసులు, తండ్రి జిల్లా జడ్జి అబ్రహం విద్యార్థి సెబాస్టియన్‌ను అభినందించడం జరిగింది. అలాగే స్థానిక ఎస్విఎన్‌ఆర్ఎం పాఠశాల విద్యార్థులు చందన కీర్తి, అజయ్ కుమార్‌లు 578 మార్కులతో మండల రెండో స్థానాన్ని పొందగా, సాయి నిఖిత, జ్యోతి ,పవిత్ర 576 మార్కులతో మూడో స్థానాన్ని పొందారు. గోపానిపల్లెకి చెందిన పసుపులేటి సౌమ్యశ్రీ 574 మార్కులతో నాలుగో స్థానాన్ని సాధించింది. ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన సాయి అనూష 571 మార్కులతో 5వ స్థానంలో నిలిచింది. ఉత్తమ మార్కులతో మండలానికి మంచి పేరు తీసుకువచ్చిన విద్యార్థులకు మండల అధికారులు, పాఠశాల కరస్పాండెంట్ బంధువుల నారాయణరెడ్డి, మండల వాసులు, తల్లిదండ్రులు అభినందనలు తెలియజేశారు.

## నేడు ఇంటూరి నాగేశ్వరరావు నామినేషన్

కందుకూరు, మేజర్‌న్యూస్: కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిగా ఇంటూరి నాగేశ్వరరావు నేడు నామినేషన్ దాఖలు చేయనున్నారు. మధ్యాహ్నం 12 గంటల తరువాత సబ్ కలెక్టర్ కార్యాలయంలో నామినేషన్ అందజేస్తారు. అంతకుముందు ఉదయం 10 గంటలకు కందుకూరులోని టిడిపి కార్యాలయం నుంచి భారీ ర్యాలీ జరగనుంది. కందుకూరు ప్రజల ఇల వేల్పు శ్రీ అంకమ్మ తల్లి ఆలయంలో పూజలు నిర్వహించిన అనంతరం నాగేశ్వరరావు గారు ర్యాలీగా బయలు దేరుతారు. ఈ కార్యక్రమానికి నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, నెల్లూరు పార్లమెంటు పార్టీ అధ్యక్షులు షేక్ అబ్దుల్ అజీజ్, ఇతర



నాయకులు హాజరు కానున్నారు. మరోవైపు నామినేషన్ కార్యక్రమానికి కందుకూరు నియోజకవర్గ వ్యాప్తంగా వేలాదిమంది తరలివచ్చేలా ఏర్పాట్లు జరుగుతున్నాయి. కందుకూరు పట్టణంతో పాటు మిగిలిన మండలాలనుంచి ప్రధానంగా యువత, మహిళలు పెద్ద సంఖ్యలో హాజరు కాబోతున్నారు. అలాగే తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీలకు చెందిన మండలాల అధ్యక్షులు, పార్టీల నాయకులు, కమిటీలలో సభ్యులు, కార్యకర్తలు, ప్రజలు భారీగా తరలించేలా నాయకులు ఏర్పాట్లు పూర్తి చేశారు. టిడిపి కార్యాలయం నుంచి ప్రారంభమయ్యే ర్యాలీ పామూరు రోడ్ జంక్షన్, పామూరు బస్టాండ్, ఎన్టీఆర్ విగ్రహం, అంక మ్మ గుడి, పోస్ట్ ఆఫీస్ సెంటర్ మీదుగా సబ్ కలెక్టర్ కార్యాలయం వద్దకు చేరుకుంటుంది. ఈ సందర్భంగా మంగళవారం జరగబోయే నామినేషన్ కార్యక్రమానికి నియోజకవర్గ ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి తనను ఆశీర్వదించాలని ఇంటూరి నాగేశ్వరరావు ప్రకటనలో కోరారు.

## వైసీపీ కంచుకోట తిమ్మారెడ్డిపాలెంలో సైకిల్ జోరు

### - ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో టిడిపిలోకి భారీచేరికలు

లింగసముద్రం, మేజర్‌న్యూస్: లింగ సముద్రం మండలం తిమ్మారెడ్డి పాలెం గ్రామంలో వైసీపీకి షాక్ కొట్టింది. ఇన్నాళ్లుగా వైసీపీకి అండగా నిలిచిన ఎస్సీ కాలనీవాసులు తెలుగుదేశం పార్టీకి మద్దతు ప్రకటించారు. కందుకూరు నియోజకవర్గ టిడిపి, జనసేన, బిజెపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. సోమవారం గ్రామంలో





జరిగిన కార్యక్రమంలో ఇంటూరి నాగేశ్వరరావుకు ఘన స్వాగతం పలికారు. గ్రామానికి చెందిన కాకి ప్రసాదు, తిరుపాలు, గుంటుపల్లి జామేష్, పౌలు, యెహోషువా, డేవిడ్, డొక్కా సైమన్, బాబు, అంద్రా ప్రసాదు, శ్రీను, యడ్ల యోసోబు, జడ అశోక్, కాకి నెహేమియా, ఆకాష్, జడ బ్రహ్మయ్య, యడ్ల విజయ్, అంద్రా సిసింద్రీ ఇంకా పలువురు పార్టీలో చేరారు. కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు కేశంరెడ్డి మధు, పార్టీ నాయకులు పోలిమేర నాగిరెడ్డి, నీలం బ్రహ్మారెడ్డి, వరికూటి ప్రసాదు, పొలిమేర8 పెద్దిరెడ్డి, కొండ్రెడ్డి మాల్యాద్రి, రామన మాల్యాద్రి, గంగిరెడ్డి వెంకటేశ్వర్లు, గజ్జి వెంకటేశ్వర్లు, పూరిమిట్ల మాల్యాద్రి, మూలే చినకోటేశ్వరరావు, మద్దు బాలు, జడ అబ్రహం, అంద్రా ప్రసాదు, వెన్నపూస వెంకటేశ్వర్లు, చాగం శ్రీను కేశంరెడ్డి మాలకొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పది పరీక్షల్లో బిఆర్ ఆక్స్‌ఫర్డ్ విద్యార్థుల విజయ కేతనం

కందుకూరు, మేజర్‌న్యూస్: కందుకూరు పట్టణంలోని బి.అర్ .ఆక్స్ ఫర్డ్ ఒలింపియాడ్ స్కూలు విద్యార్థులు సోమవారం వెలువడిన పదవతరగతి పరీక్షా ఫలితాలలో స్టేట్ ర్యాంకులు సాధించారని,భవిష్యత్తులో ఇలాంటి విజయాలు మరెన్నో సాధిస్తామనీ,విద్యార్థులను ఉన్నత శిఖరాలను చేర్చడం లో మా వంతు కృషి చేస్తామని విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కర రావు తెలిపారు.టాప్ మార్కులు సాధించిన సాయిచరణి 595,దీపిక షైలీ 593,





వెరోనిక - 593, లిఖిత సాయి శ్రీ 591, సార్థిక 591 , త్రిషగ్న 591,హర్ష వర్ధన్ 590,సాయి గీతిక 590,భాను తేజశ్రీ 590 ఉన్నారు. అంతేకాకుండా 550 మార్కులకు పైగా సాధించిన విద్యార్థులు 90, 500 కి పైగా మార్కులు సాధించిన విద్యార్థులు 161 మంది అని పాఠశాల నిర్వహకులు తెలిపారు. అద్భుత ఫలితాలు సాధించిన విద్యార్థులను అధ్యాపకులను ప్రత్యేకంగా అభినందించిన విద్యాసంస్థ ల చైర్మన్ ఉన్నం భాస్కర రావు, కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, పాఠశాల డైరెక్టర్ జి.బాల భాస్కర రావు,కాలేజ్ డైరెక్టర్ బి.నరేంద్ర బాబు, తదితర ఉపాధ్యాయులు అభినందించారు.

## కందుకూరు శ్రీచైతన్య విద్యార్థికి స్టేట్ 4 ర్యాంక్

### - పది ఫలితాల్లో టాప్‌ప్లేస్‌లోనిలబడిన శ్రీచైతన్య
### - అభినందించిన శ్రీచైతన్య డైరెక్టర్

కందుకూరు, మేజర్‌న్యూస్: పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో కందుకూరు పట్టణంలోని శ్రీచైతన్య హైస్కూల్ విద్యార్థి ఎండ్లూరి చరణ్ రాష్ట్ర స్థాయిలో 4వ ర్యాకుతో పాటు కందుకూరు లో టాప్ 1 స్థానంలో నిలిచాడు. శ్రీచైతన్య హైస్కూల్‌కు చెందిన ఎండ్లూరి చరణ్ 600 మార్కులకు గాను 596 మార్కులు సాధించడం జరిగింది. అంతేకాకుండా పరీక్షకు హాజరైన మొత్తం విద్యార్థులు 100 మంది కాగా





ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు 100 మంది అని పాఠశాల నిర్వహకులు తెలిపారు. తమ విద్యా సంస్థలో 590 మార్కులకు పైగా సాధించిన విద్యార్థులు 2, 580 మార్కులకు పైగా సాధించిన విద్యార్థులు 15 మంది, 570 మార్కులకు పైగా సాధించిన విద్యార్థులు 26, 560 మార్కులకు పైగా సాధించిన విద్యార్థులు42 , 550 మార్కులకు పైగా సాధించిన విద్యార్థులు 49 మంది అని 500 మార్కులకు పైగా సాధించిన విద్యార్థులు 83 మంది ఉన్నారన్నారు. సబ్జెక్టుల వారీగా తెలుగులో 100/100 మార్కులు పొందిన వారు 4, హిందీ లో 98 మార్కులు పొందిన వారు 3,ఇంగ్లీషు లో 100/100 మార్కులు పొందిన విద్యార్థులు 3, మ్యాథ్స్ లో 100/100 మార్కులు పొందిన వారు 18, సైన్సు లో 100/100 మార్కులు పొందిన వారు 2, సోషల్ లో 100/100 మార్కులు పొందిన వారు 11 మంది ఉన్నారు. సోమవారం శ్రీ చైతన్య హైస్కూలు నందు ఎస్ఎస్సి పరీక్షా ఫలితాలలో స్టేట్ 4 ర్యాంకు,కందుకూరు ఫస్టు సాధించిన విద్యార్థి ఎండ్లూరి చరణ్ కు ఏర్పాటు చేసిన అభినందన సభకు డైరెక్టర్ సీమా మేడం, ఏజిఎం డాక్టర్ అంజయ్య, ఆర్ఐ అనిల్ కుమార్, కో-ఆర్డినేటర్ శ్రీనివాసులు, ప్రిన్సిపల్ బి.సురేష్, అకడమిక్ డీన్ జి బ్రహ్మయ్య, 10 క్లాస ఇంచార్జ్ లు మోహన్ రావు, శివయ్య, 10 తరగతి బోధించిన ఉపాధ్యాయులు అందరు పాల్గొని అభినందించారు.

## మైనార్టీలకు వ్యతిరేకంగా పనిచేస్తున్న జగన్ రెడ్డి ప్రభుత్వం

### ఎమ్మెల్యే గొట్టిపాటి తనయుడు హర్షవర్ధన్ విమర్శ

సంతమాగులూరు, మేజర్‌న్యూస్ : ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మైనార్టీల అభివృద్ధి నిరోధకుడిగా తయారయ్యాడని మైనార్టీలను వంచించిన జగన్ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపాలని స్థానిక శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ తనయుడు హర్షవర్ధన్ పిలుపునిచ్చారు. మండలంలోని కొమ్మలపాడు గ్రామంలో సోమవారం తన తండ్రి గొట్టిపాటి రవికుమార్ కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు జగన్ రెడ్డి ప్రభుత్వంలో గడిచిన ఐదు సంవత్సరాలలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలపై దాడులు పెరిగాయని ప్రశ్నించే గొంతు కలను నొక్కడమే ఈ ప్రభుత్వం ధ్యేయంగా పెట్టు



కుందని ఆయన విమర్శించారు టిడిపి మేనిఫెస్టోలో ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాల ద్వారా సమాజంలోని అని వర్గాలకు న్యాయం చేసేందుకు టిడిపి జాతీయ అధ్యక్షులు టిడిపి మేనిఫెస్టో ప్రకటించారని ఆయన గుర్తు చేశారు మే 13వ తేదీ జరుగు సార్వత్రిక ఎన్నికలలో అసెంబ్లీ అభ్యర్థిగా గొట్టిపాటి రవికుమార్ ని బాపట్ల పార్లమెంటు టిడిపి అభ్యర్థిగా తేనేటి కృష్ణ ప్రసాద్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు టిడిపి మేనిఫెస్టోలో ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆయన వెంట బాపట్ల పార్లమెంట్ టిడిపి అధికార ప్రతినిధి తేలప్రోలు రమేష్ బాబు బాపట్ల పార్లమెంటు టిడిపిమహిళ కార్యనిర్వాహక కార్యదర్శి నాగు బో తు సుజాత మండల టిడిపి అధ్యక్షులు గాడి పత్రి వెంకటరావు మండలటిడిపిమహిళ అధ్యక్షురాలు కొనికి గోవిందమ్మ మండల టిడిపి సీనియర్ నాయకులు చేవూరి వాసు రెడ్డి ధూపాటి ఏసోబు కరిముల్లా స్థానిక టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## టిడిపికి మద్దతు తెలిపిన కందుకూరు పట్టణ ముస్లీంలు

కందుకూరు, మేజర్‌న్యూస్: కందుకూరు పట్టణంలోని 7,10,16 వార్డులోని ముస్లిం సోదరులు సుభాని మిత్రబృందం ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో వైసీపీని వీడి కందుకూరు నియోజకవర్గ టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి



అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో సుభానీ, ఆరీఫ్, అబ్దుల్ రహీమ్, ఫయాజ్, ఆసిఫ్, సుభాని, నాయబ్ రసూల్, మాలిక్ భాష, రఫీ, మహమూద్, కాలేమా, ఆరిఫ్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో భాషా, రూబి, గౌస్ బాషా, షేక్ మున్నా, భాష వలి, సరిద్ తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు

## ఉగ్ర నామినేషన్‌ని విజయవంతం చేయండి

పామూరు, మేజర్‌న్యూస్: టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహా రెడ్డి కనిగిరిలోని నామినేషన్ వేయు సందర్భంగా జరిగే నామినేషన్ కార్యక్రమానికి నియోజకవర్గ పరిధిలోని గ్రామాల నుంచి భారీగా తరలిరావాలని మెడబలిమి వెంకట్రావు కోరారు. 24న కనిగిరిలోని టిడిపి కార్యాలయం నుంచి నామినేషన్ వేసేందుకు ఆర్డీవో కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి మండలంలోని అన్ని గ్రామాల నుంచి టిడిపి, జనసేన, బీజీపీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు.



## వేములపాడులో బిఎన్ ఎన్నికల ప్రచారం

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని వేములపాడు గ్రామంలో ఎన్నికల ప్రచారంలో సంతనూతలపాడు నియోజకవర్గ ఎన్డీయే కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎన్. విజయ్ కుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ సెక్రటరీ ఆడక స్వాములు, మండల పార్టీ అధ్యక్షులు మద్దినేని



హరిబాబు, గ్రామ పార్టీ అధ్యక్షులు మరెళ్ల శ్రీనివాసరావు, మరెళ్ల రామారావు, వలేటి తిరుపతిస్వామి, శీలం రామారావు, బోయల్లా రంగనాయకులు, పార్లమెంట్ ఎస్సి సెల్ సెక్రటరీ ఆర్.అంకారావు, మండల సెక్రటరీ నరసింహారావు, మండల జనసేన అధ్యక్షులు ముద్రగడ్డ ఫణీంద్ర, మండల ఎస్సి సెల్ అధ్యక్షులు కంకణాల గోపి, అడ్డాగాబొట్టు బుచ్చన్న, బాలకోటయ్య, అనుమల రాజేష్, మాధవ్, కుంచాల రాజు, మండల నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.



## పది ఫలితాల్లో నారాయణ విద్యార్థులు ప్రభంజనం

ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని ధారావారితోటలో ఉన్న నారాయణ ఒలంపియాడ్ స్కూల్ విద్యార్థులు పది ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభను చాటారు. ఒంగోలు నగర స్థాయిలో 590 మార్కులు సాధించి ముందంజలో ఉన్నారు. 100 శాతం ఉత్తీర్ణత, సగటున మార్కులు 547, లెక్కల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు 10 మంది, తెలుగులో ఐదుగురు, సోషల్ ఐదుగురు, సైన్స్‌లో ముగ్గురు విద్యార్థులు సాధించారు. ఈ అభినందన కార్యక్రమంలో ఏజీఎం, కో ఆర్డినేటర్, ప్రిన్సిపల్ వేదవతి, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొని ప్రతిభ కనబర్చిన విద్యార్థినీ, విద్యార్థులను,వారి తల్లిదండ్రులను సత్కరించి బహుమతులు, ప్రశంసా పత్రాలు అందించారు.

## మాగుంట విజయ్ రెడ్డి అకాల మరణానికి శ్రీపతి కుటుంబం సంతాపం

ఒంగోలు, మేజర్‌న్యూస్ : కీర్తిశేషులు మాజీ పార్లమెంట్ సభ్యులు స్వర్గీయ మాగుంట సుబ్బరామి రెడ్డి సతీమణి మాగుంట పార్వతమ్మ దంపతుల తనయుడు మాగుంట విజయ్ రెడ్డిపై మృతి పట్ల శ్రీపతి కుటుంబం దిగ్భ్రాంతిని వ్యక్తం చేసింది. ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీపతి ప్రకాశం, ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీపతి సతీష్, డాక్టర్ శ్రీపతి సురేష్, డాక్టర్ నాపూరి రాంబాబులు సంతాపం తెలిపారు. వారికి ఎప్పుడూ అండగా ఉంటామని శ్రీపతి ప్రకాశం ఒక ప్రకటనలో తెలియజేశారు.

# వైసిపి దుర్మార్గాలన్నీ ప్రజలకు తెలుసు







**జగన్ కు ప్రజలు ఓటుతో వేటు వేయటం ఖాయం**

**చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం**

**ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్**

చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్ని దౌర్జన్యాలు, ఎన్ని అక్రమాలకు పాల్పడిందో ప్రజలందరికీ తెలుసు అని రేపల్లె నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి అనగాని సత్యప్రసాద్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలో కనగాల గ్రామం నుండి ఆరేపల్లి తూర్పు పాలెం వరకు భారీ బైక్ ర్యాలీతో పెద్ద సంఖ్యలు కార్యకర్తలు అభిమానులు పాల్గొని జై అనగాని జై జై అనగాని అంటూ నినాదాలు మధ్య ఎన్నికల ప్రచారాన్ని ఎమ్మెల్యే అనగాని ప్రారంభించారు. మధ్యలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని హారతులు ఇస్తూ సంఘీభావం తెలియచేశారు. అభిమానులు భారీ గజమాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి పథంలో నడవాలంటే చంద్రబాబు నాయుడు వాళ్ళే సాధ్యం అవుతుంది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలనలో అవినీతి అక్రమాలు దౌర్జన్యాలు తప్ప ఈ ఐదు సంవత్సరాలు చేసి ఏమీ లేదు ఆయన అన్నారు. యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో జగన్మోహన్ రెడ్డి విఫలం అయ్యారు. రైతులను అప్పులు పాలు చేసిన ఘనత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కె దక్కుతుంది.

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంటికి పంపటానికి ప్రజలందరూ సిద్ధంగా ఉన్నారు. జగన్ చెప్పి మాయ మాటలు నమ్మిఓటు వేయొద్దు, ఒక్కసారి మీరంతా నమ్మిఓటు వేసినందుకు మన రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారు. అభివృద్ధి అంటే తెలియని వైసీపీ నాయకులు నన్ను విమర్శిస్తున్నారు. అభివృద్ధి అంటే ఏంటో నియోజకవర్గానికి పరిచయం చేసింది తెలుగుదేశంపార్టీనే. కావున జనం అందరూ ఆలోచించి సైకిల్ గుర్తుపై ఓటు వేసి నన్ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన,బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గొట్టిపాటి నామినేషన్..దద్దరిల్లిన దర్శి





**మొదటి పేజీ తరువాయి** వాతావరణంలో డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి నామినేషన్‌కు బయలుదేరారు. అధికార పార్టీ నాయకులు ప్రజలను ఎంతబెదిరించినా లెక్కచేయకుండా నామినేషన్‌లో పాల్గొన్నారు. మద్యం ఇవ్వకుండా అధికార పార్టీ చేసినా ప్రజలు మేము గొట్టిపాటి కుటుంబం మీద ఉన్న ప్రేమతో వచ్చామని తెలిపారు. కురిచేడు రోడ్డులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుంచి తహసీల్దార్ కార్యాలయానికి చేరుకోవడానికి సుమారు నాలుగు గంటలకు పైగానే సమయం పట్టింది. దీన్ని బట్టే ఏ స్థాయిలో ప్రజలు వచ్చారో అర్థమవుతోంది. ముందుగా రాజంపల్లి ఆంజనేయస్వామి దేవాలయంలో పూజలు నిర్వహించారు. రాజంపల్లిలో భారీ గజమాలతో డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, భర్త డాక్టర్ లలిత్ సాగర్‌కు స్వాగతం పలికారు. అనంతరం అక్కడ నుంచి భారీ ర్యాలీతో దర్శికి బయలు దేరారు. సుమారు 50 వేల మందికి పైగానే డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి నామినేషన్‌కు ప్రజలు హాజరయ్యారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకులు, రాష్ట్ర కాపు సంఘం నేత వంగవీటి రాధాక్రిష్ణ, తెలంగాణ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు తిరునాగరి జ్యోత్స్న, మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు, గొట్టిపాటి రవికుమార్, డాక్టర్ కడియాల లలిత్ సాగర్, గొట్టిపాటి భరత్, టిడిపి దర్శి నియోజకవర్గ ఇంచార్జ్ గోరంట్ల రవికుమార్, టిడిపి యువనేత పమిడి రమేష్, ప్రకాశం జిల్లా జనసేన అధ్యక్షులు షేక్ రియాజ్, దర్శి నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, మాజీ జనసేన ఇన్చార్జి బొట్టుకు రమేష్‌బాబు, దర్శి నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ మాడపాకుల శ్రీనివాసరావు, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు తిండి నారాయణరెడ్డి, నియోజకవర్గంలోని అన్ని అనుభంద విభాగాలు, దర్శి నియోజకవర్గ ఐటిడిపి నాయకులు, తెలుగుయువత నాయకులు, టిఎన్ఎస్ఎఫ్ నాయకులు, తెలుగు రైతు నాయకులు, తెలుగు మహిళలు, జనసేన వీరమహిళలు, నియోజకవర్గంలోని అయిదు మండలాల టీడీపీ - జనసేన - బీజేపీ నాయకులు, మహిళలు, కార్యకర్తలు, అభిమానులు భారీ స్థాయిలో పాల్గొన్నారు.













# సాంబన్నకు ఎదురేలేదు

**మొదటి పేజీ తరువాయి** యార్డ్ నుంచి మధ్యాహ్నం ఎమ్మెల్యే ఏలూరి ర్యాలీని ప్రారంభించారు. ఏలూరి నామినేషన్‌కు వేలాది మంది రావడంతో మార్కెట్ యార్డ్ నుంచి బొమ్మల సెంటర్‌కు వెళ్లడానికి రెండు గంటల సమయం పట్టింది. బొమ్మల సెంటర్లో ఎమ్మెల్యే ఏలూరికి జనసైనికులు క్రేన్‌తో గజమాల వేసి స్వాగతం పలికారు. అలాగే నాగులపాలెంలో సాంబన్న అభిమానులు క్రేన్‌తో గజమాలతో ఆహ్వానించారు. ఈ సందర్భంగా భారీగా హాజరైన ప్రజలనుద్దేశించి ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూ పదవులను తాను బాధ్యతగా భావిస్తానని మూడోసారి విజయానికి నామి నేషన్ దాఖలు చేస్తున్నామన్నారు. 2019లో ఒక్క ఛాన్స్ పేరుతో ప్రజలు మోసపోయారని దీని ఫలితంగా రాష్ట్రం 30 సంవత్సరాలు తిరోగమంచిందన్నారు. రాష్ట్ర అభి వృద్ధి కోసమే కూటమి ఏర్పడిందని అపార అనుభవం ఉన్న చంద్రబాబు, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, మన నియోజకవర్గ ఆడపడుచు దగ్గుబాటి పురంధేశ్వరి కలిసి రాష్ట్రాన్ని కాపాడేందుకు కూటమిగా ఏర్పడటం జరిగిందన్నారు. నామినేషన్ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి కుటుంబ సభ్యులు క్యాంప్ కార్యాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి వేద పండితుల ఆశీర్వాదంతో ర్యాలీ ప్రారంభించారు. మార్టూరులోని టిడిపి కార్యాలయం వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి జెండా ఆవిష్కరణ చేశారు. ఎమ్మెల్యే ప్రసంగం అనంతరం ర్యాలీగా తహసీల్దార్ కార్యాలయానికి బయలుదేరారు. అయితే వేలాదిమంది ప్రజల రాకతో ర్యాలీ ముందుకు కదలకపోవడంతో నామినేషన్ టైం దగ్గరపడటంతో ఎమ్మెల్యే ఏలూరి ద్విచక్ర వాహనంపై కార్యాలయానికి బయలు దేరారు. అయితే ఎమ్మెల్యే ద్విచక్ర వాహనం వద్దకు ప్రజల భారీగా రావడంతో ముందుకెళ్లటం కష్టమైపోయింది. దీంతో ద్విచక్రవాహనం దిగి కొంతదూరం నడిచినప్పటికీ సాధ్యం కాలేదు. ముహూర్త సమయానికి జనసేన నియోజకవర్గం ఇంచార్జ్ పెదపూడి విజయ్‌కుమార్ తెలుగుదేశంపార్టీ రాష్ట్ర బీసీసెల్ కార్య నిర్వాహ కార్యదర్శి గుంజి వెంకటరావు, అడ్వకేట్ కొల్లా నరేం దర్లు నామినేషన్ పత్రాలు రిటర్నింగ్ అధికారికి అందజేశారు.

**తెదేపాలో చేరిన కొలలపూడి సర్పంచ్ సతీష్**

పర్చూరు వైసిపికి షాక్‌ల పరంపర కొనసాగుతుంది.



కొలలపూడి సర్పంచ్ మోరప్పాకుల సతీష్ కుమార్‌తో పాటు 9 మంది వార్డు మెంబర్లు తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సమక్షంలో చేరారు. వారికి ఎమ్మెల్యే ఏలూరి తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. వీరితోపాటు గ్రామానికి చెందిన వందలాది మంది వైసీపీ నాయకులు కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. తెలుగుదేశం పార్టీలో చేరిన వారిలో గ్రామ వార్డు మెంబర్లు తాత శివ నాగార్జున, చేబ్రోలు లక్ష్మి, ఎడవల్లి వెంకటస్వామి, అమరేసు నాగమని, గాలి నాగేంద్ర, బొబ్బేపల్లి అంజమ్మ, గాలి మేరీ, బొడ్డు యలమంద, బొడ్డు మోహరావు, వైసిపి నాయకులు తాతా వెంకట్రావు కొమ్మలపాటి సుబ్బారావు,గాలి శ్రీనివాస రావు, ఎడవల్లి నాగార్జున, దాసరి వెంకటనారాయణ, గాలి పోలయ్య, తాత రవిబాబు, చేబ్రోలు హనుమంత రావు, నక్క నాగేశ్వరరావు, గొంతు బుజ్జి, కుందుర్తి సుబ్బారావు, కుంచాల అంజిబాబు, గొర్రెపాటి నాగయ్య, అల్లరి పిచ్చారావు, పరస రామారావు ఎమ్మెల్యే ఏలూరి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు.

## చింతాయపాలెం హైస్కూల్ విద్యార్థులు ప్రభంజనం



కర్లపాలెం,మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం చింతా య పాలెం జడ్పి హైస్కూల్ 10 వ తరగతి పరీక్షా ఫలితా లలో మండల స్థాయిలో విద్యార్థులు అత్యుత్తరు ఫలితా లు సాధించినారు. మొత్తం 66 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయగా వారిలో 51 మంది ఉత్తీర్ణత సాధించి నారు. 40 మంది ప్రథమశ్రేణి , 8 మంది ద్వితియ శ్రేణిలోను, 3 తృతీయ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించినారు. షేక్ రేయాన్ 580 మార్కులు సాధించి మండల స్థాయి ప్రభుత్వ పాఠశాలలో ప్రధముడుగా నిలచినాడు. యేట్ర సిరి 575 మార్కులు సాధించి పాఠశాలలో ద్వితియ స్థానం పొందింది. 7 గురు విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించారని పాఠశాల ప్రదానోపాద్యాయులు టి. వెంకటరాజు తెలిపినారు . (ప్రథము ద్వితియ స్థానా లు పొందిన విదార్ఫులను పాఠశాల ఉపాధ్యాయు లు పి .పుష్పేంద్రరెడ్డి, ఎం. పద్మకుమారి. వి. రాఘ వేంద్రరావు, ఎన్. శ్రీనివాసరావు. జి. లక్ష్మి.కె .శ్రీనివాసరెడ్డి,శేషు, ఎస్ రామచంద్ ,పి రామారావు, జె డెవిడ్, ఎం. గోపి ఐ. వెంకటేశ్వరావు, కమిటి సభ్యులు అభినందించారు.

### బివి సుబ్బయ్య హైస్కూల్ విద్యార్థులు విజయ దుందుభి



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని పేర్ణమిట్ట బీవీ సుబ్బయ్య హైస్కూల్ విద్యార్థులు 2024 మార్చిలో జరిగిన పదో తరగతి పరీక్షా ఫలితాలలో విజయ దుందుభి మోగించారు. గుంటక సాయి సాద్విక 585 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో, పి.భార్గవ్ రెడ్డి 580 మార్కులుతో ద్వితీయ స్థానం సాధించారు. జి.వి సంతోష్ రెడ్డి 574 మార్కులతో మూడో స్థానంలో నిలిచారు. 135 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 334 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. 20 మంది విద్యార్థులు 550 కి పైగా మార్కులు సాధిం చారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బి.కోటిలింగం మాట్లాడుతూ ఈ విజయం మా సంస్థ సమిష్టి కృషి అని కొనియాడారు. ఈ సందర్భంగా అధిక మార్కులు సాధిం చిన విద్యార్థులను ఫలితాలు సాధనకు కృషి చేసిన ఉపా ధ్యాయ సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సెక్రటరీ కరస్పాండెంట్ కోటిలింగం, పాఠశాల హెచ్.ఎం వై.వేణుగోపాల్ రెడ్డి, ఇతర ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

### 55 కుటుంబాలు టీడీపీలో చేరిక



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: పేర్నమిట్ట గ్రామంలో వైసీపీ నుండి వాసేపల్లి వెంకటేశ్వర్లు రెడ్డి, వారి ఆధ్వ ర్యంలో 55 కుటుంబాలు సంతనూతలపాడు నియోజ కవర్గ టీడీపీ జనసేన బీజేపీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎన్.విజయ్ కుమార్ సమక్షంలో టీడీపీలోకి చేరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన సమన్వయకర్త కం దుకూరి బాబు, రాష్ట్ర టీడీపీ సెక్రటరీ ఆడక స్వా ములు, కరిచేటి శ్రీనివాసరావు, ఇవరం గోవింద్, రంప తోటి అంకారావు, ఈదర విష్ణు, పేర్నమిట్ట డివిజన్ టీడీపీ జన సేన నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొ న్నారు.

# కోలాహలంగా వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గణేష్ నామినేషన్





రేపల్లె, మేజర్‌న్యూస్: వైసిపి రేపల్లె నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఈవూరు గణేష్ రెండు సెట్ నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారిని ఆర్డిఓ హేలా షారోన్ కు సోమవారం అందజేశారు. తొలుత డాక్టర్ గణేష్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. రేపల్లె నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి నామినేషన్ పురస్కరించుకొని నియోజకవర్గ నల్లమల నుంచి రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు అభిమానులు నియోజకవర్గ వైయస్సార్ పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ ర్యాలీతో ఎంపీ క్యాంపు కార్యాలయానికి చేరుకొని అక్కడ నుంచి బైక్ ర్యాలీతో ప్రభుత్వ అధికారులు కేటాయించిన ప్రదేశం వరకు భారీ ర్యాలీ నిర్వహించి వైయస్సార్ పార్టీ జగన్మోహన్ రెడ్డికి జేజేలు పలికారు. పట్టణంలోని పురవీధులన్నీ కార్యకర్తలు, అభిమానులతో నిండిపోయాయి. తమ అభిమాన నేతలతో కలిసి నామినేషన్ కేంద్రం వరకు ప్రదర్శనగా వచ్చారు. స్థానిక ఎంపీ క్యాంప్ ఆఫీస్ నుం డి ఆర్డిఓ కార్యాలయం వరకు భారీ ప్రదర్శన నిర్వహి ంచారు. పట్టణ ప్రజలు భారీ గజమాలలతో స్వాగతం పలికారు. ఎర్రటెండలను సైతం లెక్క చేయకుండా ప్రదర్శనలో కార్యకర్తలు పాల్గొన్నారు. ప్రదర్శన ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల పాటు సాగింది. అనంతరం తాలూకా సెంటర్లో జరిగిన భారీ బహిరంగ సభలో వైయస్సార్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఈవూరు గణేష్ మాట్లాడుతూ గ్రామాల్లో సంక్షేమం, అభివృద్ధి జర గాలంటే మళ్లీ జగనన్న ముఖ్యమంత్రి కావాలన్నారు. పేదల సంక్షేమానికి ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. మహిళల ఆర్థికాభివృద్ధికి పెద్ద పీట వేస్తున్నట్లు తెలిపారు. పార్టీలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నట్లు తెలిపారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. అన్ని సంక్షేమ పథకాలు అందించి ప్రజల నమ్మకాన్ని చవిచూసిన ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డికి అనునిత్యం నమ్మించి నట్టేటా ముంచిన వెన్నుపోటు పొడిచే చంద్రబాబునాయుడుకు మధ్య జరుగుతున్న పోటీగా ప్రజలు భావిస్తున్నారని గణేష్ పేర్కొన్నారు. మాట ఇచ్చాడంటే చేసినట్లేనని నమ్మడంతోనే నేడు జరిగిన నామినేషన్ల ప్రక్రియకు ప్రజలు తండో పతండాలుగా వచ్చారని తెలిపారు. జగన్ ప్రభుత్వాన్ని ప్రజలు విశ్వసిస్తుంటే, చంద్రబాబునాయుడు బురదజల్లే ప్రయత్నాలు మొదలు పెట్టారని ఆరోపించారు. నామినేషన్ కార్యక్రమం జయప్రదం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నామని ఇదే ఉత్సాహంతో రానున్న ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజార్టీతో ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను ఎంపీ అభ్యర్థిగా నందిగ%శ్% సురేష్ ను అఖండ మెజార్టీతో గెలిపించాలని గణేష్ కోరారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ప్రభంజనం



తర్లుపాడు, మేజర్‌న్యూస్: ఈఏడాది మార్చిలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన పదవ తరగతి పరీక్షలలో మండల మొత్తం లో 87శాతం ఉత్తీర్ణత సాధించిందని మం డల విద్యాశాఖ అధికారులు దేవరకొండ సుజాత, అచ్యుత సుబ్బారావులు తెలిపా రు. ఈ సందర్భంగా వారు పత్రికలతో మాట్లాడుతూ మండలలోని మీర్జెపేట జిల్లా పరిషత్ ప్రథమ స్థానంలో, తర్లుపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ద్వితీయ స్థానంలో, కలుజువ్వాలపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తృతీయ స్థానంలో, పోతలపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నాలుగో స్థానంలో నిలిచిందన్నారు. తర్లుపాడు మండలంలో మొత్తం 387 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు రాయగా 337 మంది విద్యార్థులు ఉత్తీర్ణులు అయ్యారన్నారు. అందులో మీర్జెపేట జడ్పీ ఉన్నతపాఠశాలకు చెందిన విద్యార్థిని పీర్ల హసీనా 567 మార్కులతో మండలంలో ప్రథమ స్థానంలో, తర్లుపాడు జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని నక్కా హర్ష 566 మార్కులతో మండలంలో ద్వితీయ స్థానంలో, కలజువ్వలపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చెందిన హేమ వర్షిని 563మార్కులతో తృతీయ స్థానంలో, పోతలపాడు జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని డి.సమీరా 520 మార్కులతో నాలుగో స్థానం పొందారు. తర్లుపాడు జడ్పీ ఉన్నత పాఠశాలలో 71 మందికి 70మంది, చెన్నారెడ్డిపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో 21మందికి 19 మంది, తుమ్మలచెరువు జడ్పీ ఉన్నత పాఠశాలలో 53 మందికి 44 మంది, మీర్జెపేట జడ్పీ ఉన్నత పాఠశాలలో 47 మందికి 41 మంది, పోతలపాడు జడ్పీ ఉన్నత పాఠశాలలో 56 మందికి 51మంది, కలుజువ్వలపాడు జడ్పీ ఉన్నత పాఠశాలలో 60మందికి 53మంది, తాడివారిపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో 25మందికి 17మంది, లూథరన్ ఉన్నతపాఠశాలలో 18మందికి 15మంది, కాస్తూరి బా పాఠశాలలో 36 మందికి 33మంది ఉత్తీర్ణత సాధించారు.

## వైసీపీ రాష్ట్ర కార్యదర్శిగా శివప్రసాద్ రెడ్డి



చుం డూరు (భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్య దర్శిగా చుండూరు మండలానికి చెందిన కొండ శివప్రసాద్ రెడ్డి నియమి తులయ్యారు. రాష్ట్ర పార్టీ కార్యాలయం నూతనంగా పార్టీ పదవులు పంపిణీలో భాగంగా సోమవారం కొండ శివప్రసాద్ రెడ్డి ని రాష్ట్రపార్టీ కార్యదర్శి గా నియమించినట్లు పేర్కొన్నారు.ఈసందర్భంగా శివప్రసాద్ రెడ్డి తన నియామకానికి సిఫార్సు చేసిన పార్టీ నాయకులు రాజ్యసభ సభ్యులు అయోధ్య రామిరెడ్డి,మోపిదేవి వెంకటరమణ,వేమూరు వైసిపి ఇన్చార్జి వరికూటి అశోక్ బాబులకు కృతజ్ఞతలు తెలియజేశారు.తనపై ఉంచిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తూ రానున్న ఎన్నికల్లో పార్టీ విజయానికి శాయశక్తుల కృషి చేస్తానని పేర్కొన్నారు.శివ ప్రసాద్ రెడ్డి రాష్ట్ర కార్యదర్శిగా నియమితులవటం పట్ల వేమూరు నియోజకవర్గంలోని పార్టీ నాయకులు అభినందనలు తెలియజేశారు.

## నగరం మండలం టాపర్‌గా బాలయేసు ఇంగ్లీషు మీడియం హైస్కూలు







నగరం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన నగరం బాల యేసు ఇంగ్లిషు మీడియం హైస్కూలు (అన్‌ఎయిడెడ్)లో విద్యనభ్యసిస్తున్న కారంకి తనూజ 591 మార్కులు పొంది మండలంలో టాపర్‌గా నిలిచారు. మండలంలోని ఉల్లిపా లెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి పి. జ్యోతిరా సాయి 588 మార్కులు, పెద్దవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి ఎం. రమ్య 558లు సాధించారు. మండ లంలోని ఎయిడెడ్, ప్రభుత్వ పాఠశాలల్లో విద్య నభ్యసిస్తున్న 10వ తరగతి విద్యార్థులు 222 మందిలో 190 మంది ఉత్తీర్ణత సాధించారని మండల విద్యాశాఖాధికారి కొలసాని హరిబాబు తెలిపారు. పెద్దవరం, పెదపల్లి గొల్లపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో నూరు శాతం ఉత్తీర్ణత సాధించగా, మంత్రిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అతి తక్కువగా 64 శాతం ఉత్తీర్ణతతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. మిగిలిన పాఠశాలల్లో 80 శాతం పైబడి ఉత్తీర్ణత పొందారు.

# అహంకారానికి ఆత్మగౌరవానికి మధ్య పోరు..

బాపట్ల, మేజర్‌న్యూస్: జై భీమ్ రావు భారత్ పార్టీ తరుపున మాజీ న్యాయమూర్తి జై భీమ్ భారత్ పార్టీ అధినేత జడ శ్రావణ్ కుమార్ ఆదేశాల మేరకు సోమవారం బాపట్ల నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థిగా బడుగు భరత్.. బాపట్ల పార్లమెంట్ అభ్యర్థిగా పర్రె కోటయ్య నామినేషన్ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది..తొలుత పట్టణంలోని రైల్వేస్టేషన్ వద్ద గల బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి నివాళు లర్పించారు. అనంతరం భారీ ర్యాలీగా గడియార స్థంభం సెంటర్..పాత బస్టాండ్ సెంటర్ మీదుగా స్థానిక ఎమ్మార్వో కార్యాలయం వద్దకు చేరుకొని బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా బడుగు భరత్ నామినేషన్ వేయటం జరిగింది..అనంతరం చీలు రోడ్డు సెంటర్ మీదుగా కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి బాపట్ల పార్లమెంట్ అభ్యర్థిగా పర్రె కోటయ్య నామినేషన్ వేయటం జరిగింది. ఈసందర్భంగా బాపట్ల ఎమ్మెల్యే అభ్యర్థి బడుగు భరత్ మాట్లాడుతూబీ గత ఐదేళ్లలో జగన్ రెడ్డి ఒక్క అడుగు రోడ్డేసిన పాపాన పోలేదన్నారు. తాగునీరు, సాగునీరు కూడా ఇవ్వలేని దిక్కుమాలిన ముఖ్యమంత్రి రాష్ట్రంలో ఉండడం మన దౌర్భాగ్యమన్నారు. టీచర్లను నియ మించి చదువు నేర్పితే.. జగన్ రెడ్డి టీచర్లను మద్యం షాపుల ముందు నిలబెట్టాడు. విద్యా వ్యవస్థను నాశనం చేశాడు. మద్య నిషేధం పేరుతో మహిళల ఓట్లు వేయించుకుని మద్యాన్ని తాకట్టు పెట్టిన దిక్కుమాలిన వ్యక్తి మన ముఖ్యమంత్రి జగన్ రెడ్డి. ఇలాంటి దుర్మార్గ, దగాకోరు పాలనను అంతమొందిం చడమే లక్ష్యంగా జరిగే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఓటు వేయాలన్నారు. ఓటు వేసే క్షణం ముందైనా.. తమ భవి ష్యత్తు కోసం, తమ బిడ్డల భవిష్యత్తు కోసం ఆలోచించి ఓటు వేయాలని సూచించారు. రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాలు ఎక్కువ శాతం ఉన్న, రాజ్యా ధికారం మన చేతులో లేకపోవడం ఎంతో బాధాకర మని అన్నా రు. అగ్రకులం వారు రాజ్యమేలుతుంటే మనం వారి పల్లకి మోయటం తప్ప మనం వారిని అందలం ఎక్కిం చి అన్యాయం జరిగిందంటే ఎలా అని ప్రశ్నించారు.



మన వర్గానికి న్యాయం జరగాలంటే జై భీమ్ భారత్ పార్టీ రాష్ట్రంలో అధికారం చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. బాపట్ల నియోజ కవర్గం లో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉందని అంతా అవినీతి ఆరో పణ తప్ప నియోజకవర్గంలో అభివృద్ధి శూన్యమని తెలి పారు. నియోజకవర్గంలో 75% మన బలహీన వర్గాల వారు ఉంటే 25% అగ్రకులం వారు ఉన్నార ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా అధ్యక్షులు,రేపల్లె నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి దోవ రమేష్ రాంజీ లు,తదితరులు పాల్గొన్నారు..

### పదవ తరగతి పరీక్షల్లో జిల్లా ప్రథమ ర్యాంక్ సాధించిన
## గీతాంజలి హై స్కూల్ విద్యార్థి ఐమాన్



పొదిలి ,మేజర్ న్యూస్ : సోమవారం విడుదల చేసిన పదవ తరగతి ఫలితాలలో గీతాంజలి హై స్కూల్ చెందిన షేక్ ఐమాన్ జిల్లాలో మొదటి స్థానాన్ని,స్టేట్లో నాల్గవ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. అతనితోపాటు పలువురు విద్యార్థులు విజయకేతనం ఎగరవేశారు. పట్టణానికి చెందిన షేక్ ఐమాన్ 600 మార్పులకు గాను 595 మార్కులు, షేక్ ముఫాసిరిన్ 587




,ఆర్. సాయి చరణ్ 587 మార్కులు సాధించారు. పరీక్షకు హాజరైన 140 మందిలో 54 మంది విద్యార్థులు 500 కి పైగా మార్కులు సాధించారు. నూరు శాతం ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు గీతాంజలి పాఠశాల చైర్ పర్సన్ కే భాగ్యలక్ష్మి, కరస్పాండెంట్ అండ్ సెక్రటరీ కే అలేఖ్య, డైరెక్టర్లు దుర్గ ప్రసాద్, కే ప్రజ్వల, ప్రిన్సిపల్ ఎం ప్రశాంతి, అధ్యాపక బృందం ప్రత్యేకంగా అభినందించారు.

### టిడిపి తీర్థం పుచ్చుకున్న వైకాపా సీనియర్ నాయకుడు
## సన్నమూరు నేరెళ్ల ఏడుకొండలు

మర్రిపూడి ,మేజర్ న్యూస్ :మండలంలోని వల్లాయపాలెం గ్రామంలో సోమవారం కొండేపి శాసనసభ్యులు డాక్టర్ డోల బాల విరాంజనే యస్వామి సమక్షంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆర్యవైశ్య సీనియర్ నాయకులు సన్నమూరు నేరెళ్ల ఏడుకొండలు తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలో చేరిన నేరెళ్ల ఏడు



కొండలు ను డోల బాల వీరాంజనేయ స్వామి తెలుగు దేశం పార్టీ కండవా కప్పి పార్టీ లోకి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ చేరెడ్డి నర్సారెడ్డి మాజీ జెడ్పిటిసి తుల్లూరి నరసింహారావు ,పార్టీ సీనియర్ నాయకులు ఎర్రమోతు శ్రీనివాసులు ,రేగుల వీరనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఆక్స్‌ఫర్డ్ హై స్కూల్ విద్యార్థుల విజయకేతనం



పొదిలి, మేజర్ న్యూస్ : సోమవారం విడుదల చేసిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో ఆక్స్ ఫర్డ్ విద్యార్థులు విజయ కేతనం ఎగురవేశారు. ఆకుమల్ల కాశిఈశ్వరి 600 మార్కులకు 581,కొత్తపులి రుషిత, 579,బండారు గోపి చంద్ 578 మార్కులు సాధించారు.మొత్తం 77 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 31 మంది విద్యార్థులకు 500 లకు పైగా మార్కులు సాధించారు.100 శాతం ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు కరస్పాండెంట్ కే భాగ్యలక్ష్మి , డైరెక్టర్ ఏ అంజిరెడ్డి , ప్రిన్సిపల్ నరసితరావు, అధ్యాపక బృందం ప్రత్యేకంగా అభినందించారు.

## ఆల్ఫా హై స్కూల్ విద్యార్థుల విజయకేతనం



పొదిలి, మేజర్ న్యూస్ : సోమవారం విడుల చేసిన పదవ తరగతి ఫలితాలలో ఆల్ఫా హై స్కూల్ విద్యార్థులు విజయ కేతనం ఎగురవేశారు. పాఠశాలకు చెందిన షేక్ ఇస్మత్ 600 మార్కులకు 589,షేక్ అక్రమ్ 588, దొనపాటి కోమల 585 మార్కులు సాధించారు. పరీక్షకు హాజరైన 60 మందిలో 33 మంది 500 కి పైగా మార్కులు సాధించారు. 100 శాతం ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను ఆల్ఫా ప్రిన్సిపల్ కిస్కిల్లా, రాజశేఖర్ రెడ్డి, అధ్యాపక బృందం ప్రత్యేకంగా అభినందించారు.

# 50 కుటుంబాలు టిడిపిలో చేరిక

చీమకుర్తి, మేజర్‌న్యూస్: మే 13వ తేదీన జరిగే సార్వత్రిక ఎన్నికల సందర్భంగా చీమకుర్తి మండలం గోనుగుంట గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా శంఖారావం బాబు సూపర్ సిక్స్ కార్యక్రమంలో పాల్గొని ఇంటి ఇంటికి వెళ్లి టీడీపీ మ్యానిపెస్ట్ పధకాల గురించి వివరిస్తూ సైకిల్ గుర్తు పై ఓటు వేసి విజయ్ కుమార్‌ని ఆశీర్వాదించాలని ప్రార్థించారు. వైసీపీ మండల ఎస్సీ సెల్ నాయకులు బండ్ల కొండలు, కాపు నాయకుడు పాలడుగు శ్రీనివాసరావు, వైసీపీ నుండి సంతనూతలపాడు నియోజకవర్గ టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి పార్టీల ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎన్. విజయ్ కుమార్ సమక్షంలో టీడీపీలో చేరారు. 50 కుటుంబాలకు టీడీపీ, జనసేన కండువా వేసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ జనసేన పార్టీల అధ్యక్షులు గొట్టిపాటి రాఘవరావు, పల్లపు శివ, టౌన్ పార్టీ అధ్యక్షులు గొల్లపూడి సుబ్బారావు, తాతినేని రాము, సర్పంచ్ సాధు మోహన్ రావు, గ్రామ పార్టీ వేంప్రాల ఆంజనేయులు, రాయపాటి రాంబాబు, గుడిపూడి ప్రసాద్, క్లస్టర్ ఇంచార్జి, పుట్టా బ్రహ్మయ్య, మలినేని ప్రసాద్, వినోద్, రామకృష్ణ, గొట్టిపాటి శ్రీను, జనసేన జిల్లా కోఆర్డినేటర్ యాదాల కోటేశ్వరరావు, పార్లమెంట్ దరిమడుగు నాగరాజు, ముత్యాల సురేష్, మండల తెలుగు యువత అధ్యక్షులు కూనంనేని లోకేష్, సుంకర మురళి, పార్లమెంట్ రైతు సెక్రటరీ నరసయ్య, తోట సుధాకర్, మయాళ్ళ వెంకట్రావు,





బొడ్డు రామారావు, బ్రహ్మాజీ, శ్యాముల్, మండల జనసేన సెక్రటరీ మద్దిశెట్టి తిరుమల, జనసేన గ్రామ పార్టీ అధ్యక్షులు సాధు నారాయణ, ఉపాధ్యక్షులు శ్రీనివాసరావు, సాధన బాబురావు, శ్రీనాథ్, కాశి, గ్రామ నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## సమాజ సేవ కోసం ప్రతి వ్యక్తి పునరంకితం కావాలి
### - రిటైర్డ్ ఎస్పీ రాజశిఖామణి

అద్దంకి, మేజర్‌న్యూస్: సమాజ సేవ కోసం నేడు ప్రతి వ్యక్తి కుమార్ అంకితం కావాలని ఎస్పి రాజ శిఖామణి అన్నారు. ఒంగోలులో గుర్రం వారి వీధిలోని కోదండ రామస్వామి దేవాలయంలో జరిగిన జేసీ అలుమిని క్లబ్ ఆధ్వర్యంలో ఉగాది పురస్కారాల సభ సోమవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శిఖామణి హాజరైనారు. సభకు జేఏసీ చైర్మన్ నందకుమార్ అధ్యక్షత వహించారు. జె సి ఐ వంటి సంస్థలు సేవారంగంలో తమ లక్ష్యాల సాధన కోసం విశేషంగా పనిచేస్తున్నాయని ప్రశంసించారు. వివిధ రంగాలలో అత్యున్నతమైన సేవలు అందించిన వారిని సన్మానించడం ద్వారా ఆయా రంగాలను మనం గౌరవించినట్లే అవుతుందని అన్నారు. జెసిఐ ఇండియా పూర్వపు అధ్యక్షులు నైనాల రామకృష్ణ ప్రసంగిస్తూ సమాజ సేవ చేయాలంటే గొప్ప సంకల్పం అవసరమని మానవ సంబంధాలు నైతిక విలువలు తరిగిపోతున్న సమయంలో



ఇలాంటి సంస్థలతో పాటు విజ్ఞానవంతులు, మేధావులు సమాజ సేవలో ప్రముఖ పాత్ర పోషించాలన్నారు. ప్రముఖ గణిత శాస్త్ర ఉపన్యాసకులు మట్టా వెంకటేశ్వరరావు, సనాతన ధర్మ ప్రతినిధి వి ఎస్ గోపాలచార్యులు, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి, విశ్రాంత తెలుగు పండితులు భువనగిరి పురుషోత్తం, సమాజ సేవకులు చలువాది నాగేశ్వరరావు లను జేఏసీ పక్షాన ముఖ్య అతిథులుగా హాజరైన రాజశిఖామణి, నైనాల రామకృష్ణ, దాసరి కృష్ణారావు, ఆలపాటి విష్ణువర్ధన్ రావు ఉగాది పురస్కారాలతో ఘనంగా సత్కరించారు.

## రాడికల్ పార్ట్ ఆఫ్ ఇండియా తరపున నామినేషన్ వేసిన రాంబాబు



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: సంతనూతలపాడు నియోజకవర్గానికి సంబంధించి రాడికల్ పార్టీ ఆఫ్ ఇండియా పార్టీ తరపున ఎమ్మెల్యే అభ్యర్థిగా చావాబత్తిన రాంబాబు నామినేషన్ వేశారు. సోమవారం చీమ కుర్తిలోని ఆర్వో ఆఫీస్ కార్యాల యంలో తన నామినేషన్ పత్రాన్ని రిటర్నింగ్ అధికారికి అందజేశారు. అభ్యర్థి రాంబాబు వెంట నాయకులు బి.దశరథం, బాలాజీ, సిహెచ్ తులసి, బి.శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటి మన కందుల ప్రచారం: విగ్నేష్ రెడ్డి

పొదిలి రూరల్ మేజర్ న్యూస్ : గోగినేనిపాలెం గ్రామంలో ఇంటింటికి మన కందుల ఎన్నికల ప్రచార కార్యక్రమంలో మార్కా పురం టిడిపి అభ్యర్థి కందుల నారాయణరెడ్డి తనయుడు విగ్నేశ్వర్ రెడ్డి సోమవారం నిర్వహించారు. ఒంగోలు అభ్యర్థిగా మాగుంట శ్రీనివాస్ రెడ్డి మార్కాపురం అభ్యర్థిగా



కందుల నారాయణరెడ్డిని గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల ,పట్టణ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 10వ తరగతి ఫలితాల్లో శ్రీసాయి హైస్కూల్ విద్యార్థుల ప్రభంజనం

ఉలవపాడు, మేజర్‌న్యూస్: 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో 596 మార్కులు సాధించి మండల స్థాయిలో శ్రీసాయి హైస్కూల్ ప్రథమ స్థానంలో నిలిచిందని శ్రీ సాయి హైస్కూల్ కరస్పాండెంట్ కేశవరపుశేషమ్మ సోమవారం



తెలిపారు. భీమవరం గ్రామానికి చెందిన తల్లి శెట్టి హేమ 596/600 మార్కులు, కరేడు పంచాయతీలోని టెంకాయ చెట్లపాలెంకు చెందిన శ్రీరూప 593మార్కులతో ద్వితీయ స్థానం సాధించి రాష్ట్రస్థాయిలో గుర్తింపు తీసుకొని వచ్చారని, 27 మంది విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించారని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ మాట్లాడుతూ 10వ తరగతి పరీక్ష ఫలితాలు అంటే గుర్తుకొచ్చేది శ్రీ సాయి హైస్కూలేనని, మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు. తల్లిదండ్రులు మా విద్యా సంస్థ మీద పెట్టుకున్న నమ్మకానికి తగిన ఫలితాలను ప్రతి ఏడాది అందిస్తున్నామని ఆమె తెలిపారు.

## గొట్టిపాటి లక్ష్మి నామినేషన్‌కి భారీగా తరలిన పసుపు దండు

తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని పలు గ్రామాలనుంచి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు మండలంలోని గ్రామాల నుంచి దర్శి నియోజకవర్గ కూ టమి అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి నామినేషన్ కార్యక్రమానికి భారీగా తెలుగుదేశం పార్టీ శ్రేణులు జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలి వెళ్లారు. పార్టీ అధ్యక్షుడు



ఓబుల్ రెడ్డి జనసేన పార్టీ సమన్వయకర్త ఎర్రంశెట్టి చిరంజీవి, కూట్టాల ప్రసాద్, పార్లమెంటు కార్యవర్గ సభ్యులు మానం రమేష్ బాబు, శాగం కొండారెడ్డి, వి.సుబ్బయ్య, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి గొల్లపూడి వేణు బాబు, దర్శి నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆర్. పరిశుద్ధ రావు, దర్శి నియోజకవర్గం మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ మీరా మొహిద్దీన్, జనసేన నాయకులు తోట కృష్ణ, తూము రవి, టీడిపి సీనియర్



నాయకులు కైపు రామకోటి రెడ్డి, ఐ.శ్రీనివాస్ రెడ్డి, కే.రామ లక్ష్మయ్య, గోపిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, తెలుగు యువత వై.సుధాకర్ రెడ్డి, వై.శ్రీనివాస్ రెడ్డి, పుట్టా నరసింహారావు, జాస్తి గిరిబాబు, డాని కిశోర్, బద్దుల శ్రీను, గూడ పుల్లారెడ్డి, సానే సురేష్, తోట అయ్యప్ప, అశోక్, గోపి, ఏం సుజాత తదితరులు నామినేషన్ కార్యక్రమానికి వెళ్లారు.

# వైసీపీ విధానాల వల్లే టిడిపిలోకి వలసలు

- టిడిపి తీర్థం పుచ్చుకున్న బోడవాడ వైసీపీ కార్యకర్తలు
- 20 కుటుంబాలు వైసీపీ వీడి టిడిపిలో చేరిక
- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన పువ్వాడి, కోటపాటి



పామూరు, మేజర్‌న్యూస్: వైసీపీ ప్రభుత్వ విధానాలు నచ్చక ఎంతోమంది ఆ పార్టీ కార్యకర్తలు టిడిపి వైపు వలసలు వస్తున్నారని టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోటపాటి జనార్ధన రావు అన్నారు. కోటపాటి జనార్ధన రావు ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని బొట్లగూడూరు గ్రామంలోని కోటపాటి జనార్దన్ రావు నివాసం వద్ద బోడవాడ గ్రామానికి చెందిన 20 కుటుంబాలు వైసీపీ వీడి టిడిపిలో చేరారు. వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బోడవాడ గ్రామంలో చేరిన 20 కుటుంబాలు వైసీపీ రాక్షస పాలన పద్ధతి నచ్చక తెలుగుదేశం పార్టీలోకి వచ్చారన్నారు. రాష్ట్రం అభివృద్ధిలో పరుగులు పెట్టాలంటే విజన్ కలిగిన నేత నారా చంద్రబాబు ముఖ్యమంత్రిగా కావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. గ్రామాల్లో ప్రతి ఒక్కరు సమిష్టిగా కలిసి రానున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించేందుకు ప్రతి ఒక్కరూ సిద్ధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీ నరసాపురం ఎంపీటీసీ సభ్యులు బొల్లా నరసింహారావు, టిడిపి నేతలు యారవ శ్రీనివాసులు,గుంటుపల్లి దశరథ రాములు, మార్నేని రామకృష్ణ, పువ్వాడి రామారావు,యిర్రి కోటిరెడ్డి, గుర్రం వెంకటేశ్వర్లు, మోరుబోయిన హుస్సేన్ రావు యాదవ్, దారపనేని కొండబాబు,గద్దె గంగయ్య చౌదరి, కోటపాటి నరసింహారావు, కమ్మ బాలకృష్ణ, దొడ్డ కోటిలింగం, దేవరపు మాల్యాద్రి, రమణయ్య, ఎర్రగొర్ల రమేష్, కోటపాటి రాజా, గుర్రాల నాగేశ్వరరావు, కోట చిన్న వెంకటేశ్వర్లు, దండిబోయిన మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో 10వ తరగతి పరీక్షల్లో 87.80శాతం ఉత్తీర్ణత

ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో 526 మంది విద్యార్థులకు 459 మంది విద్యార్థులు 87.80శాతం ఉత్తీర్ణత సాధించినట్లు మండల విద్యా శాఖాధి కారులు ఎం.వి.వి ప్రసాద్ రావు, పి.వి.రమణయ్యలు సోమవారం తెలిపారు. ఉలవపాడుకు చెందిన సెయింట్ జోసెఫ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలకు చెందిన విద్యార్థులు మండల స్థాయిలో 100శాతం ఉత్తీర్ణత సాధించారు. జడ్.పి.హెచ్.ఎస్ చాకిచర్ల, జడ్.పి.హెచ్.ఎస్ భీమవరం, కే.జీ.బీ.వీ కరేడు 97శాతం, ఏ.పీ.టి.డబ్ల్యూ.ఆర్.ఎస్ బాలికల ఉన్నత పాఠశాల కరేడు, శ్రీ సాయి ఉన్నత పాఠశాల ఉలవపాడు 96శాతం, ఆదర్శ పాఠశాల వీరేపల్లి 94శాతం, జడ్పీ హెచ్ఎస్ రామాయపట్నం 92శాతం, ఏ.పీ.టీ.డబ్ల్యూ. ఆర్.ఎస్ బాలుర ఉన్నత పాఠశాల కరేడు 91శాతం, జడ్పీ హెచ్ఎస్ పెద్ద పట్టపు పాలెం 81శాతం జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాల కరేడు79, స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల 75శాతం, అలాగే మండలంలో 596 మార్కులతో శ్రీ సాయి హైస్కూల్ ప్రథమ స్థానం, 590 మార్కులతో సెయింట్ జోసెఫ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ద్వితీయ స్థానం, 587 మార్కులతో ఆదర్శ పాఠశాల వీరేపల్లి తృతీయ స్థానం సాధించినట్లు విద్యాశాఖాధికారులు తెలిపారు. మంచి మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు విద్యాశాఖాధికారులు అభినందనలు తెలిపారు.

## బిఎన్ సమక్షంలో 20 కుటుంబాలు టిడిపిలోకి చేరిక



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని ఎనికపాడు గ్రామంలో వైసీపీ నుండి సంతనూతలపాడు నియోజ కవర్గ టీడీపీ జనసేన బిజెపి ఉమ్మడి పార్టీల ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎన్.విజయ్ కుమార్ సమక్షంలో టీడీపీలోకి ప్రసాద్ చేరారు. 20 కుటుంబాలకు టీడీపీ కండువా వేసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మద్దినేని హరిబాబు, బాపట్ల పార్లమెంట్ ఎస్సి సెల్ ప్రధాన కార్యదర్శి రంపతోటి అంకారావు, విక్రమ్ కోటయ్య, బి.వెంకటేశ్వర్లు, రాఘవ, గణేష్, చిన్న రాఘవ, వై.శ్రీనివాసరావు, నారాయణ, కోతి కోటేశ్వరరావు, జి.శ్రీను, నల్లూరు బుచ్చయ్య, మండల నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఐదు నామినేషన్ పత్రాలు ఆర్ఓకి అందచేత





గిద్దలూరు, మేజర్‌న్యూస్: 112 - గిద్దలూరు అసెంబ్లీ నియోజక వర్గం, గిద్దలూరు ఎన్నికల అధికారి ఆఫీస్ నందు సోమవారం ఇండిపెండెంట్ అభ్యర్థిగా వీరమారెడ్డి ఉష రాణి ఒక సెట్ నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. 112 - గిద్దలూరు అసెంబ్లీ నియోజక వర్గం, గిద్దలూరు ఎన్నికల అధికారి ఆఫీస్ నందు ఇండిపెండెంట్ అభ్యర్థిగా పర్శినేని వెంకటేశ్వర్లు ఒక సెట్ నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. 112 - గిద్దలూరు అసెంబ్లీ నియోజక వర్గం, గిద్దలూరు ఎన్నికల అధికారి ఆఫీస్ నందు ఇండిపెండెంట్ అభ్యర్థిగా వరికుంట్ల ప్రసాద్ ఒక సెట్ నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. 112 -గిద్దలూరు అసెంబ్లీ నియోజక వర్గం, గిద్దలూరు ఎన్నికల అధికారి ఆఫీస్ నందు టీడీపీ అభ్యర్థి గా ముత్తుముల పుష్పలీల ఒక సెట్ నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. 112-గిద్దలూరు అసెంబ్లీ నియోజక వర్గం, గిద్దలూరు ఎన్నికల అధికారి ఆఫీస్ నందు ఇండిపెండెంట్ అభ్యర్థిగా బట్టపోతుల ఓబులేష్ ఒక సెట్ నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు.

## టిడిపి తీర్థం పుచ్చుకున్న 50 కుటుంబాలు



పొదిలి,మేజర్ న్యూస్ : పొదిలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్ ఆధ్వర్యంలో మార్కాపురం నియోజకవర్గ టిడిపి ఉమ్మడి అభ్యర్థి కందుల నారాయణరెడ్డి, పట్టణ కన్వీనర్ ముల్లా కుద్దూస్ సమక్షంలో పొదిలి పంచాయతీ మాజీ ఉప సర్పంచ్ షేక్ జిలాని తో పాటు మరో 50 కుటుం బాలు వైసీపీ వీడీ తెలుగుదేశం పార్టీలో చేరారు. వారందరికీ కందుల నారాయణరెడ్డి. గునుపూడి భాస్కర్ లు పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు.ఈ సందర్భంగా కందుల నారాయణరెడ్డి. గునుపూడి భాస్కర్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో ప్రతి ఒక్కరికి సముచిత న్యాయం జరుగుతుం దన్నారు. త్వరలో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయానికి అందరూ కలిసికట్టుగా కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఒంగోలు పార్లమెంట్ ఉమ్మడి అభ్యర్థి మాగుంట శ్రీనివాస్ రెడ్డి. మార్కాపురం నియోజవర్గ ఉమ్మడి అభ్యర్థి కందులనారాయణరెడ్డి లను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని గునుపూడి భాస్కర్ కోరారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 45 కుటుంబాలు టిడిపిలో చేరిక



కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి నియోజకవర్గంలో వలసల పర్వం కొనసాగుతున్నది. మండలం వీరరామాపురం గ్రామానికి చెందిన 15 కుటుంబాలు, కనిగిరి పట్టణం 1వ వార్డులో కేశవ ఆధ్వర్యంలో 30 కుటుంబాలు వైసీపి వీడి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సమక్షంలో టీడీపీలో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సంద ర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యమని అన్నారు. వైసీపి పాలనలో అరాచకాలు అక్రమాలు తప్పా అభివృద్ధి జరగలేదన్నారు. వైసీపి రాక్షస పాలన భరించలేక టిడిపిలో చేరుతున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి జరగాలంటే చంద్రబాబు సీఎం కావాల్సిన అవసరం ఉందన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి తనను, ఎంపీ మాగుంటను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపి నాయకులు తమ్మనేని శ్రీనివాసులురెడ్డి, షేక్ ఫిరోజ్, వివిఆర్ మనోహరరావు తదితరులు ఉన్నారు.

# వి.బైలులో టిడిపి సూపర్ సిక్స్ పథకాలపై ప్రచారం



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో టిడిపి అధినేత చంద్రబాబునాయుడు నాయకత్వంలో టీడీపీ ఉమ్మడి ప్రభుత్వంతో అన్నివర్గాల ప్రజలకు ఆర్థికసంక్షేమం రాష్ట్రాభివృద్ధి జరుగుతుందని టిడిపి ఉమ్మడి అభ్యర్థులను గెలిపించాలని మండల తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు అన్నారు. టీడీపీ అధిష్ఠానం పిలువుమేరకు ప్రజాసంక్షేమ ఆర్థికాభివృద్ధికి ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలపై మండల టిడిపి అధ్యక్షుడు బొమ్మనబోయిన వెంగయ్య, ప్రధానకార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి మండలంలోని వి.బైలు గ్రామంలో ఉమ్మడి నాయకులు విస్తృత ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామంలో టిడిపి జనసేన బిజెపి నాయకులు ఇంటింటికి తిరిగి సూపర్ సిక్స్ పథకాలైన తల్లికి వందనం, సంవత్సరానికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, రైతులకు ఆర్థికసాయం, ప్రతిమహిళకు నెలకు 15వందలు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, నిరుద్యోగ యువతకు నెలకు 3వేలు నిరుద్యోగభృతి ఉద్యోగవకాశాలు ఇవ్వనున్నట్లు అదేవిధంగా వివిధ వర్గాల ప్రజల ఆర్థిక సంక్షేమాభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరుచేసి ఆర్థికంగా అభివృద్ధి చేయనున్నట్లు రాష్ట్రంలో రామరాజ్యం స్థాపనకు ప్రధానమంత్రి నరేంద్రమోడీ, టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు,జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ఉమ్మడి ప్రభుత్వం ఏర్పడటానికి టీడీపీ యంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఆశీర్వదించి భారీ మెజారిటీతో గెలిపించాలని రాష్ట్రంలో అవినీతి దోపిడీ అరాచక మాఫియాల వైసీపీ ప్రభుత్వానికీ చరమగీతం పాడాలని ప్రజాసంక్షేమం రాష్ట్రాభివృద్ధి టీడీపీ, జనసేన, బిజెపి ఉమ్మడి ప్రభుత్వంతో సాధ్యమని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు బొమ్మనబోయిన వెంగయ్య, ప్రధానకార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు, మండల తెలుగుయువత అధ్యక్షుడు బత్తుల రమణయ్య(వెంకీ), క్లస్టర్ ఇంచార్జి యన్.సి.మాలకొండయ్య, కామనబోయిన వెంకటస్వామి(సర్పంచ్ )సారె వెంకటసుబ్బయ్య, దొర తిరపతయ్య, డి.రంగస్వామి, బొబ్బూరి కేశవయ్య, వై.నారాయణరెడ్డి, బత్తుల వెంకటాద్రి, కె.ప్రసాద్, సమ్మన తిరపతయ్య, పలువురు నాయకులు కార్యకర్తలు, పాల్గొన్నారు.

## ఇంటూరి నామినేషన్‌కు ఎమ్మార్పీఎస్ మద్దతు



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మంగళవారం జరగబోయే ఇంటూరి నాగేశ్వరరావు నామినేషన్‌కి మద్దతిస్తున్నట్లు ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు నరసింగరావు మాదిగ, ఎం.ఎస్.పి రాష్ట్ర నాయకులు వర్ల దేవదాసు మాదిగ, ఎం.ఎస్.పి జిల్లా నాయ కులు ముత్తు మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా కో కన్వీనర్ కిట్టు మాదిగలు సోమ వారం తెలిపారు. కరే డు గ్రామంలో ప్రచా రం చేస్తున్న నేపథ్యంలో మందకృష్ణ మాదిగ బలపరుస్తున్న కందుకూరు ఎన్డీఏ అభ్యర్థి నాగేశ్వరరావు నామినేషన్ కి ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమా నులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

## సాయిబాబా దేవస్థానంలో కదిరి పార్ధసారధి పూజలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: నెల్లూరు జిల్లా వరికుంటపాడు మండలకేంద్రంలోని సాయిబాబా దేవస్థానం రెండవ వార్షికోత్సవం సందర్భంగా సోమవారం కదిరి బాబురావు విద్యాసంస్థల సెక్రెటరీ కరస్పాండెంట్ కదిరి పార్ధసారధి కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా దేవస్థానం ధర్మకర్తలు మాజీ ఎంపిపి సుంకర వెంకటాద్రి సుజన దంపతులు ఉదయం హెూమపూజలు పంచామృత అభిషేకం పూజలు నిర్వహించారు. అనంతరం దేవస్థానం ఆవరణను స్వామివారిని ప్రత్యేక పూల అలంకరణ చేసి పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈసందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కదిరి ప్రకాశరావు, కదిరి పార్ధసారథి, సుంకర వెంకటాద్రి దంపతులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో టిడిపిలోకి చేరికలు



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని అన్ని గ్రామాల నుంచి వేలాదిగా తరలివచ్చిన పార్టీ శ్రేణులు,ప్రజలు నాగేశ్వరరావుకు ఘన స్వాగతం పలుకుతూ పూల వర్షంతో గుర్రంపై ఊరేగించారు. స్థానిక పార్టీ కార్యాలయం దగ్గర జరిగిన కార్యక్రమంలో ఉలవపాడు, మన్నేట కోట, రామాయ పట్నం, కరేడు పంచాయతీల నుంచి పలు వర్గాలకు చెందిన వందలమంది ఆయన సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఉలవపాడు గ్రామానికి చెందిన షేక్ జిలాని, ఎస్ఎం బాషా యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో పలు కుటుంబాలు పార్టీలో చేరారు. ఉలవపాడులో ఇంత పెద్ద ఎత్తున పార్టీలోకి చేరడం శుభపరిణామమని పార్టీ మీ అందరికీ ఆత్మీయ స్వాగతం పలుకుతోందని, ఇక్కడి ప్రజల అభిమానం చూస్తుంటే మండలంలో పార్టీకి తిరుగు లేదనిపిస్తుందని, ఐదేళ్ల జగన్ పాలనలో మీరంతా నరకం చూశారని అరాచకం తప్ప అభివృద్ధి లేదని, పనిదొరక్క ఎక్కడెక్కడికో వలసలు వెళ్లాల్సిన దుస్థితి వచ్చిందని ఇప్పటిదాకా నష్టపోయింది చాలని, అందరం ఒక్కటై వైసిపిని గద్దెదించాల్సిందేనని కూటమి అధికారంలోకి రావాలంటే ప్రతి ఒక్కరూ కష్ట పడాలని, ఇంటింటికి తిరిగి జగన్ వల్ల జరిగిన నష్టాన్ని, చంద్రబాబు వల్ల జరగబోయే మంచిని విడమర్చి చెప్పాలని ఆయన తెలిపారు. జనసేన, బిజెపి శ్రేణులు మనకు మిత్రులని మూడు పార్టీల నేతలు, కార్యకర్తలు కలిసిమెలిసి పనిచేసి అసంతృప్తితో ఉన్న ఉద్యోగులు వ్యాపారులు యువత మద్దతు కూడగట్టాలని ఆయన చెప్పారు. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మంచి మనసున్న, సేవాగుణం కలిగిన వ్యక్తిని మన అదృష్టం కొద్ది ఎంపీ అభ్యర్థిగా వచ్చారని మా ఇద్దరినీ ఆశీర్వదించి సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఈ కార్య క్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు రాచగర్ల సుబ్బా రావు, ప్రధాన కార్యదర్శి సుదర్శి శ్రీను, గ్రామ పార్టీ అధ్యక్షుడు అంచుపోగు వాసు,ఒంగోలు డైరీ మాజీ చైర్మన్ చల్లా శ్రీనివాసరావు, ఎంపీటీసీ దార్ల యలమందమ్మ, మండల మహిళా కమిటీ అధ్యక్షురాలు సన్నె బోయిన ప్రభావతి, మండల తెలుగు యువత అధ్యక్షుడు తొట్టెంపూడి మాల్యాద్రి,మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు రమేష్,మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు మహమ్మద్ కరీం,అబ్దుల్ కరీం బాబు పాల్గొన్నారు.

# సెకండ్ టాపర్‌గా నరసింహారెడ్డి



హనుమంతునిపాడు, మేజర్ న్యూస్: మండల పరిధిలోని చిన్న ముప్పల పాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థి స్థానికమ్మ నర సింహారెడ్డి 571 మార్కులతో మండల సెకండ్ టాపర్‌గా నిలిచాడు సానికొమ్ము నరసింహారెడ్డిని హనుమంతునిపాడు ఎంఈఓలు గుర్రం పెద్దిరాజు రమణయ్యలు అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ మండలంలో పదో తరగతి పరీక్షల్లో సెకండ్ టాపర్‌గా చిన్నముప్పలపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి కావటం అభినందనీయమని ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు కష్టపడి పనిచేస్తే ఏ విద్యార్థి నైనా ఉన్నత శిఖరాలకు చేర్చవచ్చని తెలియజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వైసిపి ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు టిడిపిలో చేరిక

తాళ్లూరు, మేజర్‌న్యూస్: దర్శి నియోజకవర్గ తెలుగుదేశం, జనసేన, భారతీయ జనతా పార్టీ ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి సమక్షంలో వైసీపీని వీడి టీడీపీలో తాళ్లూరు మండల వైసీపీ ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు చేరారు.



విలువలు లేని పార్టీలో ఉండలేకే తాళ్లూరు ఎంపీపీ తాటికొండ శ్రీనివాస రావు వైసీపీకి రాజీనామా చేశారు. కూటమి దర్శి అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి నామినేషన్ కార్యక్రమానికి వచ్చి పార్టీలో చేరారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలంటే వైసీపీకి గౌరవం లేదన్నారు. బడుగు, బల హీనవర్గాలకు వెన్నెముకగా ఉన్నామని సీఎం జగన్ చెబుతున్నా దర్శి నియోజవర్గ నాయకుల్లో అది ఎక్కడా కన్పించడం లేదని చెప్పారు. విలువలు లేని వైసీపీలో ఉండలేక ఆపార్టీని మారటం జరిగింది అని అన్నారు. చంద్రబాబు బీసీలకు న్యాయం చేస్తా రన్న నమ్మకంతో టిడిపిలోకి రావటం జరిగింది అని అన్నారు.

# పెదపవనిలో విరిగిన ఫ్యాన్ రెక్కలు

**- 100కు పైగా ముస్లిం కుటుంబాలు వైసిపికి గుడ్ బై**

**- ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో టిడిపిలో చేరిక**

కందుకూరు, మేజర్‌న్యూస్: ఇన్నాళ్లు వైసీపీకి వెన్నుదన్నుగా ఉన్న అనేకమంది ముస్లింలు గ్రామంలో ఆ పార్టీ నేతల దౌర్జన్యాలతో విసిగిపోయి టిడిపి గూటికి చేరారు. గ్రామ వైసిపి మాజీ అధ్యక్షుడు షేక్





రఫీతో పాటు, ఆయన ఆధ్వర్యంలో 100 మందికి పైగా కుటుంబాలు కందుకూరు నియోజకవర్గ టిడిపి, జనసేన, బిజెపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో కందుకూరులోని పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం కండువాలు కప్పుకున్నారు. గత ఎన్నికల్లో మేమంతా ఎంతో కష్టపడి వైసీపీని గెలిపిస్తే, కొంతమంది వైసిపి ప్రతినిధులు స్థలాలను కబ్జా చేసి, గ్రామస్తులను ఇబ్బందులు పెడుతున్నారని షేక్ రఫీ పేర్కొన్నారు. పైగా రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని, అందుకే తెలుగుదేశం పార్టీలో చేరుతున్నామని తెలిపారు. ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ జగన్, ఆ పార్టీ నాయకుల దారుణాలతో ప్రజలు విసుగెత్తి పోయారని అన్నారు. ఇప్పటికే ప్రజల్లో మార్పు స్పష్టంగా కనిపిస్తోందని, కొత్తగా చేరిన వారికి పార్టీలో తగిన గుర్తింపు ఇస్తామని అన్నారు. గ్రామ పార్టీ అధ్యక్షుడు గొర్రెపాటి సాంబయ్య, నియోజకవర్గ ముస్లిం మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ నాయబ్ రసూల్, సీనియర్ నాయకులు రామిశెట్టి మాలకొండయ్య, గ్రామ నాయకులు హాజరయ్యారు.

# సీఎం జగన్మోహన్ రెడ్డిని కలిసిన కదిరి బాబురావు

కనిగిరి, మేజర్‌న్యూస్: విశాఖపట్నం వైసీపీ ఎంపీ అభ్యర్థిగా పోటీచేస్తున్న బొత్స ఝాన్సీ సోమవారం విశాఖపట్నంలో నామినేషన్ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే, వైసిపి నాయకులు కదిరి బాబురావు హాజరయ్యారు. ముందుగా



ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఎం బొత్స ఝాన్సీకి బి-ఫారం అందజేశారు. అనంతరం బొత్స ఝాన్సీ నామినేషన్ కార్యక్రమం జరిగింది. ఈ నామినేషన్ కార్యక్రమంలో కనిగిరి మాజీ ఎమ్మెల్యే వైసీపీ నాయకులు కదిరి బాబురావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు వైవి సుబ్బారెడ్డి, రాష్ట్ర మంత్రి బొత్స సత్యనారాయణ, బొత్స సందీప్ దంపతులు, కదిరి బాలకృష్ణ దంపతులు, చందనా రామేశ్వర రావు, తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి ఇంటింటి ప్రచారం

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: నియోజకవర్గ ఎన్డీయే కూటమి అభ్యర్థి డా.ఉగ్ర



గెలుపే లక్ష్యంగా మండలం లోని బొంతగుంట్ల గ్రామంలో డోర్ టు డోర్ తిరుగుతూ చంద్రబాబు నాయుడు అమలు చేసే సంక్షేమ పథకాలు - అభివృద్ధి గురించి చెప్తూ వచ్చే మే నెల 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో మన అసెంబ్లీ అభ్యర్థి డా ఉగ్రకి, పార్లమెంట్ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులు రెడ్డికి ఇరువురుకి కూడా సైకిల్ గుర్తు కు ఓటు వేసి అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని ఓటర్ లను అభ్యర్థించటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆ పంచాయతీ టీడీపీ నాయకులతో కలిసి మండల టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# చీమకుర్తిలో 'షర్మిల' రోడ్డుషో కు బ్రహ్మరథం

**- జగన్, చంద్రబాబు ప్రజలను మోసం చేశారని షర్మిల విమర్శ**



చీమకుర్తి, మేజర్‌న్యూస్ః ప్రజలకు ఇచ్చిన ఒక్క హామీనైనా వైసీపి ప్రభుత్వం నెరవేర్చిందా..? అని ఏపీసీసీ ఛీఫ్ షర్మిల ప్రశ్నించారు. సోమవారం చీమకుర్తి బస్టాండ్ సెంటర్‌లో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు షర్మిళ రోడ్డుషోలో పాల్గొని ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రజలకు ఇప్పటికి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి మీద అభిమానం తగ్గలేదని, అందుకు ఆమెకు సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. ఇక ప్రజలందరూ వైఎస్ రాజేశేఖర్‌రెడ్డిలానే



ఆయన కొడుకు కూడా ప్రజల కోసం నిలబడతాడని నమ్మి ఓట్లేసి గెలిపిస్తే, ఆ నమ్మకాన్ని జగన్ రెడ్డి వమ్ము చేసాడని మండిపడ్డ ఆమె, ఇప్పుడున్నది రాజశేఖర్ రెడ్డి కొడుకే...కాని రాజశేఖర్‌రెడ్డి పాలన మాత్రం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నవ్యాంధ్రను పదేళ్ల పాటు పాలించిన చంద్రబాబు, జగన్ లు రాష్ట్ర ప్రజలను మోసం చేశారన్నారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం ఎవరూ పోరాడలేదని విమర్శించారు. వై.యస్.రాజశేఖర్ రెడ్డి హయాంలో రామతీర్థ జలాశయం, గుండ్లకమ్మ ప్రాజెక్టులు పూర్తి చేశారని, గుండ్లకమ్మ ప్రాజెక్టుకు రెండు సంవత్సరాలల్లో రెండు గేట్లు పొతే కొడుకు జగన్‌మోహన్‌రెడ్డి గేట్లు పెట్టించలేకపోయారని ఎద్దేవాచేశారు. బాపట్ల పార్లమెంట్ కాంగ్రెస్‌పార్టీఅభ్యర్థి జే.డి.శీలం, సంతనూతలపాడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాలపర్తి విజేష్ రాజ్‌ను భారీ మెజారితో గెలిపించాలని షర్మిల ప్రజలను కోరారు.

**- ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ ర్యాలీ....**

ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ ఎస్.బి.ఐ.బ్యాంకు వద్ద నుండి సభా స్థలం వరకు సిపిఎం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. సిపిఎం జిల్లా, మండల నాయకులు, రైతు, కార్మిక సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పాలపర్తి డేవిడ్ రాజ్, బాపట్ల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు కంతా అంజిబాబు, సిపిఎం నాయకులు షేక్ మాబు, యూత్ కాంగ్రెస్ నేషనల్ కోఆర్డినేటర్ దాసరి రవి, సంతనూతలపాడు నియోజకవర్గ ఇన్‌చార్జి తుమ్మల సుబ్బారావు, మండల అధ్యక్షులు వేల్పుల వెంకటేశ్వర్లు, పట్టణ పార్టీ అధ్యక్షులు మద్ది వెంకటేశ్వర్లు, రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్‌సైదా, నాలుగు మండలాల నుంచి భారీ సంఖ్యలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# పది ఫలితాలలో శ్రీ చైతన్య స్కూల్ టౌన్ ఫస్ట్



మార్టూరు, మేజర్‌న్యూస్: 2023-2024 సంవత్సరానికి టెన్త్ ఫలితాలలో శ్రీ చైతన్య స్కూల్ టౌన్‌లో ఫస్ట్ ర్యాంక్ సాధించారు. ఈ మేరకు సోమవారం విడుదల చేసిన పది ఫలితాలలో శ్రీ చైతన్య స్కూల్‌లో విద్యనభ్యసిస్తున్న పాలేరు శ్రీ వర్షిణి 600 మార్కులకు గాను 590 మార్కులు సాధించి మార్టూరు టౌన్‌లో ఫస్ట్ ర్యాంక్ సాధించారు. దీంతో తల్లిదండ్రులు బంధువులు హర్షం వ్యక్తం చేశారు. శ్రీ చైతన్య స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీవర్షిణికీ శుభాకాంక్షలు తెలిపారు.

# ఎన్నికల నియమావళిపై ప్రజలకు అవగాహన

గిద్దలూరు, మేజర్‌న్యూస్: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ప్రకాశం జిల్లా ఎస్పీ గరుడ్ సుమిత్ సునీల్ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ (క్రైమ్) శ్రీధర్ రావు కొమరోలు, గిద్దలూరు పీఎస్ లిమిట్స్ లో పలు గ్రామాలను సందర్శించి ఓటర్లకు ఎన్నికల ప్రవర్తనా నియమావళి గురించి, ఎన్నికల



సమయంలో ఏమి చేయవచ్చు, చేయకూడదు అనే విషయాలపై అవ గాహన కల్పిస్తు న్నారు. ఎన్నికల్లో ప్రజలు ఓటు హక్కును స్వేచ్ఛగా, నిర్భ యంగా వినియోగించు కునేందుకు జిల్లా పోలీసు శాఖ ఎల్లవేళలా అండగా ఉంటుందని, ప్రతీ ఒక్కరూ ఎన్నికల ప్రవర్తనా నియమావళి పాటించాలని, ఎన్నికల సమయంలో గొడవలకు దూరంగా ఉండాలని, సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా, స్వేచ్ఛగా జరిగేలా అందరు సహకరించాలని కోరారు. గ్రామాలలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తుల పట్ల చట్టప్రకారం చర్యలు తీసుకోవటం జరుగుతుందని అడిషనల్ ఎస్పీ తెలియచేశారు.

# ముస్తాబైన పోలేరమ్మ తిరునాళ్ల

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: ఈ నెల 23 నుంచి వెలిగండ్ల పాలేటి నది ఒడ్డున వెలసిన పోలేరమ్మ తిరుణాల జరుగుతుందని గ్రామ పెద్దలు నేడు ఒక ప్రకటనలో తెలిపారు.



23వ తేదీ బియ్యపు కొలవ 24వ తేదీ సాగు బడి రోజు రాత్రి కలశం ఊరేగింపు కుంకుమ బండ్లు సాంస్కృతి కార్యక్రమాలు, కోలాటం భజన కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. 25వ తేదీ పొంగళ్ళు, కుంకుమ, పూసల బండ్లు కోలాహలంగా కులుకు భజన జరుగుతుందని వారు అన్నారు. మండలంలోని భక్తులందరూ అమ్మవారిని అమ్మవారిని దర్శించుకుని తమ కోరికలు తీర్చుకోవటానికి తీర్చుకోవాలన్నారు.



## కూటమి సత్తాను చూపిద్దాం

### 24న నామినేషన్‌ను విజయవంతం చేయాలి

### టిడిపి, జనసేన, బిజేపి శ్రేణులు అత్యధిక సంఖ్యలో తరలిరావాలి

### ఒంగోలు నియోజకవర్గ సమన్వయ కమిటీ సమావేశంలో దామచర్ల పిలుపు

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఈనెల 24వ తేదీన నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎన్డీయే కూటమి అసెంబ్లీ అభ్యర్థి దామచర్ల జనార్ధన్ పిలుపునిచ్చారు. నగరంలోని పార్టీ కార్యాలయంలో సోమవారం నియోజవర్గ సమన్వయ కమిటీ సమావేశంలో దామచర్లతో పాటు జనసేన జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్, బీజేపీ జిల్లా అధ్యక్షులు శివారెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దామచర్ల మాట్లాడుతూ ఈనెల 24న బుధవారం రోజున మీ అందరి ఆశీస్సులతో నామినేషన్ వేయబోతున్న మీ అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. బుధవారం ఉదయం 8.00 గంటలకు వల్లూరమ్మ తల్లి దేవస్థానం నందు పూజానంతరం ర్యాలీగా బయలుదేరి ఒంగోలు నగరంలోని మినీ స్టడీ మద్దుకు చేరుకొని, అక్కడ ఉదయం 9గంటల నుండి కార్యకర్తలు, నాయకులతో కలిసి నడుచు కుంటూ నామినేషన్ వేయుచున్నానని తెలియజేశారు. డివిజన్ గ్రామాల వారిగా తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీల నాయకుల, కార్యకర్తల అందరూ మీ పరిధిలో వున్నా ప్రజలను తెలియజేసి పెద్ద ఎత్తున పాల్గొనేలా మీరందరూ బాధ్యత తీసుకొని పనిచేయాలని, ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు అసెంబ్లీ కన్వీనర్ యోగయ్య యాదవ్, పార్టీ నాయకులు మంత్రి శ్రీనివాసరావు, యుక్కల తులసిరావు, మారెళ్ల వివేకానంద, కొఠారి నాగేశ్వరావు, కామేపల్లి శ్రీనివాసరావు, షేక్ కపిల్ బాషా, ఎద్దు శశికాంత్ భూషణ్, కార్పొరేటర్ రమేష్, పి. వెంకటేశ్వరెడ్డి, బండారు మదన్, తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి గెలుపునకు ఎస్సీలు అండగా నిలవాలి





### తిరిగి ఎస్సీ కార్పొరేషన్‌ను పునరుద్ధరిస్తాం

### ఎస్సీల ఆత్మీయసమ్మేళనంలో కూటమి అభ్యర్థి దామచర్ల జనార్ధన్

కొత్తపట్నం, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో తెలుగు దేశంపార్టీ అధికారంలోకి రాగానే వైసీపీ ప్రభు త్వంలో రద్దు చేసిన ఎస్సీ కార్పొరేషన్‌ను పునరుద్ధరిస్తామని ఎన్డీయే కూటమి అసెంబ్లీ అభ్యర్థి దామచర్ల జనార్దన్ అన్నారు. సోమవారం కొత్తపట్నం లోని శ్రీ వాసవి కళ్యాణ మండపంలో ఎస్సీల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎంపీపీ నాళ్ళం నరసమ్మ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి దామచర్ల జనార్ధన్ మాట్లాడుతూ ఎస్సీలను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందన్నారు. కార్పొరేషన్లను పునరుద్ధరించి వారందరికీ లోన్లు ఇప్పించడం జరుగుతుందన్నారు. రాబోయే ఎన్ని కల్లో ఎస్సీలందరూ తెలుగుదేశం పార్టీకి అండగా ఉండి ఎమ్మెల్యేగా ఎన్నుకోవాలి అన్నారు. ఎస్సీలు అందరూ ఐకమత్యంగా ఉండి టిడిపికి అండగా నిలవాలని ఆయన అభ్యర్థించారు. ఈ కార్య క్రమంలో మాజీ ఎంపీపీ మహిళా నాయకురాలు నాలం నరసమ్మ గేనం సుబ్బారావు, బలగాని శ్రీనివాసరావు, దాసరి పోలయ్య, ఎస్సీ నాయ కులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## సూపర్ సిక్స్ పథకాలు పేదలకు వరం

### టిడిపి అభ్యర్థులను గెలిపించండి

### చంద్రన్న పాలనను స్థాపించుకుందాం

### సర్వేరెడ్డిపాలెంలో దామచర్ల నాగసత్యలత ఎన్నికల ప్రచారం

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఎన్నికల ప్రచారంలో భాగంగా ఒంగోలు మండల పరిధిలోని సర్వేరెడ్డి పాలెం దామచర్ల నాగసత్యలత ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామంలో పర్యటిస్తూ సూపర్ సిక్స్ పథకాలపై అవగాహన కల్పించారు. కూటమి అసెంబ్లీ అభ్యర్థి దామచర్ల జనార్ధన్‌కి, ఎంపి అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డికి మీ యొక్క అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచారంలో నాగసత్యలతో



పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు ఉన్నారు.

# శ్రీహరిహర క్షేత్రంలో అట్టహాసంగా ప్రారంభమైన వార్షికోత్సవ వేడుకలు





### శారదాపీఠం ఉత్తారాధికారి స్వాత్మానందేంద్రస్వామి

### మంగళశాసనాలలో అంకురార్పణ ప్రత్యేక పూజలు, హెూమాలు నిర్వహించిన మాజీ మంత్రి శిద్దా రాఘవరావు

### దంపతులు, శిద్దా పాండురంగారావు దంపతులు, శిద్దా పెద్దబాబు దంపతులు, శిద్దా బాలాజీ దంపతులు.

### భక్తి శ్రద్ధలతో శ్రీఅయ్యప్పస్వామి మహాపడి భజన

చీమకుర్తి, మేజర్‌న్యూస్: శ్రీ హరిహర క్షేత్రం ప్రతిష్ఠించి 17 సంవత్సరాలు పూర్తి చేసుకొని 18వ అష్టాదశ వార్షికోత్స వంలోకి అడుగుపెట్టిన సందర్భంగా విశాఖ శారదాపీఠం శ్రీ మత్పరమహంస పరివ్రాజకాచార్య జగద్గురు శంకరా చార్య శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర సరస్వతి మహాస్వామి, విశాఖ శారదాపీఠం ఉత్తరాధికారి శ్రీశ్రీశ్రీ స్వాత్మా నందేంద్రస్వామి ఆశీస్సులు, ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం వార్షికోత్సవ వేడుకలు తొలి రోజు ఘనంగా నిర్వహించారు. వేద పండితుల నిర్వహణలో గోపూజ, బ్రాహ్మణ అనుజ్ఞ జ్యోతి ప్రజ్వలన, మహా గణపతి పూజ, క్షేత్ర ప్రతిష్ఠిత దేవతామూర్తులకు పంచ వింశతి కలశ స్నపన అనంతరం తత్త దేవతామూల మంత్ర హవన పూర్వకంగా ప్రాయశ్చిత్త హెూమాలు నిర్వహించారు. తొలుత ఆలయ అర్చకులు, వేద పండితులు శిద్దా రాఘవరావు దంపతులకు మంగళ వాయిద్యాలు, వేద మంత్రాలతో పూర్ణ కుంభ స్వాగతం పలికారు. అనంతరం శిద్దా రాఘవరావు దంపతులు కుటుంబ సభ్యులతో కలసి క్షేత్రంలో కొలువైఉన్న సర్వ దేవతా మూల విరాట్టులకు విశేష పూజలు నిర్వహించారు. 18వ వార్షికోత్సవం సందర్భంగా శ్రీ హరిహర క్షేత్రం సర్వాంగ సుందరంగా అలంకరించారు.

మంగళవారం అనేక విశేష పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పీఠాధిపతుల ఆధ్వర్యంలో మహా పూర్ణాహుతి, మహా కుంభాభిషేకం, క్షేత్ర దేవతలకు అభిషేకాలు, ఉత్సవ మూర్తుల నగరోత్సవం, శివ పార్వతుల శాంతి కల్యాణం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శిద్దా వెంకటేశ్వర్లు, వెంకట సుబ్బమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో వార్షికోత్సవానికి విచ్చేసిన భక్తులకు అన్నదానం నిర్వహించారు.

## అంత్యక్రియలు



### కీ॥శే॥ మాగుంట విజయ్ రెడ్డి గారు

ఒంగోలు మాజీ పార్లమెంటు సభ్యులు కీ॥శే॥ మాగుంట సుబ్బరామ రెడ్డి - శ్రీమతి మాగుంట పార్వతమ్మ గార్ల కుమారుడు మాగుంట విజయ్ రెడ్డి గారు (విజయ్ బాబు) ఏప్రిల్ 22వ తేది సోమవారం తెల్లవారుజామున పరమపదించారు.

అంతిమ సంస్కారాలు ఏప్రిల్ 23వ తేది మంగళవారం మ॥ గం॥ 2.45 ని॥లకు నెల్లూరు - సరస్వతి నగర్ లోని వారి స్వగృహంనందు నిర్వహించబడును

అంతిమయాత్ర ఏప్రిల్ 23వ తేది మంగళవారం సా॥ గం॥ 4.45 ని॥లకు నెల్లూరు - సరస్వతి నగర్‌లోని కీ॥శే॥ మాగుంట సుబ్బరామరెడ్డి వారి స్వగృహము నుండి బయలుదేరును. బంధుమిత్రులకు తెలియజేయడమైనది.

: కుటుంబ సభ్యులు :

మాగుంట పార్వతమ్మ (తల్లి)
మాగుంట మమత (భార్య)
మాగుంట సుబ్బరామ్ రెడ్డి (కుమారుడు)
ఆనం శివకుమార్ రెడ్డి (బావ)
ఆనం సుమాలిని (అక్క)

మాగుంట శ్రీనివాసులు రెడ్డి
పార్లమెంట్ సభ్యులు, ఒంగోలు
మాగుంట కిరణ్ రెడ్డి
మాగుంట రాఘవ రెడ్డి
మాగుంట నిఖిల్ రెడ్డి

## ఉమ్మడి కూటమి విజయం సాధిస్తుంది

చీరాల, మేజర్ న్యూస్: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఉమ్మడి కూటమి విజయం సాధిస్తుందని బుర్లవారిపాలెం గ్రామ పార్టీ అధ్యక్షుడు బుర్ల వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని బుర్లవారిపాలెం గ్రామంలో సోమవారం బుర్ల వెంకటేశ్వర్లు ఆధ్వర్యం లో గ్రామస్థులు పలువురు మద్దులూరి మాలకొండయ్యకు మద్దతు తెలుపుతూ పార్టీ కండువాను కప్పుకున్నారు. పార్టీలో చేరిన సుమారు 50 కుటుంబాల వారికి యువ నాయకుడు డాక్టర్ మహేంద్ర నాథ్ పార్టీ కండువాను కప్పి సాధరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బుర్లవారి పాలెం గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



## పదిలో మన విద్యా స్కూల్ ప్రతిభ

చీరాల, మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన పదో తరగతి పరిక్షా ఫలితాలలో మన విద్యా స్కూల్ తన ప్రతిభను మరో సారి చాటుకుంది. స్థానిక మన విద్య ఇంగ్లీషు మీడియం హైస్కూల్ విద్యార్థిని తన ప్రతిభను చాటుకుని పదో తరగతిలో అత్యధిక మార్కులను కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా ఛైర్మన్ ఎన్ ప్రకాశరావు మాట్లాడుతూ ప్రతిభను చాటుకున్న విద్యార్థిని బెజ్జం సంజన(స్మైలి) 549 మార్కులు సాధించడం అభినందనీయమని కొనియాడారు. అదే విధంగా వి శివ సాయి శశాంక్ 548, ఎన్ గోపి రవీంద్ర 536, కె సంజన 516 మార్కులు సాధించడం పట్ల హైస్కూల్ సిబ్బంది ఆనందం వ్యక్తం విద్యార్థులకు మిఠాయిలు తినిపించి, అభినదించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కె నరసింహారావు అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.



## కరణం వెంకటేష్ నామినేషన్ ధాఖలు

చీరాల రూరల్, మేజర్ న్యూస్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కరణం వెంకటేష్‌బాబు తన నామినేషన్ పత్రాన్ని రిటర్నింగ్ అధికారి సూర్యనారాయణరెడ్డికి అందజేశారు. స్థానిక ఆర్‌డీవో కార్యాలయంలో సోమవారం కరణం వెంకటేష్ బాబు సతీమణి గీతతో కలిసి నామినేషన్ పత్రాన్ని సూర్య నారాయణరెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా కరణం వెంకటేష్ బాబు మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ తప్పకుండా మరో సారి విజయం సాధిస్తుందని, తిరిగి ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహనరెడ్డి అధికారం చేపడతారని ధీమా వ్యక్తం చేశాడు. ఈ కార్యక్రమంలో చిమటా సాంబు, జంజనం శ్రీనివాసరావు తదితర వైసీపీ నాయకులు పాల్గొన్నారు.



## ఆటహాసంగా ఆదిమూలపు నామినేషన్

**- రాష్ట్రంలో మరలా ఫ్యాన్ గాలి**

**- వైసీపీ పాలనలోనే పేదల సంక్షేమం**

కొండపి, మేజర్‌న్యూస్ : సార్వత్రిక ఎన్నికలో భాగంగా రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి, కొండపి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా సోమవారం ఆదిమూలపు సురేష్ ఆటహాసంగా నామినేషన్ వేశారు. మంత్రి సింగరాయకొండ నుంచి పార్టీ నాయకులు, అభిమానులతో కలిసి ప్రదర్శన గా టంగుటూరు మీదుగా గ్రామ, గ్రామాన నాయకులు, అభిమానులను కలుపు కొంటూ, కొండపి చేరుకున్నారు. అనంతరం నాయకులతో కలిసి నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు సమర్పించారు. అనంతరం టంగుటూరు మార్గంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రశాంగించారు. తనని గెలిపిస్తే నియోజకవర్గాని అన్ని విధాల అభివృద్ధి చేస్తామని చెప్పారు. ప్రజలు క్షేమంగా, సంక్షేమ ఫలాలు పొందాలంటే మరల ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి కావాలని ఆయన అన్నారు. సైకిల్ గుర్తుకు ఓటు వేస్తే, సంక్షేమ పధకాలకు తుట్లు పడతాయని వివరించారు. రాబోయే ఎన్నికలో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా సురేష్‌ని, ఎం.పిగా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని గెలిపించాలని ఓటర్ దేవుళ్లను విజ్ఞప్తి చేశారు. తెదేపా అధినేత చంద్రబాబు నాయుడు, జనసేనాని, భాజపా నాయకు పై విమర్శనస్త్రాలు సంధించారు. తన నామినేషన్ కార్యక్రమానికి హాజరైన నియోజకవర్గంలోని 6 మండలాల జగనన్న అభిమానులకు, వైసీపీ నాయకులకు, కార్యకర్తలకు ప్రతి ఒక్కరికి పేరు పేరున శిరస్సు వంచి నమస్కరించారు. ఇదే ఉత్సాహంతో ఎన్నికలో మంత్రిని గెలిపించాలని ఓటరు దేవుళ్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



# తెలుగుదేశం ద్వారానే మహిళాభివృద్ధి : గొట్టిపాటి ఝాన్సీ





పంగులూరు, మేజర్ న్యూస్: రాబోవు ఎన్నికల్లో కూటమి గెలుపే లక్ష్యంగా తెదేపా కార్యకర్తలు నాయకులు తమ తమ ప్రచారాన్ని ముమ్మరం చేశారు. మండలంలోని ఆరికట్ల వారి పాలెం గ్రామంలో ఉమ్మడి కూటమి అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్ కు మద్దతుగా ఆదివారం ఎమ్మెల్యే సతీమణి గొట్టిపాటి ఝాన్సీ ఇంటింటి ప్రచారం ఈ కార్యక్రమంలో ఝాన్సీ కూటమి ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ ఇంటింటా ఎన్నికల ప్రచారం చేపట్టారు, ఈసందర్భంగా మాట్లాడుతూ మహిళలకు అన్నిరంగాల్లో అత్యధిక ప్రాధాన్యతనిచ్చేది తెలుగుదేశంపార్టీయేనని. ఆడపడుచులకు స్వతంత్ర ప్రతిపత్తితో కూడిన సమజీవనం కలిగించాలన్నదే తెలుగుదేశం ఆశయం అన్నారు ఎన్టీఆర్. విద్య ఉద్యోగాల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించడం మొదలు స్వయం సహాయక సంఘాల ఏర్పాటు వరకు తెలుగుదేశం పాలనలో తీసుకున్న నిర్ణయాలు తెలుగు మహిళల శక్తిని చాటాయని,గత అయిదేళ్లుగా రాష్ట్రంలో పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలు, విద్యుత్ ఛార్జీలతో సామాన్యులు బతుకుబండి లాగడం కష్టంగా మారింది. పేదలను కష్టాలనుంచి గట్టెక్కించేందుకే చంద్రబాబు నాయడు సూపర్ -6 హామీలు ఇచ్చారన్నారు, అధికారంలోకి రాగానే మహిళల కోసం ఉచిత బస్సు ప్రయాణం,ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం, 18 సంవత్సరాల నిండిన మహిళలకు ఆడబిడ్డ నిధి కింద నెలకు 1500 రూపాయలు వారి ఖాతాలో జమ చేయడం, తల్లికి వందనం పథకం ద్వారా సంవత్సరానికి ఎంతమంది పిల్లలు చదువుకుంటే అంతమందికి 15000 చొప్పున తల్లి ఖాతాలోజమ. మహిళల ఉన్నత చదువుల కోసం వడ్డీలేని రుణాలు అందించే కలలకు రెక్కలు పథకాన్ని కూడా ప్రకటించారని, మే 13న జరగనున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఝాన్సీ ఓట్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మాగులూరి రమేష్, ఉన్నాం రవి,మాగులూరి రాంబాబు మండల టిడిపి,జనసేన,బిజెపి నేతలు స్థానిక మహిళలు పాల్గొన్నారు.

## 10వ తరగతిలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ప్రతిభ

కనిగిరి, మేజర్‌న్యూస్: 10వ తరగతి పరీక్షలలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలల విద్యార్థులు ప్రతిభ కనబరచారు. మండలంలోని కొత్త ఏరువారిపల్లి, కంచర్లవారిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల విద్యార్థులు 100 శాతం



ఉత్తీర్ణత సాధించారు. కొత్త ఏరువారిపల్లి పాఠశాలలో 42 మందికి 42 మంది ఉత్తీర్ణులయ్యారు. వి.మధుసూదన్ రెడ్డి 583, బి.వెంకటేశ్వర్లు 577, రీతిక 576 అత్యధిక మార్కులు సాధించారు. వారిని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మహబూబ్ ముంతాజ్ అభినందించారు. అలాగే కంచర్లవారిపల్లి పాఠశాలలో 146 మందికి 146 మంది ఉత్తీర్ణత సాధించారు. బత్తుల విష్ణువర్ధన్ 576 మార్కులు సాధించాడు .ఏపి మోడల్ స్కూల్ లో 84 మందికి 79 మంది ఉత్తీర్ణత సాధించారు. వి.మన్మోహన్ 579 మార్కులు సాధించాడు. కనిగిరి బాలికల ఉన్నత పాఠశాలలో 119 మందికి 94 మంది ఉత్తీర్ణత సాధించారు. షేక్ హుడ నిమ్రా 563 మార్కులు సాధించింది. ఎల్ఎమ్‌కె ఉన్నత పాఠశాలలో ఇద్దరికీ ఇద్దరు ఉత్తీర్ణత సాధించారు. కనిగిరి కెజిబివిలో 32 మందికి 30 మంది బాలికలు ఉత్తీర్ణులయ్యారు. ఎన్.మధుమని 569 మార్కులు సాధించింది. దిరిశవంచ పాఠశాలలో 75 మందికి 59 మంది ఉత్తీర్ణత సాధించారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు

కనిగిరి, మేజర్‌న్యూస్: వైసీపి ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు మంజూరు చేస్తున్నదని జడ్పిటీసి మడతల కస్తూరిరెడ్డి, యంపిపి దంతులూరి ప్రకాశం అన్నారు. కనిగిరి మండలం చిన్న అలవలపాడు గ్రామపంచాయతీలోని లింగారెడ్డిపల్లి, ఎస్సీ పాలెం, మండదివారిపల్లిలో వైసీపి పథకాలపై ప్రచారం నిర్వహించారు. ఈ సంధర్భంగా మాట్లాడుతూ సంక్షేమ పథకాలు కొనసాగాలంటే వైసీపి అభ్యర్థులను గెలిపించుకొని జగనన్నను సీఎంగా చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండాది కృష్ణారెడ్డి, మూలే మాలకొండారెడ్డి, శ్రీహరి రెడ్డి, సంగటి మహేంద్ర, పిల్లి లక్ష్మీనారాయణ, దాద్దిరెడ్డి మాలకొండరెడ్డి, మర్తల వెంకటేశ్వర్లు రెడ్డి,శీలం శ్రీనివాసులు రెడ్డి, శీలం శివారెడ్డి, వేమన బ్రహ్మయ్య, బంకు బ్రహ్మయ్య, మాధవ రెడ్డి, వాగుపల్లి సర్పంచ్ గోవిందరెడ్డి, గాలిపోయిన అచ్చయ్య, పత్తి సురేష్, మల్లెల జ్యోతి బాబు, జార్జ్, బాబులు, పెద్ద రోశయ్య, కొండయ్య, ఏసు, దాయిదు, శివ, గృహ సారథులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## కనిగిరి అభివృద్ధి ఉగ్రతోనే సాధ్యం

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ముప్పళ్లపాడు పంచాయతీలో ఇంటింటికి తెలుగుదేశం మన ఊరు మన ఉగ్ర శంఖారావం సూపర్ సిక్స్ పథకాలను మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి సైకిల్ గుర్తుకు ఓటెయ్యండి కూటమి అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డిని, ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులు రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించి చంద్రబాబునాయుడుకి గిఫ్ట్‌గా ఇవ్వాలని మన రాష్ట్రం బాగుండాలంటే చంద్రబాబు రావాలి అమరావతి రాజధాని కావాలంటే సైకిల్ గుర్తుకు ఓటేయండి అని తెలియజేయడం జరిగింది. రాక్షస పాలన నుంచి కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని కనిగిరి కొండపై



తెలుగుదేశం పార్టీ జెండా ఎగురుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం నాయకులు, కుందూరు నారాయణరెడ్డి, ఎంపీటీసీ ఉడుముల సుబ్బారెడ్డి, మురహరి నరసయ్య, గాయం రామిరెడ్డి, దేవి రెడ్డి రాజారామిరెడ్డి, ముక్కు నాసర రెడ్డి, చీకటి వెంకట సుబ్బయ్య, కోటపాటి శేషయ్య, కూరాకు బాల నారాయణ, సుమిత్ర తిరుపతిరెడ్డి, పగడాల శ్రీరాములు రెడ్డి, మాసపోగు ఎర్రయ్య, కత్తి కిషోర్, కత్తి అజయ్, సుంకిశాల కృపయ్య, వేసపోగు ప్రతాప్, వేసే పోగు రాజేష్, ముప్పళ్లపాడు గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దిరిసనం హనుమారెడ్డి, దిరిసనం వెంకటేశ్వర రెడ్డి, గోర వెంకట రంగయ్య, కొటికల వెంకటేష్, కొటికల బాలబాదుల్ల, తిరుమల బాల చెన్నయ్య, దమ్ము చెన్నకేశవులు, కొటికల బాలచంద్రుడు, బొప్పరాజు నాగేశ్వరరావు, వెండిదండి వెంకటరమణ, వెండిదండి గోపాల్ రెడ్డి, బొప్పరాజు పరశురాం, కొటికల సాయి, తదితర తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నామినేషన్ దాఖలు చేసిన వైకాపా అభ్యర్థి బుర్రా మధుసూదన్‌రావు

కందుకూరు, మేజర్‌న్యూస్: కందుకూరు అసెంబ్లీ నియోజవర్గం నుంచి పోటీ చేస్తున్న అభ్యర్థులు తమ నామినేషన్ దాఖలు చేస్తున్నారు. సోమవారం వైకాపా కందుకూరు అసెంబ్లీ అభ్యర్థి బుర్రా మధుసూధన్ రావు తన నామినేషన్ దాఖలు చేశారు. అలాగే కందుకూరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గౌస్‌మొహిద్దీన్ నామినేషన్ దాఖలు చేయడం జరిగింది. ఇండిపెండెంట్‌గా పొడపాటి హరిబాబు, వైకాపా నుంచి మరోసెట్‌ను దాడికొండ రాంబాబు దాఖలు చేయడం జరిగింది. వైకాపా అభ్యర్థి బుర్రా మధుసూదన్‌ఈనెల 24న మరో సెట్ దాఖలుచేయనున్నారు.





# రాష్ట్ర భవిష్యత్తు కోసమే పొత్తు: కోటపాటి జనార్దన్ రావు

పామూరు మేజర్‌న్యూస్: రాష్ట్ర అభి వృద్ధి, సంక్షేమం కోసమే టిడిపి జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు బిజెపితో పొత్తు పెట్టుకున్నారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కోటపాటి జనార్ధన్‌రావు అన్నారు. సోమవారం మండలంలోని బొట్లగూడూరు గ్రామంలోని కోటపాటి జనార్ధనరావు నివాసంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సం దర్భంగా కోటపాటి జనార్ధన్‌రావు మాట్లా డుతూ బిజెపితో పొత్తు పెట్టుకున్నందున వైసీపీ వారు ముస్లింలను రెచ్చగొట్టడం దుర్మార్గం అన్నారు. రానున్న ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అఖండ విజయం సాధించడం ఖాయం అన్నారు. రాబోయే



ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి 22 సీట్లు కంటే ఎక్కువ వచ్చే ప్రసక్తే లేదని సర్వేలే తెలియన్నారు. ప్రజల్లో మార్పు మొదలైంది అన్నారు. రాబోయేది తెలుగు దేశం పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని రాష్ట్రం అభివృద్ధిలో పరుగులు పెట్టాలంటే కేంద్రం సహా యం ఖచ్చితంగా అవసరమని అందుకే బిజెపితో పొత్తు పెట్టుకోవడం జరిగింద న్నారు. తెలుగుదేశం పార్టీ కనిగిరి ఎమ్మె ల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసిం హారెడ్డి నామినేషన్ కార్యక్రమం ఈనెల 24న నామినేషన్ కార్యక్రమం జరుగు తుందన్నారు. 40 వేల టిడిపి, జనసేన, బిజెపి శ్రేణులు తో కలిసి నామినేషన్ వేయటం జరుగుతుం దన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, లక్ష్మీ నరసాపురం ఎంపీటీసీ సభ్యులు బొల్లా నరసింహారావు, టిడిపి నేతలు యారవ శ్రీనివాసులు, మార్నేని రామకృష్ణ, గుర్రం వెంకటేశ్వర్లు, పువ్వాడి రామారావు, గుంటుపల్లి దశరథ రాములు, సయ్యద్ అమీర్ బాబు, యిర్రి కోటిరెడ్డి, దారాపనేని కొండబాబు, దేవరపు మాల్యాద్రి చౌదరి, మోరుబోయిన హుస్సేన్ రావు యాదవ్, కోటపాటి నరసింహారావు,గుర్రాల నాగేశ్వరరావు, కోటపాటి రాజా, కోట చిన్న వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారికి ఆర్థిక సాయం చేసిన ఆకుపాటి



పామూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని అంకాలమ్మ వీధి ఏకలవ్య నగర్ నందు నివాసం ఉంటున్న దాసరి హరి కృష్ణ గంగమ్మల కుమార్తె అలకనంద కాలేయ సమస్యతో బాధపడుతూ ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నట్లు తెలు సుకున్న ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి ఆకుపాటి రమణయ్య బాధితురాలకి రూ.5వేలు ఆర్థిక సాయం చేశారు. చిన్నారికి ఆర్థిక సహాయం చేయడం పట్ల వారు ఆకుపాటి రమణయ్యను అభినందించారు. ఈ కార్యక్ర మంలో ఆఫ్రిద్, ఏకలవ్య నగర్ ప్రజలు పాల్గొన్నారు.

## టీడీపీ ఇంటింటి ప్రచారం



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని పందిలపల్లి గ్రామం నందు ఎన్నికల డోర్ టు డోర్ క్యాంపెనింగ్ మద్దులూరి మాలకొండయ్య కుమార్తె గోరిపర్తి శివ నారాయణ దేవి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకురాలు సజ్జ హేమలత నిర్వహించారు. రానున్న ఎన్నికలలో చీరాల అభ్యర్థి మద్దులూరి మాలకొండయ్య గెలుపే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలను, బీసీ డిక్లేషన్ ద్వారా వచ్చు ప్రయోజనాలను ప్రజలకు వివరించి ఎన్నికలలో సైకిల్ గుర్తుకు ఓటు వేసి కొండయ్యని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పందిలపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు బాలచంద్ర, బెంగళూరు టిడిపి బి.ఫారం బిందు తెలుగుదేశం జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## టెన్త్ ఫలితాలలో రాయల్ హైస్కూల్ టౌన్ ఫస్ట్



మార్టూరు, మేజర్‌న్యూస్: 2023-2024 సంవత్సరానికి టెన్త్ ఫలితాల లో రాయల్ హైస్కూల్ టౌన్‌లో పస్ట్ ర్యాంక్ సాధించారు. ఈ మేరకు సోమవారం విడుదల చేసిన పది ఫలి తాలలో రాయల్ హైస్కూల్‌లో విద్య నభ్యసిస్తున్న మార్టూరు మండలం నాగరాజుపల్లి గ్రామానికి చెందిన తాత మహేష్ బాబు తండ్రి రామాంజనేయులు 590 మార్కులు సాధించి మార్టూరు టౌన్‌లో పస్ట్ ర్యాంక్ సాధించారు. దీంతో తల్లిదండ్రులు బంధువులు హర్షం వ్యక్తం చేశారు. రాయల్ హై స్కూల్ యాజమాన్యం సంస్థ అండ్ కరస్పాండెంట్ పేరం రవీంద్రబాబు, ఇన్చార్జి కే.మధుబాబు, ప్రిన్సిపాల్ మహేష్ బాబుకి శుభాకాంక్షలు తెలిపారు.

## నామినేషన్‌కి భారీగా తరలిన టీడీపీ శ్రేణులు



దొనకొండ, మేజర్‌న్యూస్: దర్శి నియోజకవర్గ టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థిగా డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి దర్శిలో సోమవారం నామినేషన్ దాఖలు చేశారు. ఈకార్యక్రమానికి దొనకొండ మండలంలోని అన్ని గ్రామాల నుంచి టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలి వెళ్లారు. దర్శిలో ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథులుగా హాజరైన టిడిపి నాయ కులు ప్రజలు బ్రహ్మరథం పడుతూ ఘన స్వాగతం పలి కారు. అభిమానుల మధ్య ఎర్రటిఎండను సైతం లెక్క చేయకుండా భారీగా హాజరైన ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ అభివాదం చేస్తూ ముందుకు సాగి తాసిల్దార్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు.

## రైజ్‌లో జాతీయ స్థాయి భారత్ ఎడ్యుకేషన్ ఎక్స్ లెన్స్ అవార్డ్స్ పంట

ఒంగోలు, మేజర్‌న్యూస్: వల్లూరు సమీపంలో రైజ్ కృష్ణ సాయి గ్రూప్ ఇంజనీరింగ్ విద్యా సంస్థలకు వివిధ విభాగాలలో బ్రైనో విజన్ వారు జాతీయ స్థాయిలో భారత్ ఎడ్యుకేషన్ ఎక్స్ లెన్స్ సంస్థ అవార్డ్స్ ను పొందినట్లు సెక్రటరీ శిద్దా హనుమంత రావు తెలిపారు. అందులో భాగంగా రైజ్ కృష్ణ సాయి ప్రకాశం గ్రూప్ విద్యా సంస్థకు ఉత్తమ కాలేజీ, డాక్టర్ భాస్కర రావుకి బీష్మాచార్య అవార్డు (ఉత్తమ ప్రిన్సిపాల్‌ను ప్రదానం చేశారు. రైజ్ కృష్ణ సాయి గాంధీ గ్రూప్ విద్యాసంస్థకు ఉత్తమ కాలేజీ, డాక్టర్ సుబ్రహ్మణ్యంకి బీష్మాచార్య అవార్డు, ఉత్తమ ప్రిన్సిపాల్‌ను, ఉత్తమ అధ్యాపకుడు అవార్డు జాన్ (ఇసిఇ విభాగం)ను ఈనెల 21న ఆదివారం విశాఖపట్నంలోని ఆంధ్ర యూనివర్సిటీలోని డాక్టర్ వైవియస్ ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో ఎఐసిటిఇ చీఫ్ కోఆర్డినేట్ ఆఫీసర్ డాక్టర్ బుద్దా చంద్రశేఖర్, ఆంధ్ర యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫసర్ ప్రసాద్ రెడ్డి, నానో టెక్నాలజిస్ట్ డాక్టర్



రామేశ్వర రావు, సిట్కో హెల్త్ కేర్ ప్రై.లిమిటెడ్ కృష్ణ ప్రసాద్, సిఇఓ ప్రెన్యూర్ డాక్టర్ విశ్వనాధ్ తదితరులు చేతుల మీదుగా ఈ అవార్డ్స్ ప్రదానం జరిగింది. ఈ సందర్భంగా రైజ్ గ్రూప్ విద్యాసంస్థల గౌరవ చైర్మన్ ఇస్కాల చిన రంగమన్నారు, సెక్రటరీ శిద్దా హనుమంత రావు, ట్రెజరర్ శిద్దా భారత్, రాగ చీఫ్ అడ్వైజర్ శిద్దా ప్రవల్లిక ప్రిన్సిపల్స్‌ని, అధ్యాపకులని అభినందించారు.

## భారీ ర్యాలీతో కొండేపికి బయలుదేరిన మంత్రి సురేష్

టంగుటూరు, మేజర్‌న్యూస్: రాష్ట్ర పురపాలక, పట్టణాభి వృద్ధి శాఖ మంత్రి, కొండేపి వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిమూలపు సురేష్ సోమవారం కొండపిలో నామినేషన్ వేయుటకు టంగుటూరు నుండి భారీ ర్యాలీతో కొండేపికి వెళ్లారు. మంత్రి సురేష్ పలువురు నాయకులు సింగరా య కొండ నుండి ప్రత్యేక వాహనంలో ప్రజలకు అభివాదం చేస్తూ మధ్యాహ్నం 12 గంటలకు టంగుటూరు చేరుకు న్నారు. టంగుటూరుకి రాగానే మండల వైకాపా నాయ కులు మంత్రి ఆదిమూలపు సురేష్‌కు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి ఆదిమూలపు సురేష్, ఒంగోలు వైకాపా పార్లమెంట్ అభ్యర్ధి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిలు టంగుటూరు ట్రంక్ రోడ్డులోని నాలుగు కూడలి వద్ద గల భారతరత్న అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్, మహాత్మ జ్యోతి రావు పూలే విగ్రహాలకు పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం టంగుటూరు నుండి మంత్రి ఆది మూలపు సురేష్ పలువురు నాయకులు ప్రత్యేక వాహనంపై ప్రజలకు అభివాదం చేస్తూ కొండేపికి భారీ ర్యాలీతో



కొండేపికి నామినేషన్ వేయటానికి బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో మండల వైకాపా అధ్యక్షులు మల్లవరపు రాఘవరెడ్డి, ఎంబీసీ డైరెక్టర్ పుట్ట వెంకట్రావు, పార్టీ నాయకులు ఆనం సత్యనారాయణ రెడ్డి, బోట్ల రామారావు, జడ్పిటిసి అరుణ, బీసీడి ఉదయ్ కుమార్, ఆలకూరపాడు సర్పంచ్ బిళ్ళ ఝాన్సీ, నాయకులు చెక్క రాజేశ్వరరావు, సురేంద్ర, ప్రభుదాసు, డేవిడ్ రాజు, పేర్రాజు, పలువురు నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## కనిగిరి అసెంబ్లీకి 3 నామినేషన్లు ఉగ్ర, దద్దాల నామినేషన్





కనిగిరి, మేజర్‌న్యూస్: సార్వత్రిక ఎన్నికలకు సంభందించి సోమవారం 3 నామినేషన్లు దాఖలు చేసినట్లు కనిగిరి అసెంబ్లీ నియోజకవర్గం ఎన్నికల అధికారి పాలపర్తి జాన్ ఇర్విన్ తెలిపారు. కనిగిరి టీడీపి ఎమ్యెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సోమవారం ఒక సెట్ నామినేషన్‌ను ఎన్నికల అధికారి పాలపర్తి జాన్ ఇర్విన్‌కు అందజేశారు. అలాగే వైఎస్ఆర్సిపి ఎమ్యెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న దద్దాల నారాయణ యాదవ్ రెండో సెట్ నామినేషన్‌ను దాఖలు చేశారు. అలాగే టీడీపి తరుపున యరమరెడ్డి విజయలక్ష్మి ఒక సెట్ నామినేషన్ ఎన్నికల అధికారి ఆర్డీవో పాలపర్తి జాన్ ఇర్విన్‌కు అందజేశారు. టీడీపి అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఈ నెల 24 న ,వైసీపి అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్ 25న తమ



అనుచరగణంతో కలిసి భారీ ర్యాలీతో వచ్చి నామినేషన్లు వేయనున్నారు. నామినేషన్ కార్యక్రమంలో ఉగ్ర వెంట కేటీఆర్ విద్యాసంస్థల అధినేత కుందురు తిరుపతిరెడ్డి, దద్దాల వెంట మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫూర్, ఎంపిపి దంతులూరి ప్రకాశం, జడ్పిటీసి సభ్యులు మడతల కస్తూరిరెడ్డిలు ఉన్నారు.

## పదోతరగతి ఫలితాల్లో 94 శాతం ఉత్తీర్ణత





కొండపి, మేజర్‌న్యూస్: 2023 - 24 వి ద్యా సంవత్సరానికి సంబంధించి, సోమ వారం విడుదలై న పదో తరగతి ఫలి తాలో కొండపి మండలంలో 94 శాతం మంది విద్యార్థులు ఉతిర్ణత సాధించా రు. మండలంలో 12 ప్రభుత్వ, ప్రైవేట్ ఉన్నత పాఠశాల ల నుంచి,605 మండి విద్యార్థులు పరీక్ష రాయగా 571మంది ఉతిర్ణత సాధించిన్నట్లు ఎంఈవో కె.సు రేఖ తెలిపారు. కొండపి అంబేద్కర్ గురు కుల పాఠశాల విద్యార్థిని శశిరేఖ 566 మార్కులు సాధించి ప్రభుత్వ పాఠశాల లో మండలంలోనే ప్రధమ స్థానంలో నిలిచారు. ప్రైవేట్ పాఠశాలల విభా గంలో కె.ఉప్పలపాడు పాపారావు హై స్కూల్ విద్యార్థి వై.రేణి 595 మార్కులు సాధించి పదో తరగతి ఫలితాలో మండలంలో మొదటి స్థానంలో నిలి చారు. అలాగే కొండపి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థి కె. మనోహర్ 530-600, జడ్పిహెచ్ఎస్ పెట్లూరు బీ.వినిల 527, నేతివారిపాలెం బీ.రాజ్ కుమార్ 547, ముప్పవరం వి.దత్త కుమారి 506, వెన్నూరు వై. అఖిల్ 531, కె.ఉప్పల పాడు పి.శ్రీవర్షిత 561, పెద్దకండ్లగుంట ఏ. కార్తీక్ 557, పెట్లూరు సహజనం దభారతి హైస్కూల్ సీ.హెచ్. నిరీక్షణ 590, కొండపి శాంతినికేతన్ హైస్కూల్ ఎం.తేజేశ్వర్ రెడ్డి 589, హ్యాపీ కిడ్స్ హై స్కూల్ పి.వెంకట రవీంద్ర 580 పాఠశాలలో ప్రధమ స్థానంలో నిలిచారు.

## గుండె పోటుతో ఎంపీటీసీ కుమారుడు మృతి



పామూరు, మేజర్‌న్యూస్: మండలం లోని చిలంకూరు ఎంపీటీసీ పిరికిటి సుబ్బరత్తమ్మ కుమా రుడు పిరికిటి నాగ సాయి (23) గుండె పోటుతో మృతి చెందారు. అనారోగ్యంతో గత కొన్ని రోజులుగా ఒంగోలు వైద్యశాలలో చికిత్స పొందుతున్న ఆయన సోమవారం ఉద యం గుండె పోటు వచ్చింది. దీంతో ఆ యన మృతి చెందారు. కుమారుడి మృతి తో పిరికిటి వెంకట నారాయణ కుటుం బం తీవ్ర విషాదంలో మునిగి పోయింది.

# ఆంక్షల్లేని సంక్షేమ పథకాలు అందిస్తాం: ఎమ్మెల్యే గొట్టిపాటి

## తిమ్మాయపాలెం గ్రామంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే





అద్దంకి, మేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే అమలు చేసే సూపర్ సిక్స్ పథకాలను అర్హులైన వారికి ఎటువంటి ఆంక్షలు లేకుండా అమలు పరుస్తామని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ అన్నారు. మండలంలోని తిమ్మాయిపాలెం గ్రామంలో సోమవారం సాయంత్రం ఉమ్మడి కూటమి అభ్యర్థి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ ప్రజల సమస్యలను తెలుసుకుంటూ ముందుకు సాగారు. మే 13వ తేదీన జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తిమ్మాయపాలెం సమీపంలోని గుండ్లకమ్మ నదిని వైకాపా ఇసుకాసురులు ఇసుకను తరలించి కోట్లాది రూపాయలు గడించి గుల్ల చేశారన్నారు. ఐదేళ్లలో 40 కోట్ల టన్నులకు పైగా ఇసుకతవ్వి 40 వేల కోట్లు దోచేసిన ఇసుకాసురుడుగా మారిన సీఎం జగన్ రెడ్డి చరిత్రలో నిలిచిపోయారని తెలిపారు. వైకాపా ప్రభుత్వ హయాంలో ఇసుక ధర ఇష్టానుసారంగా పెంచి సామాన్య ప్రజలకు అందుబాటులో లేకుండా చేసి వైసిపి నాయకులు దోచుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ లో కూటమి అధికారంలోకి రావడం ఖాయమని చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా రాష్ట్రంలో ఆంక్షలు లేని సంక్షేమ పథకాల అమలు చేస్తారన్నారు. రాష్ట్రంలో జగన్ రెడ్డి నాయకత్వంలో దళితులపై అరాచక పాలన సాగుతోందని ఈ అరాచక పాలనకు దళితులు, గిరిజనులు, పెద్ద సంఖ్యలో భలవుతున్నారని అన్నారు. ప్రశ్నిస్తే దాడులు అక్రమ కేసులు బనాయిస్తున్నారని అంతేకాక 4426 కోట్ల ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు దారిమల్లించారని అన్నారు. తెదేపా హయాంలో ఎస్సీ కార్పొరేషన్ల ద్వారా కోట్లాది రూపాయలు ఖర్చు చేసి జెసిబిలు, ఇన్నోవా కార్లు, ట్రాక్టర్లు, రాయితీతో అందించామని, కానీ వైకాపా ప్రభుత్వంలో కార్పొరేషన్ లో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు కూడా జీతాలు ఇవ్వలేని పరిస్థితి నెలకొందన్నారు. రాష్ట్రానికి జగన్మోహన్ రెడ్డి ఏం చేశాడో చెప్పుకోలేక డ్రామాలకు తెర తీస్తున్నారని విమర్శించారు. పెన్షన్ల విషయంలో జగన్ చేసిన కుట్రలు ఆడిన గులకరాయి డ్రామాను ప్రజలు ఛీ కొట్టారని దుయ్యబట్టారు. ఆంధ్రప్రదేశ్ సంక్షేమం కోసం అన్ని రంగాల ప్రగతి కోసం స్వర్ణాంధ్రప్రదేశ్ నిర్మాణం కోసం చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా, జనసేన, బిజెపి నేతలు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## 19వ వార్డులో టిడిపి ఎన్నికల ప్రచారం



మార్కాపురం, మేజర్న్యూస్: పట్టణంలోని 19వ వార్డులో ఇంటింటికి మన కందుల ఎన్నికల ప్రచారం మార్కాపురం నియోజకవర్గ తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీల ఉమ్మడి అభ్యర్థి కందుల నారాయణ రెడ్డి సతీమణి కందుల వసంత లక్ష్మి మరియు జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇన్చార్జి ఇమ్మడి కాశీనాథ్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా వారు ప్రతి ఇంటికి వెళ్లి తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి కందుల నారాయణ రెడ్డిని, ఒంగోలు పార్లమెంట్ కూటమి ఉమ్మడి అభ్యర్థి మాగుంట శ్రీనివాసులు రెడ్డిని గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం నాయకులు, జనసేన నాయకులు, బిజెపి నాయకులు, తెలుగు మహిళలు, 19వ వార్డు నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

## పది ఫలితాల్లో బాలికలదే పై చేయి

జరుగుమల్లి, మేజర్న్యూస్: మార్చిలో జరిగిన పదవతరగతి పరీక్ష ఫలితాల్లో సోమవారం వెలబడటంతో జరుగుమల్లి మండలం కామేపల్లి జెడ్పి ఉన్నత పాఠశాల బాలికలదే పై చెయ్యి అయింది. ఈ మండలంలో 356 మంది





విద్యార్థులు పరీక్షలు రాయగా అందులో 345 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు మండల విద్యాశాఖ అధికారి బి.నాగేంద్ర వదన్ సోమవారం విలేకరులకు ఒక ప్రకటనలో తెలిపారు. అయితే కామేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చదువుతున్న విద్యార్థి కె.యశ్వని 588 మార్కులు సాధించి మండలంలో మండలంలో మొదటి స్థానం సాధించిన విద్యార్థి అలాగే కామేపల్లి గ్రామ పరిధిలో ఉన్న సాహస పాఠశాలలో కే.కీర్తన 581 మార్కులు సాధించి మండలంలో రెండవ స్థానం సాధించినట్లు అలాగే మూడవ స్థానం కామేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని జి.చందిత 580 మార్కులు సాధించినట్లు మండల విద్యాశాఖ అధికారి బి.నాగేంద్ర వదన్ తెలిపారు.

## చందలూరుపాడులో టిడిపి ఎన్నికల ప్రచారం

వెలిగండ్ల, మేజర్న్యూస్: కనిగిరి నియోజకవర్గం ఎన్డీయే కూటమి అభ్యర్థి డా.ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి గెలుపే లక్ష్యంగా కంకణంపాడు పంచాయతీ కంకణంపాడు ఎస్సీ పాలెం చందులూరుపాడు గ్రామంలో ప్రతి గడప గడపకి వెళ్లి టీడీపీ ప్రభుత్వం ఏర్పడిన తరువాత చంద్రబాబు నాయుడు అమలు చేసే సంక్షేమ పథకాలు -ఇక్కడ స్థానికంగా ఉగ్ర చేసే



అభివృద్ధి గురించి చెప్పూ, వచ్చే మే నెల 13వ తేదీ న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో సైకిల్ గుర్తు కు ఓటు వేసి మన అసెంబ్లీ అభ్యర్థి డా. ఉగ్రని, పార్లమెంట్ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులు రెడ్డిని ఇరువురుని కూడా అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి తనయుడు జయసింహా రెడ్డి. పారిశ్రామికవేత చిలకల కృష్ణారెడ్డి టీమ్ 2 సమన్వయకర్త యద్దనపూడి సాలొమోను రాజు ఆధ్వర్యంలో ప్రజలు అభ్యర్థించటం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల టిడిపిఅధ్యక్షులు ముత్తి రెడ్డి వెంకటరెడ్డి మండల క్లస్టర్ ఇంచార్జ్ కారంపూడి వెంకటేశ్వర్లు, బత్తుల నారాయణ రెడ్డి, ప్రసాదు, రావి గురుస్వామి, ముక్కు వెంకటేశ్వర్లు మంగమ్మ, చిన్ని, షహనాజ్, పోకల పుల్లారెడ్డి, మల్లెల అంకయ్య, కోటికల కొండయ్య, నారాయణ, మనోహర్, పల్లెపోగు యోహాన్, నాసర్ మాల్యాద్రి, పేతురు, టీడీపీ నాయకులతో కలిసి మండలం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## కాటి మార్క్ నామినేషన్ ధాఖలు

చీరాల, మేజర్ న్యూస్: బహుజన సమాజ్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కాటి మార్క్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తూ నామినేషన్ పత్రాన్ని అధికారికి అందజేశారు. స్థానిక నామినేషన్ కేంద్రానికి అభ్యర్థి కాటి మార్క్ సోమవారం తన నామినేషన్ పత్రాన్ని అధికారికి అందజేశారు. ఈ సందర్భంగా కాటి మార్క్ మాట్లాడుతూ రాజ్యాంగాన్ని మార్చాలని భావిస్తున్న బీజేపీకి దేశ ప్రజలు ఓటుతో సరైన బుద్ధి చెబుతారని అన్నారు. రాజ్యాంగ హక్కులు అందరికీ సమానంగా అందాలంటే బహుజన సమాజ్ పార్టీ అధికారంలోకి రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ అభ్యర్థి జగన్మోహనరావు, రవి కుమార్, భగత్‌సింగ్, భాస్కర్‌రావు తదితరులు పాల్గొన్నారు.



## చీమకుర్తిలో ఆర్.ఓ.వద్ద దాఖలు చేసిన నామినేషన్లు

చీమకుర్తి, మేజర్న్యూస్ః చీమకుర్తిలోని ఆర్.ఓ.కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అదికారి, జాయింట్ కలెక్టరు ఆర్.గోపాలకృష్ణకు సోమవారం నామినేషన్లు దాఖలు చేసిన వారి వివరాలు.... కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి పాలపర్తి విజేష్ రాజ్ ఒక సెట్టు నామినేషను పత్రాలు, వైఎస్సార్‌పార్టీ అభ్యర్థి మేరుగ నాగార్జున రెండు సెట్లు నామినేషను పత్రాలు, ఇండిపెండెంట్ అభ్యర్థి మందా శరత్‌బాబు ఒక సెట్ నామినేషన్ పత్రాలు, రాడికల్‌పార్టీ ఆఫ్ ఇండియా అభ్యర్థి సి.హెచ్.రాంబాబు ఒక సెట్టు నామినేషన్, లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఇస్తర్ల శంకరయ్య రెండు సెట్ల నామినేషను పత్రాలను, పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా అభ్యర్థి తాళ్లూరి నాగరాజు ఒక సెట్టు నామినేషన్ పత్రాలను, బిఎస్పీ అభ్యర్థి కైలా వెంకట్రావు రెండవ సెట్ నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అదికారి, జాయింట్ కలెక్టరు ఆర్.గోపాల్కృష్ణకు అందజేశారు.

## చీమకుర్తిలో ప్రభుత్వ మద్యం దుకాణాన్ని తనిఖీ చేసిన జాయింట్ కలెక్టరు

చీమకుర్తి, మేజర్న్యూస్ః మద్యం విక్రయాలల్లో అవకతవకలు జరిగితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని జాయింట్ కలెక్టరు ఆర్.గోపాలకృష్ణ హెచ్చరించారు. సోమవారం జాయింట్ కలెక్టరు చీమకుర్తి పట్టణంలోని ప్రభుత్వ మద్యం దుకాణం (షాపు నెంబరు 8220)ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. షాపులోని మద్యం నిల్వలను, స్టాక్ రిజిష్టరును ఆయన పరిశీలించారు. వాస్తవ నిల్వలకు, రిజిష్టర్‌లోని వివరాలకు పొంతన లేకపోవటంతో సిబ్బందిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మద్యం విక్రయాలల్లో ఎలాంటి అవకతవ కలు జరుగకుండా చూడాలని సెబ్ మరియు ఎక్సైజ్ సూపరింటెండెంట్‌లను జాయింట్ కలెక్టరు ఆదేశించారు.



## శ్రీకామాక్షిసమేత చంద్రమౌళీశ్వరస్వామి దేవస్థానంలో పూజలు

సి.ఎస్.పురం, మేజర్న్యూస్: మండల కేంద్రమైన సిఎస్ పురం పట్టణంలోని అతిపురాతన మహిమాన్విత శివాలయం శ్రీకామాక్షి సమేత చంద్రమౌళీశ్వర స్వామి దేవస్థానంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం స్వామివారికి అర్చకులు శ్రీకృష్ణశర్మ అధ్వర్యంలో మండల ప్రముఖులు, వైసీపీ టియుసి జిల్లా అధ్యక్షుడు మేకల చినతిరపతయ్య యాదవ్(బాలు) దంపతులు ఉభయులుగా పంచామృత ఫలాభిషేకం పూజలు నిర్వహించారు. అనంతరం అలంకరణ చేసి పూజలు నిర్వహించి ఉభయులకు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.



## ఏటీఎం నగదు దొంగతనం కేసులో ముద్దాయి మహేష్ ఆత్మహత్య

సంతనూతలపాడు, మేజర్న్యూస్: ఈనెల 18వ తేదీ ఒంగోలు కర్నూల్ రోడ్‌లో ఉన్న ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ ఆవరణలో ఆగి ఉన్న ఏటీఎం క్యాష్ నింపే వాహనం నుండి నగదు దొంగతనం చేసిన కేసులో మొదటి ముద్దాయి అయినా సన్నమూరి. మహేష్(22) ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటు చేసుకున్నది. మృతుడు మహేష్ మండలంలోని కామేపల్లివారిపాలెం గ్రామం కంసలి కులానికి చెందినవారు. మృతుడు మహేష్ శనివారం తన స్వగృహం కామేపల్లి వారి పాలెం గ్రామానికి బెయిల్ పై వచ్చారు. మహేష్ తన గృహంలో ఉరి వేసుకుని మృతి చెందిన విషయం సోమవారం ఉదయం తన తల్లిదండ్రులు గుర్తించారు. మృతుడు తండ్రి సన్నమూరి వెంకటేశ్వర్లు సంతనూతలపాడు పోలీసు వారికి సమాచారం అందించారు. ఈ మేరకు సంతనూతలపాడు ఎస్సై దేవకుమార్ సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. మృతుడు వెంకటేశ్వర్లు నుండి ఎస్సై దేవకుమార్ వాంగ్మూలం తీసుకున్నారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఒంగోలు రిమ్స్ హాస్పిటల్ కి తరలించారు. ఎస్సై దేవ్ కుమార్ వెంట తమ సిబ్బంది పవన్ కుమార్, స్పెషల్ బ్రాంచ్ పోలీస్ రమేష్ ఉన్నారు.



## చీమకుర్తిలో మీడియా పాయింట్లు ఏర్పాటు

చీమకుర్తి, మేజర్న్యూస్ః సాధారణ ఎన్నికల సమాచారం ఇచ్చేందుకు జాయింట్ కలెక్టరు, ఎన్నికల రిటర్నింగ్ ఆదేశాల మేరకు ఆర్.గోపా లకృష్ణ ఆదేశాల మేరకు ఆర్.ఓ. కార్యాలయం సమీ౯ంలో రెండు మీడియా పాయిం ట్లును ఏర్పాటు చేసిన ఎంపిడిఓ రాఘువేంద్ర తెలిపారు.



## ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించాలి

- ఓటర్లకు డీఎస్పీ హెచ్చరిక



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మే 13వ తేదీన జరిగే సార్వతిక ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించాలని ఒంగోలు డిఎస్పి కిషోర్ బాబు పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం జరుగుమల్లి మండలం తుమ్మాడు గ్రామం ఒంగోలు డిఎస్పి కిషోర్ బాబు సింగరాయకొండ సిఐ రంగనాథ్ ఓటర్ల అభ్యర్థులతో ఎన్నికల ప్రచారం ఎన్నికల విషయంపై అవగాహన కార్యక్రమం చేపట్టారు. మే 13న జరిగే ఎన్నికల్లో దృష్టిలో ఉంచుకుని ప్రస్తుతం ఎన్నికల కోడ్ లో ఉన్నందువల్ల గుంపులు గుంపులుగా ఉండరాదని ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటును వేసుకునే విధంగా చూసుకోవాల్సిన బాధ్యత తమపై ఉందన్నారు ఎవర్ని చూసి భయపడకుండా స్వేచ్ఛగా ఓటును వేసుకోవాలన్నారు. ఈ ఎన్నికలు కోడ్ ఉన్నందున ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరిగిన గొడవలకు పాల్పడిన జైలు శిక్ష తప్పదని ఒంగోలు డిఎస్పి కిషోర్ బాబు ఈ సందర్భంగా పేర్కొన్నారు. వీరి వెంట సింగరాయకొండ ఎస్సై టి.శ్రీరామ్, జరుగుమల్లి ఎస్ఐ వి.వెంకటేశ్వరరావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## 10వ తరగతి విద్యార్థులు 98.5శాతం ఉత్తీర్ణత

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: పదో తరగతి పరీక్షల్లో వెలిగండ్లజిల్లా పరిషత్ హైస్కూల్ నందు 137 మంది గాను ఇరువురు ఫెయిల్ అయినట్లు ప్రధాన ఉపాధ్యాయులు వీరాచారి తెలిపారు హైస్కూల్ ఉత్తీర్ణశాతం 98.5శాతం ఇంగ్లీష్ వీడియోలో 89 మంది గాను 88 మంది పాస్ అయినట్లు ఆయన తెలిపారు. అలాగే తెలుగు మీడియంలో 48 మందికి గాను 47 మంది పాసైనట్లు ఆయన అన్నారు. ఇంగ్లీష్ మీడియంలో ఒకరు తెలుగు సబ్జెక్టులో ఫెయిల్ అయ్యారు తెలుగు మీడియంలో సోషల్ పరీక్షలో ఒకరు ఫెయిల్ అయినట్లు ఆయనతో తెలిపారు. హైస్కూలు నందు పదో తరగతిలో 580 మార్కులతో జె.మేరీ జాస్మిన్ పాఠశాల ఫస్టు వచ్చినది. మొగులూరు జిల్లా పరిషత్ హైస్కూల్ నందు ఒకరు ఫెయిల్ గాక అక్కడ ఒక విద్యార్థి 587 మార్కులు సాధించారు. ఉమ్మడి చెరువు హైస్కూల్ నందు నలుగురు విద్యార్థులు ఫెయిల్ అయ్యారు. స్థానిక కస్తూరిబా స్కూల్ నందు 37 మంది పరీక్షలు రాయగా ఒక విద్యార్థిని సోషల్‌లో ఫెయిల్ అయ్యారు.

## పదవతరగతి పరీక్షల్లో మండలంలో 92.07శాతం ఉత్తీర్ణత



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: సోమవారం ప్రకటించిన పదవతరగతి ఫలితాలలో మండలంలో 92.07శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు విద్యాశాఖ వర్గాలు తెలిపాయి. ఈ సందర్భంగా మండలంలోని సిఎస్ పురం 90.65, అంబవరం 96.08, డిజిపేట 69.23, సి.నాగులవరం 97.56, నల్లమడుగుల 90, పెదరాజు పాలెం 100,కెవియన్ యల్ శీలంవారిపల్లె 94.74,అరివేముల 100, కెజిబివి 91.18 శాతం ఉత్తీర్ణత సాధించి నట్లు మొత్తం 353 మంది విద్యార్థులకు గాను 325 మంది పాసైనట్లు తెలిపారు. మండలంలోని పెదరాజు పాలెం హైస్కూలు విద్యార్థిని కె.జ్యోష్ణతేజ 579 మార్కు లు సాధించి మండలంలో ప్రధమస్థానంలో సిఎస్ పురం హైస్కూలు విద్యార్థిని షేక్ అప్సన 567 మార్కులు సాధించి రెండవస్థానంలో వచ్చినట్లు తెలిపారు. ఈ సంద ర్భంగా షేక్ అప్సనను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు షేక్ ఖాదరున్నిసాబేగం ఉపాద్యాయులు అభినందించారు.

# అట్టహాసంగా అన్నా రాంబాబు నామినేషన్

- వేలాదిమంది కార్యకర్తలతో భారీగా ర్యాలీ
- ఎమ్మెల్యే అన్నాను అత్యధిక మెజారిటీతో గెలిపించండి
- వైకాపా ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి
- నామినేషన్‌లో ఎమ్మెల్యే నాగార్జున రెడ్డి, జంకె, ఉడుముల, వెన్నా హనుమారెడ్డి





మార్కాపురం, మేజర్‌న్యూస్: మార్కాపురం నియోజకవ ర్గ వైకాపా అభ్యర్థి, గిద్దలూరు శాసనసభ్యులు అన్నా వెంకట రాంబాబు ఎన్నికల నామినేషన్ సోమవారం వైకాపా నాయకులు కార్యకర్తలు అభిమానుల మధ్య ఘనంగా జరిగింది. ముందుగా ఎమ్మెల్యే అన్నా, వారి కుటుంబ సభ్యులను ఆశీర్వదించి ప్రార్ధనలు నిర్వహించిన మత పెద్దలు. అనంతరం పట్టణంలోని స్థానిక సెవెన్ హిల్స్ దగ్గర నుండి వైకాపా నాయకులు, కార్యకర్తలు, అభిమానుల ఆధ్వర్యంలో ర్యాలీగా బయలుదేరి స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో నామినేషన్ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా అన్నా రాంబాబు, వైకాపా ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి మార్కాపురం ఎమ్మెల్యే నాగార్జున రెడ్డి, ఏపీఐఐసీ చైర్మన్ జిల్లా వైకాపా అధ్యక్షులు జంకె వెంకటరెడ్డి, కంభం మాజీ శాసనసభ్యులు ఉడుముల శ్రీనివాసరెడ్డి, వైకాపా రాష్ట్ర నాయకులు వెన్న హనుమాన్ రెడ్డిలను భారీ గజమాలతో సన్మానించారు. ఈ సందర్భంగా అన్నా రాంబాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతో మార్కాపురం నియోజకవర్గ వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయుచున్నానని, ప్రాణం ఉన్నంతవరకు ప్రజాసేవ లక్ష్యమని, వచ్చే సార్వత్రిక ఎన్నికలలో ఎమ్మెల్యే అభ్యర్థిగా మీ అన్న రాంబాబును, ఒంగోలు పార్లమెంటు అభ్యర్థిగా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి లను ప్రతి ఒక్కరూ రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుపై వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని తెలిపారు. ఒంగోలు ఎంపీ వైకాపా అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ, జగనన్న చేపట్టిన సంక్షేమ పథకాల వలన రాష్ట్రంలో ఎక్కడ చూసినా వైకాపా జెండా ఎగురబాట వేస్తుందని, ఇక్కడ విచ్చేసిన వైకాపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులను చూసి అన్నా రాంబాబు గతంలో సాధించిన మెజారిటీ కంటే ఎక్కువ మెజారిటీని సాధించి పెడతారని, అన్నా రాంబాబు, ఒంగోలు ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అనిన న్ను మీ చల్లని ఆశీస్సులతో అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అన్నారు. ఈ సందర్భంగా మార్కాపురం పట్టణం అంతా జనసంద్రంగా మారింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని వైకాపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# చంద్రబాబు నాయకత్వంతోనే ప్రజాపాలన



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ఉమ్మడి ప్రభుత్వం ప్రజాపాలనకు ప్రజలు సహకరించి టీడీపీ ఉమ్మడి అభ్యర్థులను గెలిపించాలని టీడీపీ నాయకులు అన్నారు. సోమవారం మండలంలోని ఉప్పలపాడు గ్రామంలో ఇంటింటికి తిరిగి ప్రధానమంత్రి నరేంద్రమోడీ, టీడీపీ అధినేత చంద్రబా బునాయుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్రం అన్నిరంగాల్లో అభివృద్ధి చెందుతున్నట్లు అదేవిధంగా ప్రజాసంక్షేమం అందిస్తున్నట్లు సైకోపాలనజు చరమగీతం పాడాలని ప్రజాపాలనకు సహకరించాలని ప్రతిఒక్కరు ఒంగోలు పార్లమెంట్ టీడీపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డి కనిగిరి నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డిని సైకిల్ గుర్తుమీద ఓటువేసి గెలిపించాలని అవినీతి ఆక్రమణలు దోపిడీ దుర్మార్గపు వైసిపి ప్రభుత్వానికి తగిన బుద్ధిచెప్పాలని రాష్ట్రభవిష్యత్ కోసం అహర్నిశలు శ్రమిస్తున్న చంద్రబాబునాయుడు నాయకత్వంలో ఉమ్మడి ప్రభుత్వం ఏర్పాటుకు కృషిచేయాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు బొమ్మనబోయిన వెంగయ్య, ప్రధానకార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు, క్లస్టర్ ఇంచార్జి యన్.సి.మాలకొండయ్య, తెలుగుయువత అధ్యక్షుడు బత్తుల రమణయ్య, ప్రధానకార్యదర్శి చెరుకుపల్లె వెంకటరెడ్డి,నాయకులు కామనబోయిన వెంకటస్వామి, చెరుకుపల్లె తిరుపతిరెడ్డి, కత్తులపల్లి వెంకటసుబ్బారెడ్డి, లాయర్ శ్రీనివాసులు,ఇండ్ల లక్ష్మణ్, కె.రాధయ్య, షేక్ నాయబ్ రసూల్, రష్యా నారాయణ, దుగ్గిరెడ్డి శ్రీనివాసులురెడ్డి, ఇండ్ల శ్రీను,బండారు మల్లికార్జున, కుక్కా తిరపతయ్య, తోట వెంకటేశ్వర్లు, మాదినేని శ్రీనివాసులు, వి.సుబ్బారాయుడు, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆదిమూలపు సురేష్ నామినేషన్‌కు తరలిన వైసీపీ శ్రేణులు



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: సోమవారం కొండేపిలో నిర్వహించిన కొండేపి నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త ఆదిమూలపు సురేష్ బాబు నామినేషన్ ప్రక్రియ కార్యక్రమం నిర్వహించినట్లు మండల వైసీపీ కన్వీనర్ బత్తిన మదన మనోహర్ మండల ఉపాధ్యక్షులు డి.అనిల్ కుమార్ రెడ్డి మండల జేఏసీ కన్వీనర్ టి.రామచంద్రయ్య ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. వావిలేటిపాడు అడ్డరోడ్డు వద్ద జరుగుమల్లి మండల వైసీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు భారీ సంఖ్యలో అక్కడి చేరుకుని సింగరాయకొండ నుంచి వస్తున్న కొండేపి నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త ఆదిమూలపు సురేష్ బాబు టంగుటూరు పోయే క్రమంలో అటు రోడ్డు వద్ద వైసీపీ నేతలు ఆపి గజ దండతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2024లో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కొండేపి నియోజకవర్గంలో వైసీపీ జెండా ఎగరవేయడం ఖాయమంటూ వైసీపీ శ్రేణులు జోష్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# బైక్ ర్యాలీతో నామినేషన్ కి తరలి వెళ్ళిన నాయకులు



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: వైయస్సార్సీపి రేపల్లె నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఈ వూరి గణేష్ సోమవారం నామినేషన్ వేయుటకు రేపల్లె ఆర్డీవో కార్యాలయానికి వెళుతున్న తరుణంలో మండల కేంద్రమైన నిజాంపట్నం నుండి ఎంపీ మోపిదేవి వెంకటరమణారావు సోదరుడు వైసీపీ నాయకుడు మోపిదేవి హరినాథ్ బాబు ఆధ్వర్యంలో వేలాది మంది నాయకులు, కార్యకర్తలను, అభిమానులు, శ్రేయోభిలాషులు, తరలి వెళ్లారు. నిజాం పట్నం అంతా జన సమూహంతో నిండిపోయింది. మోపిదేవి జిందాబాద్ అంటూ యువత వందలాది బైకులు, కార్లు, ఆటోలలో ర్యాలీగా తరలి వెళ్లారు. నిజాం పట్టణంలో మోపిదేవి స్వగృహం నుంచి బయలుదేరిన ర్యాలీ మండుటెండలైన లెక్కచేయకుండా వారి నాయకుడు హరినాథ్ బాబు వెంట తరలి వెళ్లారు. అలాగే అడవుల దేవి సర్పంచ్ సొంటి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో 300 బైకులు, 20 కార్లు, 30 ఆటోలలో నామినేషన్ కి ర్యాలీగా వెళ్లారు. అలాగే మండలంలోని అన్ని పంచాయతీల నుండి సర్పంచుల ఆధ్వర్యంలో వేలాదిమంది రేపల్లె గణేష్ నామినేషన్ కి తరలి వెళ్లారు. వీరందరికీ మోపిదేవి సోదరులు ఆహారం, త్రాగునీరు, సమకూర్చారు హరినాథ్ బాబు వెంట మాజీ జడ్పిటిసి ప్రసాదం వాసుదేవ, సొసైటీ ప్రెసిడెంట్ మరకా శ్రీనివాస రావు, బోట్లు అసోసియేషన్ యూనియన్ ప్రెసిడెంట్ మోపిదేవి శ్రీనివాసరావు, కన్నా శ్రీనివాసరావు, ఎంపీటీసీ నాజర్ ఖాన్, వైసిపి నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు, వేలాది మంది తరలి వెళ్లారు.

## పది ఫలితాల్లో భాష్యం విద్యార్థుల విజయకేతనం



మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణంలోని భాష్యం స్కూల్ విద్యార్థులు పదోతరగతి ఫలితాలలో అత్యధిక ఉత్తీర్ణతను కనబరిచారు. జి.సాయి జశ్వంత్ 591మార్కులు ఎస్.శ్రీనివాస్, బి.జయశ్రీ, ఎన్.మహేందర్ రెడ్డి 574 మార్కులు ఈ అభిరామ్ 573 మార్కులు సాధించారు. అలాగే 500 మార్కులకు పైగా 45 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు ప్రకాశంలో భాష్యం విద్యార్థులు 100శాతం ఉత్తీర్ణతను కనబరిచారు ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కెవి నాగరాజు మాట్లాడుతూ పట్టుదల ఉంటే సాధించలేనిది ఏదీ లేదని తెలిపారు. ప్రకాశం జోన్లో 525 మార్కులతో యావరేజ్‌గా భాష్యం స్కూల్ ఉండడం గమనార్హం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఎం.సుబ్బారెడ్డి, లిటిల్ ఛాంప్స్ ఇంచార్జ్ ఎన్.హేమ సుధా, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## కొల్లూరు శ్రీ సాయి వాసవి విద్యా సంస్థల ప్రతిభ





కొల్లూరు,మేజర్‌న్యూస్: పదో తరగతి పరీక్ష ఫలితాలలో కొల్లూరు లోని శ్రీ సాయి వాసవి విద్యాసంస్థల బొద్దుల సాహితికి 556 మార్కులు, పులివర్తి జగన్మోహన్ కి 550 మార్కులు సాధించినట్లు సోమవారం ఆ సంస్థ డైరెక్టర్ ఉప్పుశ్రీనివాసరావు తెలియజేశా రు.51 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షకు హాజరుకాగా 45 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారని,88 శాతం వచ్చినట్టు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా పరీక్ష ఫలితాలు సాధించిన విద్యార్థులకు డైరెక్టర్ ఉప్పు శ్రీనివాసరావు , ఉపాధ్యా యులు అభినందనలు తెలియజేశారు.

# గొట్టిపాటికి బ్రహ్మారధం పట్టిన ప్రజలు

- వేలాదిగా తరలి వచ్చిన ప్రజలు
- కాపుల ద్రోహి జగన్ - వంగవీటి రాధ
- టిడిపితోనే అభివృద్ధి - ఎమెల్యే గొట్టిపాటి

దర్శి, మేజర్‌న్యూస్: అశేషా జన వాహిని నడుమ విశేషా ప్రజా ధరణతో కలసి పండుగ వాతావరణం లో దర్శి పుర విధులు పసుపు మాయం అవ్వగాడాక్టర్ గొట్టిపాటి లక్ష్మి భారీ జన సందోహం తో నామినేషన్ వేశారు. ఈ నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర కాపు సంఘము నాయకులు, మాజీ ఎమెల్యే వంగవీటి రాధా మాట్లాడుతూ కాపు కులం ద్రోహి జగన్ అని అన్నారు. చంద్రబాబు హయాంలో కాపులకు ఇచ్చిన రిజర్వేషన్‌లను జగన్ తొలగించరాణి అన్నారు. రాష్ట్రం లోని కాపులందరు కూటమి తోనే ఉన్నారని అన్నారు. అద్దంకి ఎమెల్యే గొట్టిపాటి రవి కుమార్ మాట్లాడుతూ టిడిపితో మాట్లాడుతూ టిడిపితోనే అభివృద్ధి సాధ్యం అన్నారు. గొట్టిపాటి కుటుంబం గురుంచి ప్రజలుకు తెలుసునని అన్నారు. అభివృద్ధి చేయటం తప్ప అవినీతి గురుంచి తమ కుటుంబంకు తెలియదని అన్నారు. ఈ సందర్భంగా దర్శి ఎన్.డి.ఎ కూటమి ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి మాట్లాడుతూ నామినేషన్‌కు తరలివచ్చిన అశేష జనవాహినికి రాష్ట్ర టీడీపీ నాయకులు కాపు సంఘం రాష్ట్ర నాయకులు వంగవీటి రాధాకృష్ణ అంటే ఒక వైబ్రేషన్ యువతకు ఇన్స్పిరేషన్





అన్నగారికి నా నామినేషన్ కు విచ్చేసినందుకు నా ప్రత్యేక కృతజ్ఞతలు. పెద్దలు పార్టీ అధ్యక్షులు నూకసాని బాలాజీ, మా బాబాయ్ గొట్టిపాటి రవి , నారపసెట్టి పాపారావు కి, దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చ య్యకి, షేక్ రియాజ్‌కి గోరంట్ల రవికుమార్ కి, పమిడి రమేష్, కి జనసేన బిజెపి ఇతర నాయకులకు కార్యక ర్తలకు అభిమానులకు పేరుపేరునా నమస్కారాలు నా దర్శి ప్రజలారా అక్కాచెల్లెళ్ళారా... అన్న తమ్ము ళ్లారా...తెలుగుదేశం జనసేన బిజెపి కుటుంబ సభ్యు లారా... ప్రకాశం జిల్లా ఆడబిడ్డగా పుట్టినందుకు రుణం తీర్చుకునే అవకాశం కల్పించిన మన అధినేత గౌరవనీయులు చంద్రబాబు నాయుడు కి నన్ను మీ బిడ్డగా తోబుట్టువుగా ఆడబిడ్డగా అక్కాచెల్లెలుగా కూతురుగా మీ అందరూ నన్ను మీ ఇంటి బిడ్డగా ఆదరిస్తున్న దర్శి ప్రాంతంలోని ప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వక నమస్కారాలు పది రోజులుగా నన్ను మీ ఆడబిడ్డ వచ్చిందని మీ ఇంటి బిడ్డ వచ్చిందని మన డాక్టర్ అమ్మ వచ్చిందని ఆశీర్వదిస్తూ దీవెనలు అందిస్తూ అడుగడుగునా నీరాజనాలు పడుతూ నన్ను అభిమానిస్తున్న మీ అందరికీ చేతులెత్తి నమస్కరిస్తున్నా. ఆనాడు మా తాత గొట్టిపాటి హనుమంతరావు, మనవరాలుగా గొట్టిపాటి నర్సయ్య కూతురుగా మీకెప్పుడూ రుణపడి ఉంటానని మీ సేవకురాలుగా పని చేస్తానని హామీ ఇస్తున్నాను. మీ అభిమానం మీ దీవెనలు మీరు చూపిస్తున్న ఆదరణ చూస్తే నాకు బాధ్యత పెరుగుతుంది. చేతులెత్తి నమస్కరిస్తున్నాను. ఒక పెద్దమ్మ చెప్తుంది ఒక పెద్ద నాన్న చెప్తున్నాడు అమ్మా నిన్ను చూస్తుంటే మా ఇంటికి వచ్చిన మీ తాత హనుమంతరావు లాగా ఉన్నావు. మీ తాత లాగా ప్రతి ఇంట్లో నీ ఫోటో పెట్టుకోవాలి మీ తాతగారు మా కోడలికి టీచర్ ఉద్యోగం ఇప్పించారు.. శాశ్వత మంచినీటి అవసరాలు తీరే విధంగా శాశ్వత మంచినీటి పథకాన్ని పునర్నిర్మిస్తాను... నెదర్లాండ్ స్కీమును అభివృద్ధి పర చేందుకు నిధులు సమకూర్చి ఇంటింటికి కుళాయి ల నీటిని ఇప్పిస్తాను... ఫ్లోరిన్ రహిత దర్శిగా మారుస్తాను. ఈ కార్యక్రమం లో తెలంగాణ రాష్ట్ర టిడిపి మహిళా అధ్యక్షురాలు తీరు నగరి జోత్స్న, మాజీ ఎమెల్యే నారపుశెట్టి పాపారావు, డాక్టర్ లలిత్ సాగర్, గొట్టిపాటి భరత్, నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ గోరంట్ల రవి కుమార్, పమిడి రమేష్, జనసేన జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్, మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, బోటుకు రమేష్, బి. జె. పి. ఇంచార్జ్ మాడపాకులు రమేష్, బి. జె. పి జిల్లా ఉపాధ్యక్షులు తిండి నారాయణ రెడ్డి పాల్గొని మాట్లాడారు.

## దర్శి ప్రజలు గొట్టిపాటికి బ్రహ్మారధం



దర్శి, మేజర్‌న్యూస్: ఎన్.డి.ఎ కూటమి ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి దర్శి లోని టిడిపి పార్టీ కార్యాలయం నుండి వేలాది మంది కార్యకర్తలతో ర్యాలీగా వచ్చి నామినేషన్‌లు వేశారు. ఎండను సైతం ప్రజలు లెక్క చేయకుండా మేము సైతం మీ వెంట అంటు మహిళలు, యువకులు ర్యాలీగా బయలు దేరిరారు. అద్దంకి ఎమెల్యే గొట్టిపాటి రవికుమార్, మాజీ ఎమెల్యే నారపుశెట్టి పాపా రావు, తో కలసి వెళ్లి గొట్టిపాటి లక్ష్మి నామినేషన్ దాఖాలు చేశారు. ఆర్.ఓ యం.వి.ఎస్ లోకేశ్వరరావుకు డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి నామినేషన్ పత్రాలను అందచేశారు.

## 24న 'ఉగ్ర' నామినేషన్ కార్యక్రమానికి భారీగా తరలి రావాలి



పామూరు, మేజర్‌న్యూస్: టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహా రెడ్డి కనిగిరిలోని నామినేషన్ వేయు సందర్భంగా జరిగే నామినేషన్ కార్యక్రమానికి భారీగా తరలిరావాలని శ్రీ కుమ్మర శాలివాహన సంఘం అధ్యక్షులు గురజాల శ్రీనివాసులు ప్రజాపతి అన్నారు. 24న కనిగిరిలోని టిడిపి కార్యాలయం నుంచి నామినేషన్ వేసేందుకు ఆర్డీవో కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి మండలంలోని అన్ని గ్రామాల నుంచి టిడిపి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు.

## దర్శిని వ్యాపార అభివృద్ధి కేంద్రంగా మారుస్తా: గొట్టిపాటి లక్ష్మి

దర్శి, మేజర్‌న్యూస్: మార్చేందుకు ప్రణాళికా బద్ధంగా మాజీ శాసనసభ్యులు పెద్దలు పాపారావు, పిచ్చయ్య, రమేష్, ఇతర పెద్దల సహకారంతో అభివృద్ధి చేసేందుకు కృషి చేద్దాం... అన్ని వర్గాల ప్రజలు కులమతాలకు అతీతంగా నాకు మీరు చూపిస్తున్న ఆదరాభిమానాలను నేను మర్చిపోలేను... అది నా బాధ్యత పెంచుతుంది. బీసీలు ముఖ్యంగా యాదవ రాజులు ఎస్సీలు ఎస్టీలు బడుగు బలహీనవర్గాలు నా కాపు సోదరులు ఆర్యవైశ్యులు ముస్లిం సోదరులు ప్రతి ఒక్కరూ ఒక బిడ్డగా నన్ను ఆదరిస్తూ అభిమానిస్తున్నారు.. మీ అందరికీ ఇంటి బిడ్డగా మీకు సేవ చేసుకునే అవకాశం కల్పిస్తున్నందుకు కృతజ్ఞతలు... గత వైసిపి ప్రభుత్వం నవరత్నాల పేరుతో ప్రజలను నయ వంచన చేసిన విషయం తెలుసు... మీ అందరికీ ఆ పథకాలు నిజమైన లబ్ధిదారులకు అందలేదని ఏ ఇంటి గడప తట్టినా చెప్తున్నారు.

## వీరభద్రాపురంలో ఎన్నికల ప్రచారంలో పువ్వాడి వెంకటేశ్వర్లు

పామూరు, మేజర్‌న్యూస్: రాష్ట్ర భవిష్యత్తుకు నారా చంద్రబాబు నాయుడు గ్యారంటీ అని వైసీపీ పాలనకు చరమగీతం పాడాల్సిన సమయం ఆసన్నమైందని టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు అన్నారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం మండలంలోని వీరభద్రాపురం గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి టిడిపి సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పువ్వాడి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలన్నారు. విజన్ కలిగిన నేత నారా చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిగా గెలిపించుకుంటే రాష్ట్రం అభివృద్ధిలో పరుగులు పెడుతుందన్నారు. నియోజకవర్గం అభివృద్ధిలో పరుగులు పెట్టాలంటే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించేందుకు



ప్రతి ఒక్కరు సిద్ధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల సీనియర్ నాయకులు పువ్వాడి రామారావు, పువ్వాడి వెంకటేశ్వర్లు (బెంగుళూరు), టిడిపి యూనిట్ ఇన్చార్జి గొడుగులూరి కిరణ్, గ్రామ కమిటీ అధ్యక్షులు పూనాటి వెంకటేశ్వర్లు, ఉపసర్పంచి ధనింకుల రవి, చిన్న పుల్లయ్య, హుస్సేన్, మహమ్మద్, నారాయణ, మన్నే చంద్రశేఖర్ రావు, మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

## దర్శిని అభివృద్ధిలో అగ్రగామి స్థానంలో నిలబెడుతా

దర్శి, మేజర్‌న్యూస్: దర్శిలో ప్రజలకు మౌలిక అవసరాలు కల్పించడంతో పాటు, దర్శి నియోజకవర్గంను అభివృద్ధిలో అగ్రగామి స్థానంలో నిలబెడతనని దర్శి ఎన్.డి.ఎ కూటమి ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. మండలంలోని పులిపాడు, బృందావనం, తండా గ్రామాలలో సోమవారం ఎన్నికల ప్రచారంను గొట్టిపాటి లక్ష్మి నిర్వహించారు. తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి మాట్లాడుతూ ప్రజలు సేవకురాలు అని తమ కుటుంబాము గత 40 సంవత్సరాలు నుండి ప్రజా సేవలోనే ఉన్నామని అన్నారు. తండావాసులు తండోపతండాలుగా వచ్చి నృత్యాలు చేశారు. అమ్మ డాక్టర్ అమ్మ ఒక డాక్టర్‌గా మాకు వైద్యం చేసి మా బిడ్డలను కాపాడండి అమ్మ అంటూ అనేకమంది లక్ష్మమ్మ వద్ద తమ వేదన తెలియజేశారు. వైసిపి వారు ఇచ్చే పథకాలు మాలో సగం మంది కూడా అందట్లేదమ్మా మేము పేద వారం చిన్న చిన్న వ్యవసాయం పని చేసుకునే కూలీలం అంటూ తమ బాధలు చెప్పుకున్నారు. దీనిపై స్పందించిన మన గొట్టిపాటి లక్ష్మి నేను మీ బిడ్డను మీ ఇంటి బిడ్డను మీ ఆడబిడ్డను గొట్టిపాటి వారి వారసురాల్ని మీకు మాటిస్తున్న



డాక్టర్‌గా దర్శి ప్రజలకు సేవ చేస్తా. గిరిజనుల సమస్యలు తీరుస్తా తాగునీరు సాగునీరు అంతర్గత రోడ్లు డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి కట్టుబడి పని చేస్తా వచ్చేది మన చంద్రబాబు ప్రభుత్వం నేనిక్కడే ఉంటా మీకు అండగా ఉంటా నన్ను ఆదరించండి దీవించండి సైకిల్ గుర్తుపై ఓటేయండి నాతోపాటు మన ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసరెడ్డికి కూడా ఓటేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మహిళా టిడిపి అధ్యక్షరాలు తిరునాగారి జోత్స్న, టిడిపి, జనసేన, బి.జె.పి నాయకులు పాల్గొన్నారు.

## వ్యవసాయ విద్యార్థుల కృషి అభినందనీయం

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: కదిరి బాబురావు వ్యవసాయ కళాశాల విద్యార్థులు వ్యవసాయ రంగం అభివృద్ధికి చేస్తున్నకృషి అభినందనీయమని సర్పంచ్ షేక్ ఖాదరబీబుజ్జి అన్నారు. సోమవారం వ్యవసాయ విద్యార్థులు తమఅభ్యాసనలో భాగంగా మొక్కలలో పండ్లతోటలలో వేరుకుళ్ళు ఇతర తెగుళ్ల నివారణకు తయారు చేసిన వర్మీకంపోస్టు సేంద్రీయ ఎరువులను కోవిలంపాడు పంచాయతీలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్, గ్రామస్థులకు విక్రయించగా పలువురు విద్యార్థుల కృషిని అభినందించారు. బుజ్జి మాట్లాడుతూ మారుమూల ప్రాంతంలో వ్యవసాయ వనరులపై జీవనాధారం పొందుతున్న రైతులకు వ్యవసాయ విద్యార్థులు పంటలలో అధికదిగుబడి సాధించడానికి అదేవిధంగా మొక్కలలో వేరుకుళ్ళు తెగులు నివారణకు గ్రామీణప్రాంత రైతులకు అవగాహన కల్పించడం అభినందనీయమని అదేవిధంగా సేంద్రీయ ఎరువులతో కూరగాయలు ఆకుకూరలు పండించి ప్రజలకు అందించడంపట్ల విద్యార్థుల కృషిని కొనియాడారు.



## దర్శిలో వైకాపా షాక్

- తాళ్లూరు యంపిపి, మాజీ ఎ.యం.సి చైర్మన్ టీడీపీలో చేరిక
- మాజీ ఎ.యం.సి చైర్మన్‌తోపాటు భారీగా టీడీపీలో చేరికలు
- రోజు రోజుకు టీడీపీలోకి పెరుగుతున్న చేరికలు
- టీడీపీలో పెరుగుతున్న జోష్



దర్శి, మేజర్‌న్యూస్: నియోజకవర్గంలోని వైకాపా భారీ షాక్ తగిలింది. తాళ్లూరు యంపిపి బిసి సంఘము నాయకులు తాటికొండ శ్రీనివాస రావు సోమవారం టిడిపిలో చేరారు. అద్దంకి ఎమెల్యే గొట్టిపాటి రవి కుమార్, రాష్ట్ర కాపు సంఘము నాయకులు, మాజీ ఎమెల్యే, వంగవీటి రాధ, దర్శి ఎన్.డి.ఎ కూటమి ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి సమక్షంలో టిడిపిలో చేరారు. అదేవిదంగా దర్శి మార్కెటింగ్ యార్డ్ చైర్మన్ వై.వి.సుబ్బయ్య తన అనుచరులతో కలసి టిడిపిలో చేరారు. ఐదు మండలాలు నుండి వై.వి.సుబ్బయ్య ఆధ్వర్యంలో ఆయన అనుచరులు డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి సమక్షంలో టిడిపిలో చేరారు. గతంలో ముండ్లమూరు, దొనకొండ మండల పార్టీ కన్వీనర్‌లు బీజ్జం సుబ్బారెడ్డి, కందుల నారప రెడ్డి టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. దొనకొండ జడ్.పి.టి.సి, వైస్ యంపిపి టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. నియోజకవర్గంలోని పలు గ్రామాల నుండి గ్రామ స్థాయి నాయకులు టిడిపిలోకి చేరారు. ప్రతి రోజు భారీ స్థాయిలో టిడిపిలో చేరుతుండటంతో తెలుగు తమ్ముళ్లలో జోష్ రోజు రోజుకు రెట్టింపు అవుతుంది.